సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

'మహా' సీఎం రేసులో కొత్తపేరు 9లో
వయనాడ్ ప్రజల సంక్షేమానికి నిరంతర కృషి: ప్రియాంక

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-12-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 303 పేజీలు: 12 వెల: 8.00

# సంపద సృష్టితో అభివృద్ధి



శనివారం నేమకల్లులో జరిగిన ప్రజావేదికలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు. చిత్రంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తదితరులు

### విజన్ 2047 పేరుతో ప్రణాళికలు
### రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం
### జీడిపల్లి, భైరవానితిప్ప ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
### నేమకల్లు ప్రజావేదికలో సీఎం చంద్రబాబు

**అనంతపురం, నవంబరు 30 ప్రభాతవార్త బ్యూరో:** విజన్ 2047 పేరుతో ప్రణాళికల రూపొందించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నానని, నా అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపచేస్తాను. రాష్ట్రంలో సంపద సృష్టి ద్వారా అభివృద్ధి చేస్తూ ఆ అభివృద్ధి ఫలాలను తిరిగి పేదలకు అందజేస్తామని, ఇదే తమ ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో శనివారం మధ్యాహ్నం లబ్ధిదారురాలు పాల్తూరు రుద్రమ్మ జూ/వీ పాల్తూరు మరిచేడప్ప ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పథకం కింద 4,000 రూపాయల వితంతు పెన్షన్‌ను ముఖ్యమంత్రి స్వయంగా అందజేశారు. అనంతరం ఇందిరమ్మ కాలనీలో గ్రామస్తులతో ముచ్చటించి వారితో ముఖ్యమంత్రి ఫొటో దిగారు. తదనంతరం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో లబ్ధిదారురాలు బోయ భాగ్యమ్మ జూ/వీ బోయ ముక్కన్న ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పథకం కింద 15 వేల రూపాయల వికలాంగుల పెన్షన్‌ను స్వయంగా అందజేశారు. ఆ తరువాత ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకుని స్వామివారి సీఎం దర్శించుకున్నారు. దేవాలయంలోని స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి ముఖ్యమంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆంజనేయస్వామి దేవాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక పేదల సేవలో కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ తమ్ముళ్లు హుషారుగా ఉన్నారా.... ఆడ బిడ్డలూ.. ఆనందంగా ఉన్నారా అంటూ ఆప్యాయంగా పలకరించి ప్రసంగాన్ని ప్రారంభించారు. తాను ప్రతిపక్షనేతగా ఏప్రిల్ 11వ తేదీన అనంతపురం జిల్లాలోని కనేకల్లుకు వచ్చాను. తిరిగి మరల ఈరోజు వచ్చాను. ఆరోజు నేను 11న వచ్చినందుకు ఈరోజు మీరు ప్రతిపక్షానికి 11సంఖ్యనే ఇచ్చి కూటమి సర్కారును అధికారం లోకి తీసుకువచ్చారు. ఆరోజు గ్రామలకు మంచి రోజులు వస్తాయని, మీ బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని, భూకబ్జాలు చేసే వారి భరతం పడతానని ఆనాడు హామీ ఇచ్చాను. రాయలసీమను రాళ్ల సీమ కాదు రతనాలసీమగా చేస్తామని చెప్పాను. మీ ఆశలు ఏ ప్రభుత్వం నెరవేస్తుందో ఆ ప్రభుత్వానికే మీరు పట్టం కట్టారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 93 శాతం స్ట్రైకింగ్ తో, 57 శాతం ఓట్లు వేసి కూటమి సర్కార్‌ను గెలిపించారు. ఆఘనత మీకే దక్కింద >>2

# ఇక 'ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు'!

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు(ఎఫ్‌బీసీ) ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వివిధ శాఖల వద్ద ఉన్న కుటుంబ సమాచారాన్ని క్రోడీకరించి ఈ కార్డును రూపొందించనుంది. దీని జారీలో ప్రధాన లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడం, వారిని ఆర్థికంగా పైకి తేవడం. కృత్రిమ మేధ(ఏఐ) ఆధారంగా ఇది పనిచేస్తుంది. ఇందులో భాగంగా ఒక కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించి, వారికి ఇప్పటికే అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలను విశ్లేషణ చేసి ఆ సభ్యుల ఆర్థికాభివృద్ధికి ఇంకా ఎలాంటి పథకాలు అవసరమో వాటికి అనుసంధానం చేస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) తనంతట తానే కుటుంబానికి ఏది అవసరమో ఉత్తమ ఎంపిక చేస్తుంది. రైతులకు సంబంధించిన పొలం వివరాలు ఉంటాయి. ఇందులో ఈక్రాప్‌లో నమోదు నుంచి పెట్టుబడిసాయం, ఇతర పథకాలు, అందిన సాయం వివరాలు కన్పిస్తాయి. గ్రామం నుంచి మరో గ్రామానికి, పట్టణానికి వలస వెళ్లినప్పుడు ఈ యాప్ ద్వారా చిరునామా మార్చుకునే వెసులుబాటు కల్పిస్తారు. రాష్ట్రంలో పట్టణాలు, నగరాలతోపాటు 13,000లకు పైగా గ్రామాలకు సంబంధించి మౌలిక సౌకర్యాలు, కుటుంబాల వివరాలు ఉంటాయి.

పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ఏపీ ప్రభుత్వం త్వరలో విడుదల చేయనున్న స్వర్ణాంధ్ర2047(విజన్ డాక్యుమెంట్) సాధనకు ఇది కీలకంగా మారనుంది. ఇందుకు సంబంధించి

> రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇచ్చే యోచనలో ప్రభుత్వం
> ప్రజల ఆర్థిక స్థితిగతులను అంచనావేసి వారి అభివృద్ధికి మరిన్ని ప్రోత్సాహకాలు

మొబైల్ యాప్‌లో ఆయా కుటుంబాల సభ్యులూ ఈ సమాచారాన్ని అంతా చూసుకోవచ్చు. డిసెంబర్ 2న సచివాలయంలో సీఎం చంద్రబాబు దీనిపై వివిధ శాఖల అధికారులతోపాటు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో చర్చించనున్నారు. వారి నుంచి సూచనలు తీసుకోనున్నారు.

**2019లోనే ఎఫ్‌బీసీని సిద్ధం చేసిన లోకేశ్ :** 2019లోనే అప్పుడు మంత్రిగా ఉన్న లోకేశ్ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డుకు సంబంధించిన కార్యక్రమ అమలును ప్రారంభించారు. ప్రపంచబ్యాంకుకు దీనిపై ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర డేటా సెంటర్‌లోని అన్ని వివరాలనూ దీనికి అనుసంధానించే చర్యలు చేపట్టారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే దీన్ని పక్కన పెట్టింది. దేశంలోని వివిధ రాష్ట్రాలు ప్రస్తుతం ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రభుత్వం వివిధ రకాలుగా కుటుంబాల సమాచారాన్ని సేకరిస్తోంది. అర్హులను వీటి ఆధారంగా ఎంపిక చేసి పథకాలను అమలు చేస్తోంది. పౌరసరఫరాలశాఖ (రేషన్‌కార్డులు), సెర్ప్ (పింఛన్లు, పొదుపు సంఘాలు), గ్రామ/వార్డు సచివాలయ (కుటుంబాల సమాచారం), పంచాయతీరాజ్(గృహనిర్మాణ), సీఎఫ్ఎంఎస్ (ప్రభుత్వ ఉద్యోగులు) తదితర శాఖల వద్ద ఏపీలోని కుటుంబాలు, అందులోని సభ్యుల సమాచారం ఉంది. టన్నిటినీ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ద్వారా అనుసంధానించి ఒకే వేదికపైకి తెస్తారు.

**కుటుంబానికి ఒక గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడీ) :** ఎఫ్‌బీసీ అమల్లో భాగంగా కుటుంబానికి యూనిక్ ఐడీ ఇస్తారు. అందులో వారి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు ఉంటాయి. ఏ పథకం ద్వారా ఎంత ప్రయోజనం వస్తోంది? అనే సమాచారం ఉంటుంది. కొత్త పథకానికి అర్హులైతే కుటుంబ సభ్యుల్ని వాటికి అనుసంధానించి వర్తింపజేస్తుంది. లబ్ధిదారులు ఏదైనా పథకం తమకు వద్దనుకుంటే యాప్‌లోనే నిలిపివేసుకోవచ్చు. కుటుంబం పేరుపై ఉన్ననెలవారీ బిల్లులు, విద్యుత్ మీటర్ల వివరాలు ఇందులో కనిపిస్తాయి.

# అధికారులు అప్రమత్తం

### తుఫానుపై సమీక్ష జరిపిన సీఎం చంద్రబాబు

**విజయవాడ నవంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** పెంగాల్ తుపాను పై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష చేపట్టారు. విపత్తు నిర్వహణ శాఖ, కలెక్టర్లు, సీఎంవో, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో చర్చించారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అన్ని స్థాయిల అధికార యంత్రాంగంతో సీఎం చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం శుక్రవారం మధ్యాహ్నానికి తుపానుగా మారినట్లు భారత వాతావరణ శాఖ పేర్కొంది. దీనికి ఫెంగాల్‌గా నామకరణం చేశారు. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ శనివారం మధ్యాహ్నానికి కారైకాల్ మహాబలిపురం మధ్యలో తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. ఈ కారణంగా ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ఇన్‌ఛార్జిడైరెక్టర్ కేవీఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, >>2



శనివారం భారీ వర్షాలకు జలమయమైన చెన్నైలోని రహదారులు

# ముంచెత్తిన తుఫాను

### తడలో అత్యధిక వర్షపాతం
### నీట మునిగిన చెన్నై నగరం
### వణుకుతున్న తీరప్రాంత గ్రామాలు



తుపానుతో వేటకు వెళ్లకుండా పడవల రేవులో నిలిచిన బోట్లు

**తడ, నవంబరు 30 ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగస్ తుపాను ఇప్పటికీ తీరం దాటకపోవడంతో తమిళనాడుతో పాటు ఆ రాష్ట్ర సరిహద్దుల్లోని గ్రామాల్లో తుపాను ప్రభావం దడదడలాడిస్తోంది. ఈదురుగాలులు, భారీ వర్షాలతో తిరుపతి జిల్లా తడ మండలంలో జనజీవనం స్తంభించింది. గత నాలుగురోజులుగా పులికాట్ సరస్సులో జాలర్లు వేట నిలిపేశారు. తడ, భీములవారిపాలెం పడవల రేవుల్లో బోట్లు నిలచిపోయాయి. సరిహద్దు గ్రామాల ప్రజలు ఇళ్లు దాటడానికి భయపడుతున్నారు. ఇదిలా >>2

## దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమవాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరికి 150 కిలోమీటర్లు, చెన్నైకి 140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. సాయంత్రానికి తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తమిళనాడుపుదుచ్చేరి తీరాల వద్ద, కారైకాల్‌మహాబలిపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఈ ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురస్తాయని వాతావరణ శాఖ వివరించింది. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. 70 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలకు అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ ప్రకటించింది. తిరుపతి జిల్లాపై ఫెంగల్ తుపాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. శుక్రవారం రాత్రి నుంచి ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. దీంతో తిరుపతి ఎయిర్‌పోర్టు నుంచి రాకపోకలు సాగించే 4విమాన సర్వీసులను రద్దు చేశారు. హైదరాబాద్, విశాఖ, బెంగళూరు వెళ్లాల్సిన విమానాలను ఇండిగో ఎయిర్ లైన్స్ రద్దు చేసింది. మరోవైపు భారీ వర్షాల కారణంగా ఏర్పేడు మండలంలో సీత కాలువ పొంగిపొర్లుతుంది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. గడిచిన 6గంటల్లో గంటకు 12కిలోమీటర్ల వేగంతో తుపాన్ కదులు >>2

### రాజధానిలో భారీ స్థాయిలో ఇఎస్ఐ
# హాస్పిటల్, మెడికల్ కాలేజి



### ఈ నెలాఖరుకు భూకేటాయింపులు పూర్తి
### జనవరి నుంచి రాజధాని నిర్మాణ పనులు
### మీడియాతో మంత్రి నారాయణ

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వ మూడు ముక్కలాటతో రాజధానిలో కార్యాలయాల ఏర్పాటుకు సంస్థలు ముందుకు రాలేదన్నారు మంత్రి నారాయణ 2019 కి ముందు 131 సంస్థలకు భూములు కేటాయించగా వాటిలో కొన్ని మాత్రమే తమ కార్యాలయాలు ఏర్పాటు ప్రారంభించాయన్నారు. భూములు కేటాయించిన ఇతర సంస్థల నుంచి రాతపూర్వకంగా వివరాలు కోరుతున్నట్లు మంత్రి తెలిపారు.. రాజధానిలో సంస్థలకు భూకేటాయింపులపై వేసిన కేబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో సమావేశమైంది. మంత్రులు నారాయణ,కొల్లు రవీంద్ర తో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్,టీజీ భరత్, దుర్గేష్, సంధ్యారాణి జూమ్ ద్వారా సమావేశానికి హాజరయ్యారు. 2019 కి ముందే టీడీపీ ప్రభుత్వంలో 131 సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. అయితే ఆయా సంస్థలకు కేటాయించిన భూములను సంబంధించి కాల పరిమితి ముగియడంతో తిరిగి వారి నుంచి రాతపూర్వకంగా అంగీకారం తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు, ఈ వివరాలు మంత్రి పి.నారాయణ కార్యాలయం నుంచి సమాచార పత్రం విడుదల చేసారు. అమరావతిలో భారీ స్థాయిలో ఈఎస్ఐ ఆసుపత్రి,మెడికల్ కాలేజీ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఈరోజు కేబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు...అలాగే గత ప్రభుత్వంలో భూములు పొందిన సంస్థలకు పూర్తి అంగీకారం తెలుపుతూ మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుందన్నారు. ఆయా సంస్థల వివరాలు.. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ అండ్ డిజైన్ కు(దిగిదీ)5 ఎకరాలు కేటాయింపు.. ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ(ఐబివీగీ)కి 0.8 ఎకరాలు కేటాయింపు, బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌కు 15 ఎకరాలు కేటాయింపు, లార్సన్ అండ్ టర్బో స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కి 5 ఎకరాలు కేటాయింపు, బ్రహ్మకుమారి ఎడ్యుకేషన్ సొసైటీ కి 10 ఎకరాలు కేటాయింపు... టీటీడీ కి గతంలో కేటాయించిన 25 ఎకరాలకు పూర్తి అంగీకారం. అయితే గతంలో ఇచ్చిన వారికి అప్పటి ధరలకే భూములు ఇస్తున్నామన్నారు మంత్రి. దీంతో పాటు ఆయా సంస్థలకు ఇతర రాష్ట్రాల్లో ఎంత భూమి కేటాయించారు..ప్రస్తుతం ఎంత అవసరం అనేదానిపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. కొత్తగా భూ కేటాయింపులు చేసే సంస్థలకు ధరల అంశంలో ఒక పాలసీ తయారు చేస్తామన్నారు. అన్నీ సంస్థలకు వచ్చే నెలాఖరులోగా భూకేటాయింపులు పూర్తవ్వాలని అధి కారులను ఆదేశించామన్నారు. >>2

### విజయనగరం జిల్లాలో ఘోర ప్రమాదం
# కారు బోల్తా: నలుగురి మృతి
### మృతులంతా శ్రీకాకుళం వాసులు

**భోగాపురం (విజయనగరం జిల్లా) నవంబరు 30 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా భోగాపురం జాతీయ రహదారిపై పోలిపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు బోల్తాపడిన సంఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులంతా శ్రీకాకుళం టౌన్‌కి చెందిన వారుగా పోలీసులు భావిస్తున్నారు. కారు శ్రీకాకుళం నుంచి విశాఖ వెళుతుండగా పోలిపల్లి సమీపం లోని పెట్రోల్ బంకు వద్ద అదుపు తప్పి అవతలి రోడ్డు మీదకు పల్టీలు కొట్టింది. అవతలి రోడ్డులో ఎదురుగా వస్తున్న లారీ ఈ కారును బలంగా ఢీ కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఒక మహిళతో పాటు నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కారులో చిక్కుకున్న మృతదేహాలను వెలికి తీశారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం శ్రీకాకుళం టౌన్‌కి చెందిన గవిడి కౌశిక్, వడ్డే అభినవ్, వడ్డే మాణిమాల, డ్రైవర్ జేఎస్ మృతి చెందారు. ఇందులో వడ్డే అభినవ్, మణిమాల భార్యభర్తలు కాగా కౌశిక్ అభినవ్ స్నేహితుడు. విశాఖపట్నంలో జరిగే ఐబీపీఎస్ బ్యాంకు మెయిన్ ఎగ్జామ్ కోసం స్నేహితుడు కౌశిక్ కారులో బయలుదేరారు. ఇంతలో పోలిపల్లి వద్దకు వచ్చేసరికి టైరు పేలడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. కౌశిక్ బంగారం షాపు నిర్వహిస్తుండగా అభినవ్ శ్రీకాకుళంలో ల్యాబ్ నిర్వహిస్తున్నారు.



# రూ.60వేల కోట్లతో పెట్రో కెమికల్ కాంప్లెక్స్
### పారిశ్రామిక హబ్‌గా సంతబొమ్మాళి
### రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం/సంతబొమ్మాళి, నవంబరు 30 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టుకు అనుబంధంగా తీర ప్రాంతంలో రూ.60వేలకోట్లతో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖమాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సంతబొమ్మాళి మండలంలో శనివారం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ పెట్రో కాంప్లెక్స్ ఏర్పాటు కోసం పోర్టు పరిసర ప్రాంతంలో 8వేల ఎకరాలు భూసమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. మూలపేట నుంచి భోగాపురం వరకు తీరం వెంబడి 6 లైన్ల రహదారి నిర్మిస్తే ఈ ప్రాంతం టూరిజంగా అభివృద్ధి చెంది వేలాది మందికి ఉపాధి దొరకుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ జగన్మోహన్‌రెడ్డి నిర్వీర్యం చేశారని ఏ శాఖ చూసినా అప్పులు కుప్పలుగా అస్తవ్యస్తంగా తయారయ్యారని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలలు గడచినా గత ప్రభుత్వం పాపాలే కనబడుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాటిని గాడిలో పెట్టేందుకు ప్రయత్నం చేస్తూ ముందుకు వెళ్తున్నారని మంత్రి పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్లలో 13.5లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజల నెత్తిన పెనుభారం మోపిందని వాటికోసం ఏటా వడ్డీ చెల్లించడానికి ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారిందన్నారు. ఆధాని కంపెనీతో విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్న జగన్మోహన్‌రెడ్డి ఏకంగా 1750 కోట్లు రూపాయలు ముడుపులుతో అవినీతికి పాల్పడిన విషయం ఇటీవల అమెరికాలో వెలుగు చూసిందన్నారు. ఇంత దోపిడీకి పాల్పడిన వ్యక్తి ఇప్పుడు విద్యుత్ ఒప్పందాలపై ఆవాకుల చెవాకులు చెప్పి అవినీతిని కప్పి పుచ్చుకోవడానికి చూస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు.

# కాంతిరాణా, విశాల్ గున్నీకి బెయిల్ ఇవ్వొద్దు
### కాదంబరి జత్వాని కేసులో అఫిడవిట్ వేసిన సిఐడి

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబై నటి కాదంబరీ జత్వాని వైకాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుల వేధింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతి రాణా టాటా, విశాల్ గన్నీలపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు ముగ్గురి సస్పెన్షన్ ఫైల్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకం చేశారు. అధికార దుర్వినియోగ ఆరోపణలు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఐపీఎస్ అధికారులు కాంతి రాణా టాటా, విశాల్ గున్నికు బెయిల్ ఇవ్వొద్దని సీఐడీ అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ మేరకు ఏపీ హైకోర్టులో సీఐడీ శనివారం అఫిడవిట్ దాఖలు చేసింది. తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని >>2



లోక్‌సభలో విపక్షనేత రాహుల్, ఎంపి ప్రియాంక శనివారం వయనాడ్ చేరుకున్న దృశ్యం

# తొలి రోజే 90శాతం పింఛన్ల పంపిణీ

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఒక రోజు ముందుగా జోరుగా సాగుతోంది. డిసెంబరు 1వ తేది ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఈరోజు ఉదయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు కూడా పింఛన్ల పంపిణీలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేస్తున్నారు. పలు చోట్ల వర్షాలు పడుతున్నప్పటికీ పింఛన్ల పంపిణీ మాత్రం ఆగడం లేదు. జోరు వానలోనూ నేతలు పెన్షన్లను లబ్ధిదారులకు అందజేస్తున్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అనుకున్న విధంగానే ఈరోజు పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. వృద్ధులు, వితంతువులు, వివిధ ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, ఆయా వ్యాధుల చేత బాధింపబడేవారు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ ముందస్తు ఏర్పాట్లను ప్రభుత్వం చేసింది. అయితే శనివారం పెన్షన్ పొందని వారికి డిసెంబరు 2న అందజేయనున్నారు. కృష్ణా జిల్లా మోపిదేవి మండలంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ఏప్రిల్, మే, జూన్ నెల పింఛన్లు కలిపి జులై మొదటి తారీఖునే అందజేశామని ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా సీఎం చంద్రబాబు క్రమం తప్పకుండా పింఛన్లు అందజేస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. పింఛన్ల పంపిణీ అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. అనకాపల్లి జిల్లా నర్సీ పట్నంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. జోరువానలోనూ స్పీకర్ పెన్షన్లను పంపిణీ చేశారు. అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం ఏఎల్లిపురం(?) గ్రామంలో ఒకరోజు ముందుగా ప్రభుత్వం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాల్గొని లబ్ధిదారులకు డబ్బులు అందజేశారు.

### ఆ తేడాలను గమనించండి: ఎమ్మెల్యే కందికుంట

అలాగే శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో పెన్షన్లను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఒకటో తేదీ ముందే పెన్షన్ ఇవ్వాలన్న ఆలోచన ఉన్న దేశ చరిత్రలో ఏకైక ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం అని చెప్పుకొచ్చారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల తేడాలను గమనించాలన్నారు. వాలంటీర్ వ్యవస్థ లేకపోతే ఏదో జరిగిపోతుందని అపోహా కల్పిస్తున్నారని అన్నారు. ఉదయం 9 గంటలకే 90 శాతం పెన్షన్లను పంపిణీ పూర్తి చేశారన్నారు. సామాజిక పెన్షన్లు టీడీపీ ఆవిర్భావం నుంచే మొదలయ్యాయన్నారు. ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వెల్లడించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని 31వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. సచివాలయ ఉద్యోగులతో కలసి ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ హయాంలో పెన్షన్లను పెంచుతామని పెంచలేదని విమర్శించారు. పథకాలను వెంటనే అమలు చేస్తున్న ఎన్డీయే ప్రభుత్వమని కన్నా లక్ష్మీనారాయణ వెల్లడించారు. సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు నియోజకవర్గంలోని ముసునూరులో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసారు. ఎన్ని ఇబ్బందులున్నా పేదలకు సకాలంలో ప్రజలందరికి పెన్షన్లు అందించాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయమన్నారు.

# కాంతిరాణా, విశాల్ గున్నీకి బెయిల్ ఇవ్వొద్దు

>> హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఐడీ అధికారులు పేర్కొన్నారు. పోలీస్ అధికారులను కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సిన అవసరం ఉందని అఫిడవిట్‌లో సీఐడీ అధికారులు తెలిపారు. జత్వానీను అక్రమంగా అరెస్ట్ చేశారని అఫిడవిట్‌లో సీఐడీ అధికారులు వివరించారు. అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఇదంతా జరిగిందని సీఐడీ అధికారులు చెప్పారు. పీఎస్ఆర్ ఆంజనేయులు చెప్పిన వెంటనే అప్పటి విజయవాడ సీపీ కాంతి రాణా ముంబైకి ఫ్లైట్ టిక్కెట్లు బుక్ చేశారన్నారు. వీళ్లకు బెయిల్ మంజూరు చేస్తే కేసు దర్యాప్తు పక్కదారి పట్టే అవకాశం ఉందని తెలిపారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని వ్యవహరించిన అధికారులకు బెయిల్ మంజూరు చేస్తే ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిల్లి పోయే అవకాశం ఉందని సీఐడీ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ, ఏసీపీ హనుమంతరావులను డీజీపీ సస్పెండ్ చేశారు. డీజీపీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ముగ్గురు ఐపీఎస్ అధికారులపై కూడా వేటు పడింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది. జీవో నంబర్ 1590, 1591,1592 విడుదల చేసింది. కాన్ఫిడెన్షియల్ అని వెబ్‌సైట్‌లో ప్రభుత్వం పేర్కొంది. వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తనపై అన్యాయంగా కేసు పెట్టి, తల్లిదండ్రులను అరెస్టు చేశారని నటి జత్వానీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పారిశ్రామికవేత్తపై తాను పెట్టిన కేసును వెనక్కి తీసుకునేలా చేసేందుకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారని, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే ఆగమేఘాల మీద ముంబై వచ్చి తనతో పాటు తల్లిదండ్రులను అరెస్టు చేయడం కుట్రలో భాగమేనని ఆమె పేర్కొన్నారుపీఎస్ఆర్ ఆంజనేయులు నేతృత్వంలోనే తనను అక్రమంగా నిర్బదించారని ఆమె పేర్కొన్నారు. తన పూర్వాపరాలు, ముంబైలో తన నివాసం తదితర అంశాలపై విశాల్ గన్ని ద్వారా ఆరా తీయించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యాసాగర్‌ను వెంటనే అరెస్టు చేసి తనకు, తన కుటుంబ సభ్యులకు పోలీసు రక్షణ కల్పించాలని కాదంబరి కోరిన విషయం తెలిసిందే.

**నిబంధలనకు పూర్తి విరుద్ధంగా..** పక్కా స్కెచ్‌తోనే ముంబై నటి కాదంబరి జెత్వానీని ముంబై నుంచి ప్రత్యేక ఫ్లైట్‌లో తీసుకొచ్చి వేధించారు. నాటి ముఖ్యమంత్రి జగన్ తన సొంత మనుషులను కాపాడుకోవడం కోసం ఓ మహిళను బలి చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఐపీఎస్ అధికారులు, పోలీసులు 24 గంటల్లో కథ నడిపారు. నిబంధలనకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించారు. నాటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో పోలీసులు దారుణం వ్యవహరించిన తీరు వెలుగులోకి వచ్చింది. సాధారణంగా పదేళ్లలోపు శిక్ష పడే కేసు, సివిల్ కేసులో మహిళను విచారించేందుకు నోటీసు ఇవ్వాలి. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం విచారించాలి. ఆ నిబంధనలన్నీ తుంగలోకి తొక్కారు. ఈ కథ మొత్తం తాడేపల్లి డైరెక్షన్‌లో సాగింది. పోలీసులు ఆగమేఘాలపై వారెంట్ తీసుకుని ముంబై వెళ్లారు. ఎస్ఐ స్థాయి అధికారి వెళ్లాల్సిన ఈ కేసులో ఎస్పీ స్థాయి అధికారి వెళ్లారు. కాదంబరి జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రులను విజయవాడకు తీసుకొచ్చి ఎన్నో విధాలుగా వేధించారు. కాగా ఈ వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. ప్రత్యేకంగా నియమించిన అధికారి వివరాలు సేకరిస్తున్నారు.

# వక్ఫ్ బోర్డును రద్దు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వక్ఫ్‌బోర్డును ఏపీ ప్రభుత్వం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించే దిశలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. వైకాంగ్రెస్ పార్టీలో ఏర్పాటు చేసిన వక్ఫ్ బోర్డును ఆ దిశలో రద్దు చేసినట్లు తెలిపింది.బోర్డులో సుపరిపాలన, ఆస్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.త్వరలోనే కొత్త బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.

# ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్

**విజయవాడ నవంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని విద్యా శాఖ నిర్ణయించింది. బడుల్లోని మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యా ఆధారంగా వాటిని రెండు రకాలుగా కేటాయిస్తారు. అయాచోట్ల పరిస్థితులను మదింపు చేసి, ఒకటి నుంచి ఐదు వరకు స్టార్లు ఇస్తారు. తక్కువ స్టార్లు సాధించిన పాఠశాలలపై దృష్టి సారించి, వాటి అభివృద్ధికి కృషి చేస్తారు. డిసెంబరు 7న నిర్వహించనున్న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మెగా సమావేశాల నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, పదో తరగతిలో ఉత్తీర్ణత, 1-9 తరగతుల్లో పిల్లలు సాధించిన మార్కుల ఆధారంగా అకడమిక్ స్టార్ రేటింగ్ ఇస్తారు. బడుల్లో మరుగుదొడ్ల విద్యుత్, డిజిటల్ సదుపాయం ప్రహరీ, తాగునీరు, ఫర్నీచర్ , తరగతి గదులు , గ్రంథాలయం వంటి సౌకర్యాల ఆధారంగా కూడా రేటింగ్ కేటాయిస్తారు. ఆన్‌లైన్‌లో ఇప్పటికే ఆయా వివారలు ఉన్నందున వాటి ఆధారంగా ఈ కసరత్తు చేస్తున్నారు. మొదటిసారిగా విద్యార్థుల తల్లి దండ్రులు - ఉపాధ్యాయుల సమావేశాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఒకేసారి ప్రభుత్వం నిర్వహించనుంది. కొన్నేళ్లుగా విద్యాశాఖలో ఇలాంటి ప్రయత్నాలు జరగలేదు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. బాపట్లలోని పురపాలక పాఠశాల తల్లిదండ్రుల సమావేశంలో సీఎం పాల్గొంటారు. ఈ సమావేశాల నిర్వహణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. తల్లిదండ్రులను ఆహ్వానించేందుకు ప్రత్యేక పత్రికను రూపొందించడంతోపాటు వారి ఫోన్లకు సంక్షిప్త సందేశాలు పంపిస్తారు.



శనివారం నేమకల్లులో జరిగిన సభకు హాజరైన పింఛన్ దారులు, ప్రజలు

# సంపద సృష్టితో అభివృద్ధి

>> న్నారు. మీ జీవితాల్లో వెలుగు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. మన రాష్ట్రంలో ఇచ్చినంత విధంగా పెన్షన్లు ఇవ్వడం లేదని, కర్ణాటకలో 1,200, కేరళలో 1,600, ఒరిస్సాల 700, తెలంగాణలో 2,000, మధ్యప్రదేశ్, వెస్ట్ బెంగాల్లో వెయ్యి రూపాయలు చొప్పున పెన్షన్లు ఇస్తున్నారని, కానీ తాను అన్ని రాష్ట్రాల కన్నా అధికంగా పెన్షన్లను ఇస్తున్నానని, ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలన్నారు. అధికారంలోకి రాగానే ఉద్యోగుల మాదిరిగానే ప్రతినెలా ఒకటవ తేదీనే పెన్షన్లను అందించే ఏర్పాటు చేశామని, ఒకటో తేదీ సెలవు రోజు ఉన్న కారణంగా ముందు రోజే 30వ తేదీనే పెన్షన్లను మీ ఇంటి వద్దకు వచ్చి అందించామన్నారు. రాబోయే రోజుల్లో పింఛన్ల పంపిణీకి సంబంధించి నేరుగా లబ్ధిదారులకు తాను ఫోన్ చేస్తానని, ఆలస్యంగా ఇచ్చే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించానని, పింఛన్ల పంపిణీ అవినీతి రహితంగా చేయాలని, మీ ఇంటికి వచ్చి మిమ్మల్ని ఆప్యాయంగా పలకరించి పింఛన్లను అందజేయాలని ఆదేశించామన్నారు. అందుకే ఈ కార్యక్రమానికి పేదల సేవలో అని నామకరణం చేశామన్నారు.గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, విధ్వంస పాలన చేశారని, తవ్విన కొద్ది అవినీతి, అప్పులు కనబడుతున్నాయని, 10 లక్షల కోట్లు అప్పు చేశారని, అయినా కూడా నెల నెల జీతాలు ఇచ్చేవారు కాదన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని అధికారంలోకి వచ్చి మద్యాన్ని 25 సంవత్సరాలు తాకెట్టు పెట్టి అప్పులు తీసుకువచ్చారన్నారు. చాలా దుర్మార్గమైన పనులు చేశారని, ఎమ్మార్వో కార్యాలయాలను, ఆసుపత్రులను సైతం తాకట్టు పెట్టారన్నారు. నాకున్న అనుభవంతో మళ్ళీ రాష్ట్రాన్ని గట్టి ఎక్కిస్తామన్నారు. ఇందుకోసం ఆరు నెలలుగా శ్రమిస్తున్నానన్నారు.రైతుల మేలు కలిగేలా ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేసామని, భూ కబ్జాల నిరోధనకు ఆంటీ ల్యాండ్ గ్రాబింగ్ ఆక్ట్ తీసుకొచ్చామన్నారు. మీ భూమి జోలికి వస్తే వారి తాట తీస్తామన్నారు. భూ రికార్డులు కూడా గత పాలకులు ఇష్టానుసారంగా మార్పు చేశారన్నారు. తనకు అందే అర్జీలలో 40 నుంచి 50 శాతం పిటిషన్లు భూ సమస్యలపైనే వస్తున్నాయన్నారు. గత పాలకులు మద్యాన్ని కూడా ఆదాయంగా మార్చుకున్నారని, ఇప్పటికే మీరు చూస్తున్నారు మద్యంపైన చెక్ పెట్టి దానిని కూడా ప్రభుత్వ ఆదాయంగా మారుస్తున్నామని, నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని గుంతల మయంగా చేసి వెళ్లారని, 998 కోట్ల రూపాయలు ఫైనాన్స్ కమిషన్ నిధులు ఇస్తే దుర్వినియోగం చేశారని, 4,500 ఓట్లు సద్వినియోగం చేయకుండా డైవర్ట్ చేశారన్నారు. ఈ ప్రభుత్వంలో 4,500 కోట్లతో 35 వేల పనులు పూర్తి చేయాలని, సంక్రాంతిలోపు పనులు పూర్తి చేసేందుకు ముందుకు వెళ్తున్నామన్నారు. ఆర్ అండ్ బి రోడ్ లకి 861 కోట్లు శాంక్షన్ చేసామని, మరొక 500 కోట్లు ఇస్తున్నామని, యుద్ధ ప్రాతిపదిగిన ఈ పనులు చేపడుతున్నామన్నారు. ఈ ప్రభుత్వ పని విధానాన్ని మీరు కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చెప్పిన పనులన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని, ఎవరు ఎక్కువ ఉద్యోగాలు ఇస్తే ఆ పరిశ్రమకు ఎక్కువ ఇన్సెంటివ్ ఇస్తామని, దాన్ని దేశంలోనే మొట్టమొదటిగా ప్రకటించిన ఘనత ఈ ప్రభుత్వానిదన్నారు. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ బిజినెస్ డూయింగ్ అన్నానని, ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ బిజినెస్ డూయింగ్ అంటున్నానన్నారు. నా తమ్ముళ్లకు నాలుగు లక్షల ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మాదన్నారు. యువత అందరూ సెల్ఫోన్ ద్వారా డబ్బులు సంపాదించే మార్గం చూపిస్తామని, యువత నాలుగు గంటలు పనిచేస్తే తల్లిదండ్రులకు గౌరవం పెరుగుతుందన్నారు. చదువుకున్న యువత మీ పరిసరాల్లోని పనిచేస్తే నాలుగు డబ్బులు వస్తాయని, కుటుంబాలు బాగుపడతాయన్నారు. మహిళలలో కూడా చదువుకున్న వారు ఉన్నారబి, ఇంట్లో పని చేసుకుంటూనే తీరిక సమయంలో ఐదారు గంటలు పని చేయగలిగితే మీరు కూడా డబ్బులు సంపాదించే అవకాశం చూపిస్తామని, ఇందుకు మీరందరూ పూర్తిగా సహకరించాలని కోరుతున్నానన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తయారు చేస్తామని, తాడిపత్రి నుంచి విదేశాలకు ఒక ట్రైన్ వేసి ఇక్కడి నుంచి అరటిని ఎగుమతి చేస్తున్నారు అంటే అదే తెలుగుదేశం పార్టీ దూర దృష్టి అని మీరు అర్థం చేసుకోవాలన్నారు.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 30/11/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 872717
2nd Prize Rs.7000/- 15533
3rd Prize Rs.3500/-
02144 12918 32601 36327 53414
57159 59803 76679 79256 84633
4th Prize Rs.200/-
0720 1945 2779 7309 7671
7876 8288 8677 8836 9113
5th Prize Rs.100/-
1071 1810 2873 4594 5440
6121 6138 6141 9364 9802
6th Prize Rs.50/-
0054 1806 2887 5172 6725 8548
0098 1867 2907 5360 6768 8660
0104 1897 2969 5405 6780 8838
0119 1932 3070 5563 6801 8938
0241 2072 3245 5686 7068 8958
0509 2076 3305 5689 7097 9002
0699 2123 3635 5752 7109 9226
0756 2176 3683 5860 7215 9294
0761 2201 3789 5899 7288 9420
0908 2204 3798 5968 7325 9448
0983 2228 4181 5969 7806 9479
1178 2280 4432 6092 7912 9736
1224 2568 4523 6149 8135 9774
1322 2663 4970 6270 8188 9879
1329 2726 5073 6422 8189 9886
1576 2836 5109 6531 8438
1694 2843 5165 6628 8508

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 025774
2nd Prize Rs.7000/- 41931
3rd Prize Rs.3500/-
00298 09477 11087 18426 40295
58677 65180 66526 76614 79170
4th Prize Rs.200/-
0325 1117 1283 1713 4649
5053 6053 6658 6985 7057
5th Prize Rs.100/-
2440 3526 3961 4346 5786
7935 8255 8410 9034 9204
6th Prize Rs.50/-
0053 1837 3720 4763 6248 8232
0294 1883 3756 4825 6577 8273
0326 2146 3762 4872 6584 8625
0462 2152 3781 4939 6590 8733
0565 2236 3842 5045 6654 8981
0625 2398 3917 5096 6661 9040
1073 2400 3918 5244 6935 9047
1214 2612 3934 5340 7118 9093
1236 2641 4031 5357 7377 9098
1331 2686 4159 5443 7401 9196
1370 2749 4253 5462 7422 9288
1432 2784 4265 5469 7458 9521
1551 3297 4306 5564 7638 9656
1617 3348 4328 5655 7779 9723
1632 3448 4403 5963 7997 9947
1691 3586 4548 6010 8086
1830 3666 4699 6145 8197

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 843977
2nd Prize Rs.7000/- 65584
3rd Prize Rs.3500/-
03086 25858 37059 44041 53315
55636 61439 84153 84655 90398
4th Prize Rs.200/-
1600 2367 2855 3594 5998
7909 8242 8794 8973 9265
5th Prize Rs.100/-
2531 2659 4482 6817 6825
7818 8449 8719 8864 9166
6th Prize Rs.50/-
0023 2014 3063 5212 6643 8688
0099 2035 3118 5272 6695 8806
0179 2099 3198 5321 6936 8881
0234 2131 3382 5576 6940 8911
0458 2140 3468 5577 7259 8950
0545 2167 3527 6054 7290 9122
0697 2213 3713 6066 7406 9149
0898 2270 3796 6210 7419 9247
1023 2305 4194 6223 7433 9529
1035 2379 4266 6293 7616 9651
1226 2405 4321 6323 7645 9730
1279 2530 4332 6437 7781 9819
1622 2536 4537 6461 7832 9822
1724 2565 4729 6496 7922 9883
1773 2626 4945 6534 8128 9991
1891 2652 5002 6549 8294
1958 2950 5090 6641 8615

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 168377
2nd Prize Rs.7000/- 50338
3rd Prize Rs.3500/-
09967 16809 19688 24756 43365
68771 77527 81688 91934 92284
4th Prize Rs.200/-
0109 0881 1404 2788 3522
5394 5682 7386 7566 7704
5th Prize Rs.100/-
0238 1355 3163 3781 6849
7376 8903 9090 9213 9299
6th Prize Rs.50/-
0082 2059 3467 5192 6959 8342
0187 2155 3663 5216 7132 8600
0337 2262 3703 5808 7162 8663
0449 2433 3739 5842 7366 8705
0662 2527 3756 5934 7470 8837
0675 2701 3882 5966 7539 8851
0718 2716 4007 6056 7642 9264
0721 2749 4041 6059 7664 9460
0798 2773 4159 6060 7680 9563
0917 2779 4465 6272 7766 9646
1036 2874 4481 6329 7773 9667
1110 2926 4639 6350 7881 9711
1118 2983 4797 6567 8018 9742
1419 3009 4939 6675 8072 9812
1541 3057 5002 6769 8108 9894
1753 3085 5078 6773 8230
1782 3284 5153 6816 8329

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 829613
2nd Prize Rs.7000/- 78943
3rd Prize Rs.3500/-
11533 12785 26902 56695 62370
72120 90549 91494 97712 98151
4th Prize Rs.200/-
0152 3272 4818 4964 5341
7141 7966 8669 8678 9642
5th Prize Rs.100/-
0181 1631 1735 1820 2170
4096 5249 5268 6054 8559
6th Prize Rs.50/-
0396 2093 3421 6032 7223 8111
0486 2141 3605 6057 7286 8513
0507 2169 3627 6086 7352 8534
0682 2176 3915 6102 7444 8555
0768 2303 4291 6201 7472 8684
0769 2344 4414 6205 7488 8692
0927 2467 4470 6233 7547 8962
0947 2549 4593 6360 7673 9006
1085 2612 4664 6369 7806 9113
1447 2744 4723 6480 7811 9148
1562 2779 5155 6529 7854 9578
1774 2807 5451 6950 7905 9616
1806 3084 5456 6980 7926 9770
1908 3233 5604 7012 7927 9927
1962 3240 5641 7060 8007 9928
1993 3265 5832 7163 8034
2081 3266 5892 7169 8101

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 236916
2nd Prize Rs.7000/- 56912
3rd Prize Rs.3500/-
15064 30758 39546 49888 70949
78610 82638 83080 93231 96693
4th Prize Rs.200/-
0617 0632 2498 2671 2857
4357 5460 6131 6776 7534
5th Prize Rs.100/-
1889 1944 2197 2215 2228
2641 4825 6564 8828 9131
6th Prize Rs.50/-
0033 1848 3593 4757 6657 8273
0074 1862 3596 4788 6661 8680
0080 2225 3695 4854 6704 8836
0165 2346 3721 5077 6718 8996
0202 2361 3747 5080 6764 9043
0218 2461 3769 5306 6848 9198
0372 2720 4006 5340 7103 9209
0483 2797 4153 5373 7316 9270
0495 2813 4325 5488 7336 9422
0697 2840 4343 5562 7453 9578
0754 2850 4430 5958 7476 9599
0826 3005 4620 6098 7539 9761
0944 3107 4626 6213 7613 9809
0967 3115 4643 6396 8021 9858
1067 3141 4705 6523 8063 9901
1131 3177 4724 6560 8179
1727 3385 4729 6565 8184

## THE GOVERNMENT OF BODOLAND

Results of 30/11/2024

M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 522514
2nd Prize Rs.7000/- 77326
3rd Prize Rs.3500/-
08689 10836 24403 32808 33598
45203 57439 73391 86422 98517
4th Prize Rs.200/-
2047 2197 2210 2619 3905
4850 5163 7568 7794 9174
5th Prize Rs.100/-
0515 2258 2833 4136 6288
6322 6995 9548 9741 9839
6th Prize Rs.50/-
0031 2260 3681 5237 6916 8482
0057 2446 3741 5242 7081 8662
0075 2515 3825 5391 7232 8677
0114 2544 3846 5451 7273 8796
0430 2606 4038 5636 7353 8885
0471 2643 4134 5707 7380 8996
0516 2800 4179 5724 7398 9108
0613 2911 4380 5752 7622 9192
0742 3220 4480 5949 7665 9206
0874 3286 4482 5976 7759 9313
1203 3304 4499 6338 7911 9480
1395 3360 4620 6424 7942 9515
1399 3409 4691 6507 7969 9567
1464 3417 4735 6705 7970 9776
1635 3444 4763 6744 7984 9868
1673 3471 4806 6760 8230
2138 3498 5056 6772 8406

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 341783
2nd Prize Rs.7000/- 20845
3rd Prize Rs.3500/-
28454 31468 33240 42532 60388
63135 71372 82281 92632 94720
4th Prize Rs.200/-
0508 0945 3677 4466 5763
6341 6567 6780 7868 7891
5th Prize Rs.100/-
0539 3214 3613 3860 5172
5873 5912 6997 7447 9640
6th Prize Rs.50/-
0281 1750 3261 5064 6254 8268
0296 1806 3337 5093 6286 8463
0307 1832 3615 5106 6760 8537
0326 1902 3760 5307 6818 8593
0387 1982 3838 5343 6825 8651
0422 1994 3847 5494 7108 8880
0556 2106 3898 5623 7153 9011
0661 2255 3912 5642 7351 9056
0700 2282 4152 5738 7456 9171
0710 2327 4331 5795 7530 9261
1279 2436 4539 5831 7623 9305
1298 2771 4599 5884 7838 9307
1335 2875 4719 5951 8034 9444
1369 2941 4785 6041 8036 9809
1606 3019 4789 6074 8104 9880
1686 3057 4856 6158 8163
1720 3178 4874 6203 8196

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 911772
2nd Prize Rs.7000/- 79456
3rd Prize Rs.3500/-
02306 08620 26888 59544 59906
64986 83457 84821 96775 98880
4th Prize Rs.200/-
0683 1300 1494 2262 4219
5845 6839 7507 7752 9214
5th Prize Rs.100/-
0219 1511 1536 2194 3716
6525 7962 8430 8692 9867
6th Prize Rs.50/-
0077 1487 3408 4744 6468 8969
0113 1862 3540 5071 6523 9019
0301 1912 3544 5082 6626 9172
0423 1919 3559 5262 6807 9236
0488 2119 3668 5267 7053 9301
0490 2150 3705 5282 7059 9317
0579 2192 3723 5305 7255 9323
0582 2213 3730 5441 7425 9572
0589 2444 3907 5495 7820 9590
0668 2686 3919 5795 7823 9697
0699 2768 4016 5916 7907 9714
0835 2850 4089 6012 8305 9802
0896 2954 4103 6065 8663 9940
0985 2956 4109 6081 8703 9954
1201 3070 4117 6110 8742 9990
1291 3108 4396 6308 8805
1452 3131 4720 6446 8913

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 559206
2nd Prize Rs.7000/- 80569
3rd Prize Rs.3500/-
12207 16763 34701 38775 42957
67175 83488 83949 89897 93766
4th Prize Rs.200/-
0838 4610 5392 5656 5974
8147 8210 9440 9597 9603
5th Prize Rs.100/-
0462 1003 1322 1802 4474
6934 8286 8370 8584 9720
6th Prize Rs.50/-
0068 1844 3552 5084 6464 7839
0264 1851 3657 5152 6498 7990
0374 1907 3668 5270 6558 8643
0386 1940 3718 5279 6568 8729
0561 2171 3854 5395 6639 8777
0865 2362 3886 5456 6851 8791
0982 2696 3988 5608 6975 8983
1004 2753 4018 5712 7004 8990
1019 2840 4026 5876 7030 9217
1047 2968 4070 5892 7215 9291
1105 3008 4116 6037 7316 9470
1264 3013 4416 6072 7332 9550
1348 3031 4423 6201 7365 9634
1400 3090 4529 6223 7585 9741
1514 3102 4943 6261 7616 9925
1606 3222 4979 6320 7624
1819 3336 5039 6378 7671

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 948940
2nd Prize Rs.7000/- 83966
3rd Prize Rs.3500/-
15841 26882 37500 48428 59539
61427 72191 83624 94182 94671
4th Prize Rs.200/-
0740 1588 2498 6042 6089
6478 6810 7407 8094 8677
5th Prize Rs.100/-
0336 0368 0426 1086 2392
5719 5917 6117 8245 8694
6th Prize Rs.50/-
0042 2145 3021 4725 7223 8748
0413 2172 3052 4780 7253 9010
0613 2199 3212 4794 7459 9095
0678 2254 3214 5081 7568 9131
0730 2326 3368 5121 7664 9336
0736 2343 3406 5409 7760 9435
0884 2372 3501 5562 7775 9562
0887 2381 3534 5651 7886 9667
1135 2520 3683 5849 7909 9729
1197 2541 3769 5935 7997 9737
1288 2550 4188 6005 8032 9752
1428 2556 4299 6285 8181 9885
1521 2690 4322 6340 8281 9907
1533 2717 4451 6559 8300 9959
1989 2851 4455 6652 8382 9979
2055 2853 4534 7208 8745
2067 2972 4631 7216 8746

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 469138
2nd Prize Rs.7000/- 93314
3rd Prize Rs.3500/-
14590 25857 36138 47796 58636
69580 71803 82380 93566 93740
4th Prize Rs.200/-
0593 0597 1105 2945 4203
4485 5871 6790 7372 7640
5th Prize Rs.100/-
1225 2208 3369 4751 6988
7407 8188 8568 9520 9618
6th Prize Rs.50/-
0123 1463 3281 4899 6935 8959
0261 1588 3319 5220 6989 9066
0274 1686 3467 5345 7077 9086
0276 1896 3581 5360 7112 9146
0288 2001 3594 5420 7229 9195
0410 2352 3617 5485 7310 9222
0671 2472 3757 5551 7553 9249
0803 2542 3845 5684 7556 9266
0847 2665 3904 6030 7729 9276
0942 2667 3956 6277 7993 9303
1031 2701 3978 6313 8208 9319
1079 3002 4004 6440 8432 9343
1155 3038 4604 6508 8543 9394
1157 3153 4610 6565 8634 9417
1201 3196 4812 6629 8707 9530
1411 3263 4884 6639 8867
1437 3274 4891 6801 8909

# హాస్పిటల్, మెడికల్ కాలేజి

>> మంత్రి జనవరి నుంచి రాజధాని నిర్మాణ పనులువచ్చే జనవరి నుంచీ రాజధానిలో నిర్మాణ పనులు మొదల వుతాయన్నారు మంత్రి నారాయణ. డిసెంబరు నెలాఖరుకల్లా 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, మిగతా టవర్ల నిర్మాణాలు కు టెండర్లు పూర్తవుతాయన్నారు. గతంలో పనులు నిలిచిపోయిన వాటికి సంబంధించి టెండర్ ల ఒప్పందాలు రెండు మూడు రోజుల్లో రద్దు చేస్తామన్నారు..ఆ వెంటనే కొత్తగా టెండర్లు పిలుస్తామని తెలిపారు.జగన్ చేసిన కన్ఫ్యూజన్ తో రాష్ట్రానికి తీరని నష్టం:కొల్లు రవీంద్రమాజీ సీఎం జగన్ రాజధానిపై చేసిన గందరగోళం తో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందన్నారు మంత్రి కొల్లు రవీంద్ర.గత ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి లేకుండా తీవ్ర అన్యాయం జరిగింది..కూటమి ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తోంది. కూటమి ప్రభుత్వం ఎంత వేగంగా నిర్ణయాలు తీసుకుంటుంది అనేది చెప్పడానికి రాజధాని విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలే ఉదాహరణ అన్నారు.

# అధికారులు అప్రమత్తం

>> వైఎస్సార్ జిల్లాల్లో ఆకస్మికంగా వరదలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. ఈ పరిస్థితులన్నింటిని దృష్టిలో ఉంచుకుని సహాయక చర్యలు చేపట్టాలన్నారు.ఆర్టీజీ ద్వారా నిరంతర పర్యవేక్షణతో ప్రజలను అప్రమత్తం చేయాలన్న ముఖ్యమంత్రిఅన్ని స్థాయిల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని పూర్తి సమన్వయంతో పని చేయాలని సూచన. తుఫాన్ కారణంగా ఆకస్మిక వరదలు వస్తాయనే సమాచారం నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు డిజాస్టర్ టీంను సిద్ధంగా ఉంచుకోవాలన్న సీఎం. ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ముందునుంచే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు. సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలకు సమాయాత్తం కావాలని జిల్లా కలెక్టర్లకు సీఎం ఆదేశాఉ జారీ చేశారు. తుఫాన్‌పై ధాన్యం రైతులు ఆందోళనగా ఉన్నారని, నిర్ధిష్టమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నదాతలకు ముఖ్యమంత్రి చేరవేయాలన్నారు.

# ముంచెత్తిన తుఫాను

>> వుంటే శనివారం తడలో అత్యధిక వర్షపాతం నమోదైంది. అధికారులు ఎప్పటికప్పుడు వర్షపాతం వివరాలను అందజేస్తున్నారు. మధ్యాహ్నం 1 గంటకు జిల్లాలోనే అత్యధికంగా 75.6 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. అంతకుముందు ఉదయం అధికారులు లెక్కలు తీసినప్పుడు 51.4 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు చెప్పారు. మళ్లీ సాయంత్రం 3 గంటలకు తడలో 114 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. ఈ వర్షంతో మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కాళంగి నది, పాముల కాల్వలకు దండిగా నీళ్ల చేరాయి. సాయంత్రం ఎగువన ఉన్న కాళంగి డ్యాంలో నాలుగు గేట్లు ఎత్తివేశారు. దీంతో వరద భయం లోతట్టు గ్రామాల వారికి చుట్టుకుంది. మండల పరిధిలోని అనేక గ్రామాల్లో వరిపైరు ఈ వర్షంతో మునిగిపోయింది. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులను హెచ్చరిస్తున్నారు. అయితే మండలంలో ఇప్పటికీ రెగ్యులర్ తహశీల్దార్ లేకపోవడం, ప్రతి పల్లెకి సమాచారం పంపే వ్యవస్థ లేదని కొందరు అంటున్నారు. ఉన్నతాధికారులు మండలానికి తుపాను ప్రత్యేక అధికారులను నియమించి, వీలైనంత త్వరలో రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించాలని కోరుతున్నారు.

## దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు

>> తుంది. బంగాళాఖాతంలో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతున్నట్టు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ప్రస్తుతానికి పుదుచ్చేరికి 150 కిలోమీటర్లు, చెన్నైకి 140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయ్యింది. శనివారం సాయంత్రానికి ఉత్తర తమిళనాడు పుదుచ్చేరి తీరాల దగ్గర కారైకాల్, మహాబలిపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం ఉంది.రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ఇన్‌ఛార్జి డైరెక్టర్ కేవీఎస్ శ్రీనివాసరావు తెలిపారు. చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఆకస్మికంగా వరదలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులు సోమవారం వరకు వేటకు వెళ్లరాదని సూచనలు చేశారు. కృష్ణపట్నం పోర్టుకు మూడో నంబర్, మచిలీపట్నం, నిజాంపట్నం, విశాఖపట్నం, కాకినాడ, గంగవరం పోర్టులకు రెండో నంబర్ హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు తుపాను ప్రభావంతో తమిళనాడులోని ఏడు జిల్లాలకు రెడ్‌అలెర్ట్ జారీ చేశారు. తంజావూరు, విళుపురం, నాగపట్టినం, మయిలాడుదురై, తిరువారూరు, కడలూరు జిల్లాలకు విపత్తు నిర్వహణ దళాల్ని పంపించారు. ప్రభావిత జిల్లాల్లో 2229 సహాయక కేంద్రాలను సిద్ధం చేశారు.

## కారు బోల్తా: నలుగురి మృతి

>> మృతి చెందిన భార్యభర్తలకు కుమారుడు ఉండగా కౌశిక్‌కు వివాహం జరిగింది. సిఐ ప్రభాకర్, ఎస్.ఐ.లు పాపారావు, సూర్యకుమారి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## వారం - వర్జ్యం

తేది : 01-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
అమావాస్య ఉ.11.51
అనూరాధ మ.2.23
వర్జ్యం రా.8.18-9.59
దు.సా.4.07-4.52
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఉన్నత విద్యావకాశాలు కలిసి వస్తాయి. కొత్త స్నేహాలు వృద్ధి చెందుతాయి. ధనలాభం.

**వృషభం:** వేషంలో స్నేహాలు వృద్ధి చెందుతాయి. కీడెంచి మేలెంచమన్న విధంగా వ్యవహరిస్తారు.

**మిథునం:** అలంకారం పట్ల మక్కువ చూపుతారు.. ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** ఉన్నతాధికారులతో సఖ్యత మరింత పెరుగుతుంది. కుటుంబ సభ్యులను సాయం అందుకుంటారు.

**సింహం:** తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యవహారాలపైన దృష్టిని సారిస్తారు. పనులు సకాలంలో పూర్తి.

**కన్య :** ఏ పనినైనా పూర్తిగా చేసే వరకు ఇతరులకు తెలియనివ్వకండి. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**తుల :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. కుటుంబంలో నూతన బాధ్యతను నిర్వహిస్తారు.

**వృశ్చికం:** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం.

**ధనుస్సు:** ఇతరుల విషయాలలో జోక్యం వద్దు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:** ఎంతటి తెలివిగలవారైనా ఒక సందర్భంలో తెలివితక్కువ నిర్ణయాలు తీసుకొంటారు. జాగ్రత్త అవసరం.

**కుంభం:** కుటుంబ సభ్యులతో ఐకమత్యం ఏర్పడుతుంది. నూతన ఉద్యోగావకాశాలు పొందుతారు.

**మీనం :** మీకు సహాయ సహకారాలు అందించే వారే ఎక్కువగా ఉంటారు. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

1-12Pg3exHMNWJQE.qxd:1-12Pg3exHMNWJQE.qxd 01/01/01 9:31 AM Page 1





## ఎస్వీఆరోగ్యవరప్రసాదినికి రూ.50లక్షలు విరాళం

**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా పేదవారికి ఉచితంగా అవసరమైన శస్త్రచికిత్సలు, గుండె ఆపరేషన్లు ఇతరత్రా మెరుగైన వైద్యసేవలందించేందుకు వీలుగా టిటిడి అమలుచేస్తున్న బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి ముంబైకి చెందిన ఛారిటీట్రస్ట్ ప్రతినిది చంద్రశేఖర్ శనివారం సాయంత్రం 50లక్షలు రూపాయలు చెక్కును టిటిడి ఇఒ శ్యామలరావుకు అందచేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలురైళ్లకు అదనపు బోగీలు!

**గుంతకల్లు రైల్వే,నవంబరు 30,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు రైలు సర్వీసులకు వెయిటింగ్ లిస్టు అధికంగా ఉండటంతో ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బోగీలను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నర్సాపూర్ నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17247 ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 1 నుంచి 31వరకు,ధర్మవరం నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17248నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 2నుంచి 2025జనవరి 1 వరకు అదనంగా మరో ఏసి 2వ తరగతి బోగిని ఏర్పాటు చేశారు. అలాగే విజయవాడ నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 12795ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 1 నుంచి 31వరకు లింగంపల్లి నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 12796ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 2 నుంచి 2025జనవరి 1వరకు అదనంగా మరో ఏసి చైర్ కార్ బోగీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన మంచు విష్ణు



విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి: టాలీవుడ్ కథానాయకుడు "మా" అధ్యక్షుడు మంచు విష్ణు శుక్రవారం ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను ఆయన నివాస గృహంలో కలిశారు. దీనిపై ఆయన సోషల్ మీడియాలో ఎక్స్(ట్వీటరు) వేదికగా స్పందించారు. "నా సోదరుడు, ఏపీ డైనమిక్ మంత్రి నారా లోకేశ్ తో సమావేశం ఎంతో ఫలప్రదంగా సాగింది. వివిధ అంశాలపై చర్చించాను. లోకేశ్ పాజిటివ్ ఎనర్జీ చూస్తే అమోఘం అనిపించింది. నా సోదరుడికి దేవుడి ఆశీస్సులు ఉండాలని, మరింత శక్తిమంతుడిగా కొనసాగాలని కోరుకుంటున్నాను. హరహర మహాదేవ్!" అంటూ మంచు విష్ణు ట్వీట్ చేశారు. మంచు విష్ణు మంత్రి లోకేష్ తిరుపతి ప్రాంతంలోని తమ విద్యాసంస్దలు.విశ్వవిద్యాలయం గురించినట్లు సమాచారం.మంచు విష్ణు హీరో, నిర్మాతగానే కాకుండా మా అసోషియేషన్ అధ్యక్షుడు కూడా. అలాగే విద్యా వేత్త కూడా. మంచు మోహన్ ప్రారంభించిన విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటు మోహన్ బాబు యూనివర్శిటీ బాధ్యతలను కూడా అతను చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఎంబీయూ పని మీదనే నారా లోకేశ్ తో మంచు విష్ణు సమావేశమయ్యారని తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమాతో బిజీగా ఉంటున్నాడు మంచు విష్ణు. 'మహాభారతం' సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. మహాకవి ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర మహత్యంలోని భక్త కన్నప్ప చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్మెంట్స్,
24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ప్రభాస్ శివుడిగా కనిపించనున్నాడు.

అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, నయన తార, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా తదితర స్టార్ నటీనటులు వివిధ పాత్రల్లో మెరవనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 25న ఇది విడుదల అవుతుందని ప్రకటించారు.

# గత ఆరు నెలల ప్రభుత్వ పాలనపై శ్వేత పత్రం విడుదల చేయండి

### - ఎన్డీఏ ప్రభుత్వానికి సిబిఐ మాజీ ఇన్‌చార్జి డైరెక్టర్ మన్నెం నాగేశ్వరరావు బహిరంగ లేఖ

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో గత ఆరు నెలల ప్రభుత్వ పాలనపై శ్వేత పత్రం విడుదల చేయాలని రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ముందుకు సీబీఐ మాజీ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ మన్నెం నాగేశ్వరరావు కీలక ప్రతిపాదన తీసుకొచ్చారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు హామీలు ఇచ్చారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని, ప్రభుత్వానికి జవాబుదారీతనంప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు చేసిన విమర్శలను నాగేశ్వరరావు గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానాలను, పరిపాలనను గతంలో చంద్రబాబు, జనసేన నాయకులు ఎన్నో విధాలుగా తప్పుపట్టారని అన్నారు. జగన్ ప్రభుత్వంలో సంభవించిన దుశ్చర్యలన్నింటినీ తాను అధికారంలోకి వచ్చిన వెంటనే సరిదిద్దుతామని లేకపోతే రద్దు చేస్తామని కూడా చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జగన్ పాలన దుర్మార్గమని, నేరపూరితమని, దౌర్జన్యపూరితమని, అవినీతి కుంపటి అని చంద్రబాబు చేసిన విమర్శలను నాగేశ్వరరావు తన లేఖలో ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పరిపాలనలో చోటు చేసుకున్న అవినీతి, దుర్మార్గపు చర్యలకు పాల్పడిన వారు, నేరస్తుపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన విషయం గుర్తు చేసారు. జగన్ ప్రభుత్వంలో సంభవించిన దుశ్చర్యలన్నింటినీ తాను అధికారంలోకి వచ్చిన వెంటనే సరిదిద్దుతామని లేకపోతే రద్దు చేస్తామని కూడా చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జగన్ పాలన దుర్మార్గమని, నేరపూరితమని, దౌర్జన్యపూరితమని, అవినీతి కుంపటి అని చంద్రబాబు చేసిన విమర్శలను నాగేశ్వరరావు తన లేఖలో ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పరిపాలనలో చోటు చేసుకున్న అవినీతి, దుర్మార్గపు చర్యలకు పాల్పడిన వారు, నేరస్తుపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కూడా చంద్రబాబు.. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు హామీలు ఇచ్చారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని, ప్రభుత్వానికి జవాబుదారీతనం ఉండాలని చంద్రబాబు ఎప్పుడు చెప్పుతుంటారని నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.

# 4న షార్ నుంచి పిఎస్ఎల్‌వి సి-59 రాకెట్ ప్రయోగం

### - సూర్య పరిశోధనల కోసం ఈసాకు చెందిన ప్రోబా-3 ప్రయోగం

**శ్రీహరికోట (తడ), నవంబర్ 30 ప్రభాతవార్త** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ నెల 4న పిఎస్ఎల్‌వి సి-59 రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. షార్‌లోని మొదటి ప్రయోగ వేదికపై ఇప్పటికే అనుసంధానం పనులు పూర్తయ్యాయి. ఈ రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి చెందిన ప్రోబా-3 మిషన్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ మిషన్‌లో రెండు ఉపగ్రహాలను అమర్చారు. ఇందులో ఒకల్టర్ శాటిలైట్ (ఓఎస్‌సి), కరోనా గ్రాస్ శాటిలైట్ (సిఎస్‌సి) అనే రెండు ఉపగ్రహాలు ఉన్నాయి. మొదటి దానిని సూర్యకాంతిని లేదా సూర్యరశ్మిని నిరోధించేందుకు రూపొందించిన 1.4 మీటర్ల డిస్క్ కలిగి ఉంది. ఇది 150 మీటర్ల దూరంలో



దాదాపు 8 సెంటీమీటర్ల వెడల్పుతో నీడను సృష్టిస్తుంది. ఈ నీడలోనే కరోనా గ్రాస్ శాటిలైట్ అమర్చినట్లు చెప్తున్నారు. ఇందులో 5 సెంటీమీటర్ల అపర్చర్‌తో కూడిన టెలిస్కోప్ ఉంటుంది. ఈ రెండు ఉపగ్రహాలు ఒకే లైనులో ఏర్పాటు చేశారు. ఈ అమరిక భూమి నుంచి సుమారు 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడ గురుత్వాకర్షణ శక్తి చాలా తక్కువగా ఉండటంతో ఉపగ్రహం స్థిరంగా ఉంటుంది. సూర్య పరిశోధనల కోసమే.. ఇప్పటికే ఇస్రో చంద్రయాన్ లాంటి ప్రయోగాలు చంద్రునిపై పరిశోధనల కోసం ప్రయోగించింది. సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1ను కూడా ప్రయోగించింది. అయితే ప్రస్తుతం మన ఇస్రో కాకుండా యూరోపియన్ స్పేస్ ఏజన్సీ రూపొందించిన ప్రోబా-3ని మన పిఎస్ఎల్‌వి సి59 రాకెట్ ద్వారా ప్రయోగించనుండటం విశేషం. ఇది ఆకాశంలో కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించేందుకు, సూర్యుడి యొక్క బాహ్య వలయం కరోనాని అధ్యయనం చేసేందుకు ప్రయత్నం. ఇది సవాలుతో కూడిన సాహసోపేతమైన నిర్ణయమని, ఈ ప్రయోగ విజయం తర్వాత మరిన్ని విదేశీ ఉపగ్రహాలను మన రాకెట్ల ద్వారా ప్రయోగించే అవకాశం లభిస్తుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇదిలావుంటే ఈ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్, ఇతర వివరాలు కీలక సమావేశంలో శాస్త్రవేత్తలు నిర్ణయిస్తారు.

ప్రస్తుతానికి 4వ తేదీ సాయంత్రం 4 గంటల పైన ప్రయోగాన్ని జరుపుతామని చెప్తున్నారు. ఇందుకు సంబంధించి వీక్షకులను ఇప్పటికే ఇస్రో ఆహ్వానించింది.

షార్‌లోని గ్యాలరీ నుంచి రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు పలువురు ఆన్‌లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకుంటున్నారు.

## హెచ్ఐవి రోగుల్లో రెండో స్థానంలోఏపి

**విజయవాడ నవంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** హెచ్ఐవీ రోగులు అధిక సంఖ్యలో ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. నేషనల్ ఎయిడ్స్ అండ్ ఎస్‌టీడీ కంట్రోల్ ప్రోగ్రాం కింద రాష్ట్రంలో 222338 మంది రోగులు చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని కేంద్ర వైద్యఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ లోక్‌సభలో చెప్పారు. హెచ్ఐవీ రోగుల్లో పురుషులు 99455 మంది, మహిళలు 122124 తర్వాతి స్థానంలో ఏపీ నిలిచింది. దేశవ్యాప్తంగా 1688925 మంది హచ్ఐవీ రోగులు ఈ పథకం కింద చికిత్స పొందుతుండగా అందులో మహారాష్ట్ర , ఏపీల వాటా 27.36%. తెలంగాణలో వీరి సంఖ్య 103933కు పరిమితమైంది. ఏపీలో 2019-20 లో 192693 మంది మేర ఉన్న చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య 2023-24 నాటికి 222338 కు పెరిగింది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా 22.37% పెరిగింది. ఈ విషయాన్ని కేంద్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి అనుప్రియా పటేల్ శుక్రవరాం లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ వద్ద 105805 మంది డాక్టర్లు నమోదై ఉన్నారని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా లోక్‌సభలో తెలిపారు. తమిళనాడు కర్ణాటక తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోనే అధికంగా డాక్టర్లు ఉన్నారు. దేశవ్యాప్తంగా అన్ని మెడికల్ కౌన్సిళ్లలో కలిపి 1386145 మంది డాక్టర్లు నమోదుకాగా అందులో ఈ మూడు రాష్ట్రాల వాటా 29% గా ఉందని వివరించారు. మంగళగిరి ఎయిమ్స్‌లో ఫ్యాకల్టీ, 409 నాన్‌ఫ్యాకల్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ 259 బోధనా సిబ్బంది పోస్టులు మంజూరు చేయగా ప్రస్తుతం 152 మంది పని చేస్తున్నారు. బోధనేతర సిబ్బందిలో 1469 మందికిగాను 1060 మందే సేవలందిస్తున్నారు.

## రాష్ట్రంలోని 67 టోల్ ప్లాజాల ద్వారా మొత్తం రూ.22,377 కోట్లు వసూలు

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని 67 టోల్ ప్లాజాల ద్వారా అవి ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకూ మొత్తం రూ.22377 కోట్లు వసూలు చేసినట్లు కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. అందులోనూ కీలకమైన జాతీయ రహదారి నంబర్ 16 (కోల్ కతాచెన్నై) నుంచే ఏకంగా రూ.14550 కోట్లు వసూలు చేసినట్లు గడ్కరీ తెలిపారు. రాష్ట్రంలోని మిగతా రోడ్లతో పోలిస్తే ఈ ఒక్క జాతీయ రహదారిపైనే వసూలైన మొత్తంలో 65 శాతం వచ్చినట్లు గణాంకాలు చెప్తున్నాయి. ఏపీలో దాదాపు ప్రతీ 60 కిలోమీటర్లకు ఒకటి చొప్పున జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాల ద్వారా ఇప్పటివరకూ ఎంత మొత్తం వసూలు చేశారో వివరించారు. తెలంగాణకు చెందిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా గడ్కరీ ఈ వివరాలు బయటపెట్టారు. ఏపీలో ప్రస్తుతం 67 టోల్ ప్లాజాలు పనిచేస్తున్నాయి.రాష్ట్రంలోని జాతీయ రహదారులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడం మొదలుపెట్టాక ఇలా టోల్ ట్యాక్స్ వసూళ్ల కార్యక్రమం మొదలైంది. పీపీపీ విధానంలో కాంట్రాక్టర్లకు రోడ్లను అభివృద్ధి చేసే కాంట్రాక్టులు కట్టబెట్టడం, ఆ తర్వాత వారు ఖర్చుపెట్టిన మొత్తానికి వడ్డీతో కలిపి వసూలు చేసుకోవడానికి ఎంత సమయం పడుతుందో లెక్కించి అప్పటివరకూ వాహనాల నుంచి ఇలా టోల్ ట్యాక్స్ వసూలు చేయడం జరుగుతోంది. అందులోనూ ఏటికేడాది ఈ లెక్కలు తీసి సదరు రోడ్డుపై ప్రయాణించిన వాహనాల సంఖ్య తక్కువగా ఉంటే అక్కడ టోల్ ట్యాక్స్ అందులోనూ ఏటికేడాది ఈ లెక్కలు తీసి సదరు రోడ్డుపై ప్రయాణించిన వాహనాల సంఖ్య తక్కువగా ఉంటే అక్కడ టోల్ ట్యాక్స్ పెంచుతున్నారు.

# రాష్ట్ర వాణిజ్య పన్నుల విభాగంలో రెండు స్కాచ్ ప్రతిష్టాత్మక అవార్డులు



**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి వాణిజ్య పన్నుల శాఖలో రెండు స్కాచ్ ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయి.రెండు సాఫ్ట్వేర్ అప్లికేషన్స్ రూపకల్పనలో రాష్ట్ర వాణిజ్యశాఖ ప్రతిభకు ఈ అవార్డులు లభించాయి. శనివారం ఢిల్లీ లో జరిగిన స్కాచ్ (స్కాచ్) అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ స్వర్ణ.రజత పురస్కారాలను కైవసం చేసుకొంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ డెవలప్ చేసిన రిటర్న్ స్క్రూటినీ ఆటోమేషన్ టూల్ . మిత్ర అనే రెండు సాఫ్ట్వేర్ అప్లికేషన్ లకు ఈ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా శ్రీ ముళ్ళపూడి జయకృష్ణ , డిప్యూటీ కమిషనర్ మరియు చావా హిమబిందు,అసిస్టెంట్ కమిషనర్ ఆ శాఖ తరపున ఈ పురస్కారం అందుకున్నారు. ఏపీకి వాణిజ్య పన్నుల విభాగంలో రెండు స్కాచ్ ప్రతిష్టాత్మక అవార్డులు రావడం పట్ల సీఎం చంద్రబాబు,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హర్షం వ్యక్తం చేసారు.అధికారులను అభినందించారు.

# హెచ్ఐవి పిల్లల్లో ధైర్యాన్ని కల్పించాలి

### - డాక్టర్ సరస్వతి, ఎపి శాక్స్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్



60 మంది హెచ్ఐవి ప్రభావిత పిల్లలతో ఏపీ శాక్స్ అధికారుల బ్రేక్ ఫాస్ట్ దృశ్యం

**విజయవాడ,నవంబరు 30,ప్రభాత వార్తప్రతినిధి:** చిన్న పిల్లల్లో ఎయిడ్స్ పట్ల అవగాహనతోపాటు వారిలో మనో ధైర్యాన్ని కల్పించి వారికి అండగా నిలబడేందుకు కమ్యూనిటీ బ్రేక్‌ఫాస్ట్ ను పున్నమి ఘాట్ లో శనివారం ఏర్పాటు చేసినట్లు ఏపీ శాక్స్ (ఏపీ శాక్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ) అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సరస్వతి తెలిపారు. ముఖ్యంగా హెచ్ఐవి తో జీవిస్తున్న పిల్లల్లో ధైర్యాన్ని పెంచడానికి దోహదం చేస్తాయన్నారు.పిల్లలతో కలిసి అందరూ కూడా బ్రేక్ ఫాస్ట్ చేయడం ద్వారా వాళ్లలో మనోధైర్యాన్ని పెంచాలి అనే ఒక మంచి సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 60 మంది చిన్నపిల్లలు తో పాటు ప్రముఖులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యంగా వైఆర్జీ కేర్ సంస్థ మరియు ఏపీ శాక్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు.బ్రేక్ ఫాస్ట్‌లో జాయింట్ డైరెక్టర్లు డా. టి. మంజుల, డా. కామేశ్వర్ ప్రసాద్, డా. భాగ్యలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ డా. చక్రవర్తి, అడిషనల్ డీఎం అండ్ హెచ్వో డా. జే. ఉషారాణి, కోఆర్డినేటర్ డా.రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, తంబు రాజ్, వైఆర్జీ కేర్ సంస్థ, ఏపీ శాక్స్ సిబ్బంది తదితరులు పాలొన్నారు.

# తిరుపతి సమాచారం

## దేవుని చెంత రాజకీయ ప్రసంగాలు నిషేధం

### - దైవదర్శనానికి వచ్చి రాజకీయాలు మాట్లాడితే కేసులే

**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠంగా విరాజిల్లుతున్న తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడేందుకు తిరుమలతిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంది. దేవుని దర్శనానికి వచ్చి ప్రముఖులు ఎవరైనా రాజకీయ,ద్వేషపూరిత ప్రసంగాలు చేస్తే కేసులు నమోదుకు వెనుకాడబోరనేది స్పష్టం చేశారు. నిత్యం గోవిందనామస్మరణలతో అలరారుతున్న తిరుమలకొండపై ఆలయం ముందు ఎక్కడైనా రాజకీయ నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు, ఉచిత ప్రచారం కోసం మీడియాతో రాజకీయ ఆరోపణలు, విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా పరిగణిస్తూ గోవింద నామం తప్ప మరెలాంటి పదం వినిపించ కూడదని ఆదేశించారు. గతనెల 18న కొలువుదీరిన టిటిడి నూతన ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తొలి సమావేశంలోనే కొండపై రాజకీయ వ్యాఖ్యలు నిషేధించారు. దీన్ని ఇప్పుడు డిసెంబర్ 1నుండి అమలు చేసేందుకు టిటిడి అధికారులు సిద్ధమయ్యారు. తిరుమలకు వస్తున్న రాజకీయనేతలు, ప్రముఖులు ఎవరూ కూడా దేవుని స్మరణ తప్ప రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని టిటిడి విజ్ఞప్తి చేసింది.

అంతేగాక నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఆపదమొక్కుల వాడు... వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి దర్శ నానికి తిరుమలకు వచ్చి తమ కోర్కెలు చెప్పుకుని,కష్టాలు తీర్చమని సామాన్య భక్తుల నుండి వివిఐపిలు వేడుకోవడం పరిపాటి. కోట్లాదిమంది హిందూ భక్తుల పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతో రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని ,ఆలయ పవిత్రతను దెబ్బ తీయవద్దని హితవు చేసింది.

## పవిత్రత మంటగలుస్తున్నా.. పట్టించుకోరా?

### - కొండపైకి.. అన్యమత వాహనాలు - ఫ్రాంక్ వీడియోలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ పవిత్రత మంటగలుస్తున్నా తిరుమల తిరుపతిదేవస్థానం విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం,పోలీసు అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇటీవల కాలంలో అన్యమత లోగోలతో, స్టిక్కర్లతో ఉన్న వాహనాలు ఏకంగా కొండపైకి చేరుకుని కాటేజీల వద్ద పార్కింగ్ చేయడం, ఆలయం ముందువరకు రావడం పరిపాటిగా మారింది. పదిరోజుల క్రిందట ఏకంగా పాపవినాశనం ప్రాంతంలో ముగ్గురు షికారీలు ఏకంగా అన్యమతానికి చెందిన దేవుని ప్రార్థనలు పాడి వీడియోలు తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేయడం సంచలనం రేకెత్తించింది, తాజాగా మూడురోజుల క్రిందట వైసిపి నేత ఏకంగా ఆలయం ముందు టిటిడి నిబంధనలకు విరుద్ధంగా పవిత్రత దెబ్బతీసేలా నలుగురు ఫోటోగ్రాఫర్లతో ఫోటోషూట్‌కు దిగడం మరో విమర్శలకు కారణమైంది. అదేగాక ఇద్దరు ప్రముఖులు నడకదారిలో ఫ్రాంక్ వీడియోలు తీసి పోస్టుచేయడం సంచలనం కలిగించింది. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా కొందరు వ్యవహరిస్తున్నా టిటిడి మాత్రం నామమాత్రంగా స్పందించడం పరిపాటిగా మారింది. ఇలాంటి చట్టవ్యతిరేక, ఆలయ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారనే విమర్శలు భక్తుల నుండి వినిపిస్తోంది. తిరుమల ఆలయ పవిత్రతను, పుణ్యక్షేత్ర ప్రాధాన్యతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి హిందూ భక్తునిపై, టిటిడి అధికారులపై ఉంది. పవిత్రమైన తిరుమలలో కొందరు పిచ్చిపిచ్చి వేషాలు, అల్లరిచేష్టలు చేస్తూన్నా విజిలెన్స్ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. తిరుమల అంటేనే భక్తులకు అలజడిగా మారింది. కలియుగవైకుంఠంగా భాసిల్లుతున్న తిరుమలలో కొందరు సామాజిక మాధ్యమాల పిచ్చితో ఏదేదో చేష్టలు చేస్తుండటం భద్రత చర్యలను వెక్కిరిస్తున్నాయి. గతంలో భక్తుల మనోభావాలతో తమిళయూట్యూబర్స్ ఫ్రాంక్ చేయడం, ఇటీవల షికారీలు, బిగ్‌బాస్ ఫేమ్ నటులు భక్తుల విశ్వాసాలతో ఆడుకున్నారు. కొండపై అత్యంత భక్తిప్రపత్తులతో వ్యవహరించాల్సి ఉండగా భక్తిని పక్కకు నెట్టేసి ఇష్టానురీతిలో వ్యవహరిస్తున్నారు. తిరుమల ఆలయ పవిత్రత, భద్రత దృష్ట్యా ప్రత్యేకంగా ముఖ్యభద్రతనిఘా విభాగం ఏర్పాటుచేసుకున్నారు. ఐపిఎస్ హోదా ఎస్పీస్థాయి అధికారి ఇక్కడ సివిఎస్ఒగా కీలకంగా ఉంటారు. ఆయన క్రింద డిఎస్పీ హోదాలో విఎస్ఒలు, ఏవిఎస్ఒలు, విఐలు ఇలా మందీమార్బలం లెక్కకు మించి ఉంటూ సెక్టార్ల వారీగా పర్యవేక్షణ చేస్తుంటారు. అయితే ఇవన్నీ కూడా విజిలెన్స్ విభాగం పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. విజిలెన్స్‌విభాగం నుండి ఫిర్యాదు లేనిదే ఆలయానికి సంబంధించి, ఆలయం పరిసరాలకు సంబంధించి తిరుమల పోలీసులు ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. శాంతిభద్రతల పరిరక్షణలో, భక్తుల భద్రతలో పోలీసులు కీలకం. అలాంటిది విజిలెన్స్ పర్యవేక్షణ ఉండటంతో పోలీసులు చేతులుముడుచుకుని ఉండాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్న, పవిత్రతను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు వెనువెంటనే తీసుకుంటే తప్ప ఇలాంటి వారి ఆగడాలకు అడ్డుకట్టపడదనేది భక్తుల అభిప్రాయం.

## శాస్త్రోక్తంగా కాలభైరవ హోమం



**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం కాల భైరవ హోమం నిర్వహించారు. కార్తీకమాస విశేష పూజలు,హోమాల్లో భాగంగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు జరిపించారు. సాయంత్రం మహాపూర్ణాహుతి, మహాశాంతి అభిషేకం కాలభైరవస్వామి కలశస్థాపన,కలశ ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.

## ప్రయాగరాజ్ కుంభమేళాకు టిటిడి ఏర్పాట్లు






**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్‌రాష్ట్రంలోని ప్రయాగరాజ్ (అలహాబాద్)లో జనవరి 13నుండి ఫిబ్రవరి 26వతేదీ వరకు నిర్వహించనున్న కుంభమేళా కార్యక్రమానికి టిటిడి ఏర్పాట్లు చేపడుతోంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో టిటిడి భాగస్వామ్యం కానుంది. అక్కడ టిటిడి నమూనా ఆలయాన్ని ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఇందుకు కుంభేళాకు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు, ఆలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయాగ అధికారులు 2.50ఎకరాల స్థలాన్ని కేటాయించారు.

ఆ స్థలాన్ని శనివారం తిరుపతి నుండి వెళ్ళిన టిటిడి జెఇఒ గౌతమి. ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఇఇ సురేంద్రనాద్‌రెడ్డి, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్ ఇతర అధికారులు కుంభమేళా స్థలాన్ని, అధికారులను కలసి పలు సూచనలు చేశారు.

## ఫెంగల్ తుఫాన్‌తో అతలాకుతలం

### - జిల్లాలో రవాణాకు బ్రేక్ - తిరుమల ఘాట్‌లో విరిగిన చెట్లు,రాళ్లు

**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల తుఫాన్‌తో మూడురోజులుగా కురుస్తున్న జోరువర్షాలకు తిరుపతి జిల్లాలో ప్రజాజీవనం అతలాకుతలమైంది. ముఖ్యమంత్రి తిరుపతి నగరం, తిరుమల ఘాట్‌రోడ్లపై వర్షపునీటికి చెట్లు విరిగిపోయాయి. ఘాట్‌లో కొండచరియలు జారిపడి, చెట్లు విరిగిపడ్డాయి. దీంతో ఘాట్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ఫెంగల్ తుఫాన్‌తో శ్రీకాళహస్తి, ఏర్పేడు, బిఎన్‌కండ్రిగ, సత్యవేడు, పుత్తూరు ప్రాంతాల్లో కాజ్‌వేలు వరదనీరు నిలచిపోయి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

అందరికీ అన్నం పెట్టి కడుపు నింపి ఆకలి తీర్చే అన్నదాతలకు అదే ధాన్యం కన్నీళ్లు తెప్పిస్తోంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటచేతికి వచ్చికళ్ల ముందు రెక్కల కష్టం కన్పిస్తున్నా వాటిని కొనుగోలు చేసే దారిలేక రైతుల ఆశలన్నీ ఆవిరి అవుతున్నాయి. తెలంగాణలో వరికోతలు ప్రారంభమై నెలరోజులు కావొస్తున్నాయి.కానీ నేటికీ చాలా చోట్ల వడ్లకొనుగోళ్లు రైతులకు కష్టాలను తెచ్చిపెడుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో రైతులు వడ్ల కుప్పలు పోసి రోజుల తరబడి ఎదురు చూస్తున్నారు.వడ్లకుప్పలతో కొనుగోలు కేంద్రాలన్నీ నిండిపోయాయి.స్థలంలేక వడ్లను తీసుకొచ్చిన రైతులు రోడ్లపై రాశులుగా పోస్తున్నారు. పంట ఉత్పత్తితోబాటుగా, మార్కెట్‌లో గిట్టుబాటు ధరలభ్యం అయ్యేలా చూడాల్సిన బాధ్యతసైతం ప్రభుత్వాలపైఉంది. ప్రభుత్వం వేస్తున్న సాగు అంచనాకు, వాస్తవ సాగుకు భారీ తేడా ఉండడంతో వరి ధాన్యం కుప్పలు తెప్పలుగా మార్కెట్‌ను ముంచెత్తుతున్న పరిస్థితి ఉంది. దీంతో కనీస మద్దతు ధరలను రైతులకు ఇవ్వకపోవడం, ఈ నెపాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరునెట్టుకుంటూ వాస్తవ పరిస్థితిని గందరగోళంగా మార్చుతున్నాయి. ఈనేపథ్యంలో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు ఒక ప్రహసనంగా తయారైంది. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి రోజుల తరబడిగడుస్తున్నా కొనుగోలు చేయకపోవడంతో వాటికి రాత్రిపగలు రైతులు కాపలా కాయాల్సి వస్తోంది. మరోపక్క యాసంగి పనులు చేసుకోలేక, భార్యాబిడ్డలతో గడపలేక కొనుగోలు కేంద్రాల వద్దే చలిలో కాలం గడపాల్సిన దుస్థితి ఎదురవుతోంది. అసలే కష్టాల్లో ఉన్న రైతులను మరోపక్క తరుగుపేరుతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మరింత నష్టాల పాల్చేస్తున్నారు. అంతేకాకుండా తేమ పేరుతో సాకులు చూపి మద్దతుధరలు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా కొనుగోలు చేస్తున్నారు. తెలంగాణలో వానాకాలం వరి కోతలు జోరందుకున్నాయి.

# ధాన్యం విక్రయ కష్టాలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

రాష్ట్రంలో వానాకాలం (ఖరీఫ్) సీజనులో 1.50 కోట్ల టన్నులకు పైగా ధాన్యం దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచాన వేసింది. ప్రస్తుతం ముమ్మరంగా కోతలు జరుగుతున్న నేపథ్యంలో దిగుబడి అంచనాలను రూపొందించింది. తెలంగాణలో వానాకాలం సీజనులో రాష్ట్రవ్యాప్తంగా 66 లక్షల ఎకరాల్లో వరి పంట సాగైంది. గత రెండేళ్లలో కంటే ఈసారి వరిసాగు ఎక్కువ కావడం విశేషం. గత ఏడాది (2023) వానాకాలం సీజనులో రాష్ట్రం మొత్తంగా 65.50 లక్షల ఎకరాల్లోను, అంతకు ముందు ఏడాది (2022)లో 64.47 లక్షల ఎకరాల్లోను వరిసాగైంది. అయితే ఈసారి అంతకన్నా ఎక్కువగా రాష్ట్రంలో వరిపంట సాగు చేశారు. ఈ ఏడాది వానాకాలం సీజనులో సాగైన 66 లక్షల ఎకరాల్లో 40 లక్షల ఎకరాల్లో సన్నరకాలకు చెందిన వరి, మరో 20 లక్షల ఎకరాల్లో దొడ్డు రకాలను రైతులు సాగు చేశారు. వరి కోతకువచ్చే వరకూ అకాల వర్షాలు భారీస్థాయిలో లేకపోవడంతోపాటు, గత వానాకాలం సీజనులో మాదిరిగా చీడ,పీడలు, తెగుళ్లు తక్కువగా ఉండటంతో ఈసారి వరి ధాన్యం దిగుబడి భారీగా పెరుగుదలకు కారణమైంది. కాగా ధాన్యం కొనుగోళ్ల ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా రైతన్నకు తేమ నిబంధనలు శాపంగా మారాయి. పెరిగిన చలి, మంచు కురుస్తుండటంతో ధాన్యంలో తేమ 17నుంచి 24శాతం వరకు ఉంటోంది. దీంతో ధాన్యాన్ని మళ్లీ అరబెట్టుకుని తీసుకురావాలని కేంద్రాల నిర్వాహకులు తిప్పి పంపుతున్నారు. ధాన్యంలో తేమ 14నుంచి 17 శాతంలోపే ఉండాలని కొనుగోలు కేంద్రాల సిబ్బంది చెబుతున్నారు. దీంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన కల్లాల్లోనే ధాన్యం ఆరబోస్తున్నారు. పొలాల్లో వరికోత యంత్రాల ద్వారా కోసిన ధాన్యాన్ని వెంటనే కేంద్రాలకు తరలించడంతో తేమ శాతం అధికంగా ఉంటుంది. దీనికి తోడు గడ్డి, తాలు ఉంటుందని, ఆరబెట్టి శుభ్రం చేసిన ధాన్యం తెస్తే ప్రభుత్వ ధర క్వింటాకు రూ.2320 తోపాటు బోనస్ రూ.500 ఇస్తామని అధికారులు చెబుతున్నారు. ఇదే సమయంలో తేమపేరుతో ధాన్యాన్ని కేంద్రాల సిబ్బంది కొనుగోలు చేయకపోవడంతోరైతులుప్రైవేటు మార్కెట్ వైపు మొగ్గ చూపుతున్నారు. ప్రైవేటు వ్యాపారులు తేమ శాతంలో కొంతమేర వెసులుబాటు కల్పిస్తుండటం, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలకు కొంచెం అటు ఇటుగా ప్రైవేటులోనూ లభిస్తుండటంతో రైతులు మొగ్గచూపుతున్నారు. కొందరు రైస్‌మిల్లర్లు వ్యాపారుల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. వాతావరణ భయంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. తేమ 25నుంచి 30శాతం



పైగా ఉండటంతో తడిధాన్యం అమ్మితే తూకాల్లోకలిసి వస్తుందని, తేమశాతం తగ్గేవరకు ఉంటే నష్టపోతామన్న ఆలోచనతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఎండలేకపోవడంతో ఆరబోసిన ధాన్యంలో తేమశాతంలో మార్పురావడం లేదు. కల్లాలవద్ద కాపలా ఉండడం, అకాల వర్షాలకు పంట కాపాడుకోవడం కష్టమని భావించిన రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాలో వరికోతలు ముమ్మరంగా సాగుతుండగా, మరోవారం రోజుల్లో అంతటా పూర్తిస్థాయిలో కోతలు ప్రారంభమయ్యే అవకాశంఉంది.అయితే కొనుగోళ్లు ప్రారంభమైనప్పటి నుండి మిల్లర్లు, కేంద్రాల నిర్వహకులు ఏకమై దోపిడీకి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం కొంటుందన్న నమ్మకంతో కొందరు, దాచుకునే చోటు లేక మరికొందరు కొనుగోలు కేంద్రాలకు తరలించగా, అకాలవర్షాలు పడతాయనే భావం రైతులకు మరిన్ని కష్టాలు తెచ్చిపెడుతున్నాయి.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో జాప్యం జరుగుతోంది. రాష్ట్రంలోని కరీంగనర్, సిద్దిపేట్, ఆసిఫాబాద్, కరీంనగర్, మహబూబాబాద్, వరంగల్, సూర్యాపేట్, వరంగల్, భువనగిరి, నిర్మల్, గద్వాల, ఖమ్మం, కొత్తగూడెం, తదితర జిల్లాల్లో ఇదేపరిస్థితి నెలకొంది. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిరోజులు గడుస్తున్నా తూకం వేయడంలేదు.చాలా చోట్ల కొనుగోలు కేంద్రాల్లో మంచి నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు లేవు.చలికాలం కావడంతో రాత్రి పూట కురిసేమంచుకు ధాన్యంలో తేమ శాతంపెరిగే పరిస్థితి తప్పడం లేదు.దీంతో రైతులు పగలంతా ధాన్యాన్ని ఆరబోసి సాయంత్రానికి కుప్పలు వేయాల్సి వస్తుంది. దీనికి తగినట్లుగా గన్నీ సంచులు లేక, మిల్లులకు ధాన్యం తరలించేందుకు లారీలు రాక కొనుగోళ్లలో తీవ్రజాప్యం జరుగుతోంది. ధాన్యాన్ని తూకం వేశాక కూడా రైతులకు తిప్పలు తప్పడంలేదు. ధాన్యాన్ని మిల్లులకు తరలించి, అక్కడ నుండి ట్రాక్‌షీట్ వచ్చేవరకూ రైతులే బాధ్యత వహించాల్సి వస్తుండడంతో రైతుల ఆ బస్తాలకు కాపలా కాస్తున్నారు. ఇక మద్దతు ధర విషయంలో వివిధ కేంద్రాల్లో ఏ గ్రేడ్ రకం ధాన్యం క్వింటాలుకు రూ.2,320, కామన్ రకం ధాన్యం రూ. 2,300ఇవ్వాల్సిఉండగా రూ. 1,800కే కొనుగోలు చేస్తున్నారు. దీనికి తగినట్లుగా ధాన్యం వచ్చిన తరువాత బస్తాకు 4లేక 5కిలోల వరకూ తాలు, తప్ప పేరుతో మిల్లర్లు తగ్గించి వేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో బస్తాకు కిలో నుండి 3కిలోల వరకూ తరుగు పేరుతో కోత పెడుతున్నారు. మరికొన్ని జిల్లాల్లో 5 లేక 6 కిలోల వరకూ తగ్గింపు ఉంటోంది. ఈమేరకు నిర్వహకులు, రైస్ మిల్లర్లు అదనంగా లబ్ధి పొందుతుండగా, ఎండ, వానలేకుండా ఇంటిల్లి పాతి కష్టించి పనిచేసి పండించిన రైతులు మాత్రం నష్టపోతు న్నారు. అదేమని అడిగితే ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాలు, మట్టి బెడ్డలు, తేమ ఉన్నాయని తిరస్కరిస్తున్నారు. మరోపక్క పలు కొనుగోలు కేంద్రాల్లో వాటి నిర్వహకులు భారీ మోసాలకు పాల్పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో వేసిన తూకాలకు, వేబ్రిడ్జిలో వేసిన తూకానికి ధాన్యంలో భారీగా తేడాలు వస్తున్నాయి. ఇక ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ప్రకటించింది. సన్నరకం ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకుఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతున్నాయి.క్వింటాలుకు 500 రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వ రైతులకు చెల్లిస్తోంది. దీంతో సన్నరకాల ధాన్యం మార్కెట్లలోకి పోటెత్తుతోంది. జిల్లాల్లో ఏ మిల్లు, కొనుగోలు సెంటర్లు చూసినా సన్నధాన్యం రాసులే కనిపిస్తున్నాయి. రాష్ట్రం మొత్తం మీద దొడ్డురకం వరి రకాలను 23,58, 344 ఎకరాల్లో సాగు చేయగా, సన్న రకాలు 36,80,425 ఎకరాల్లో సాగు చేశారు. ఫలితంగా సన్నవరి ధాన్యం 48.91 లక్షల టన్నులు, దొడ్డురకం ధాన్యం 42.37 లక్షల టన్నుల మేర కొనుగోలు కేంద్రాలకు వస్తాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. క్వింటాలుకు 500 రూపాయల చొప్పున మొత్తం 48.91 లక్షల టన్నులకు 2,445 కోట్ల రూపాయలు అవ సరం అవుతాయని వ్యవసాయ శాఖ అదికారులు అంచనా వేశారు. ఈ మేరకు ఈ సొమ్మును ఆర్థికశాఖ విడతల వారీగా విడుదల చేయనుంది. ఇందులో భాగంగా ఇటీవల తొలివిడత బోనస్ చెల్లింపునకు 1,000 కోట్ల రూపాయలను తాజాగా విడుదల చేసింది. ఈ సొమ్ము నుండి సన్నరకం ధాన్యం అమ్మిన రైతులబ్యాంకు ఖాతాల్లో ఈ కుబేర్ ద్వారా ఆర్థిక శాఖ అధికారులు జమ చేస్తున్నారు. అయితే బోనస్ వానాకాలం పంటకు వర్తింప చేస్తుండగా, యాసంగిపై రైతు ల్లో సందేహాలు నెలకొన్నాయి. ఈ విషయమై అధికారులు అవగాహన కల్పించడం లేదు. ప్రభుత్వం చెబుతున్న సన్నా ల్లోనూ అనేక రకాలు ఉన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. వాటిపై అవగాహన కల్పించాల్సి ఉండగా, ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో ఏ రకం సాగు చేయాలో అయోమయంలో రైతులు ఉన్నారు. ●

జార్ఖండ్

# గిరిజన 'హేమంత'ం

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయ వారసత్వంతో జీవితం మొదలైనా, రాటుదేలినపోరాట యోధునిగా హేమంత్ సోరెన్ ఇప్పుడు కనిపిస్తున్నారని పలువురు విశ్లేషకులు చేసిన వ్యాఖ్య వాస్తవమే అనిపిస్తుంది. జార్ఖండ్ అసెంబ్లీకి తాజాగా జరిగిన ఎన్నికలు, వాటి ఫలితాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఆ చిన్న రాష్ట్రంలో జార్ఖండ్ ముక్తిమోర్చా (జెఎంఎం) ప్రాంతీయ పార్టీకి ఎంతటి ఘనమైన ఆదరణ ఉన్నదో అర్థమవుతుంది. రెండు రోజుల క్రితం గురువారం (28,నవంబరు) నాడు చాలా అట్టహాసంగానే ఆయన ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. జెఎంఎంతోపాటు కూటమిలో ఉన్న వివిధ పార్టీల అగ్రనేతలు కూడా కార్యక్రమానికి హాజరవడం ఒక విశేషమైతే, గిరిజనులు తమ ఇంటి వేడుకలా ఈ కార్యక్రమానికి వేలసంఖ్యలో హాజరు కావడం మరో విశేషం. గిరిజన నేతగావారి హృదయాలలో ఆయన ఇప్పటికే తన స్థానం పదిలం చేసుకున్నారు. అసెంబ్లీలోని మొత్తం 81 సీట్లలో కూటమి కట్టుబాటు ప్రకారం జెఎంఎం పోటీ చేసింది. 43 సీట్లలో మాత్రమే. వీటిలో 34 సీట్లు సొంతం చేసుకొని జార్ఖండ్ గిరిజన ప్రజలకు తాను తిరుగులేని నేతగా నిరూపించుకొన్నారు. 28 సీట్లు గిరిజనుల కోసం ప్రత్యేకంగా రిజర్వు చేస్తే వాటిలో 27 సీట్లలో విజయం సాధించి మొత్తం గిరిజనులందరికి తానే ప్రతినిధినని కూడా నిరూపించుకొన్నారు. మనీలాండరింగ్ వంటి అవినీతి కేసులలో చిక్కుకొన్నా, వాటన్నిటిని అసత్య ఆరోపణలుగా కొట్టివేసే సోరెన్ జనహృదయాల్లో తాను కొలువై ఉన్నప్పుడు తనను ఎవరు ఏం చేస్తారనే ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తున్నారు. ఓ భూ కుంభకోణం కేసులో ఇడి గత జనవరి 31న అరెస్టు చేసినప్పుడు కొద్దిసేపటికే ఆయన తన సిఎం పదవిని అలవోకగా త్యజించారు. 149రోజులు జైలు జీవితం గడిపిన తర్వాత బెయిలుపై విడుదలై ద్విగుణీకృత ఉత్సాహంతో ఎన్నికలరంగంలోకి దూకారు. జైలునుంచి విడుదలైరాగానే తిరిగిప్రమాణం చేసి మళ్లీ సిఎం పీఠం అధిష్టించారు. అయితే ఆయనపై వచ్చిన ఆరోపణల ప్రభావం ప్రజలపై ఎంతమాత్రం పడలేదని తాజా ఎన్నికలతో రుజువైందనే చెప్పాలి. ఆయన జైలుకు వెళ్లిరావడం, తీవ్రస్థాయిలో ఆరోపణలుండడం వల్లనే కాబోలు ఈసారి బిజెపికే జార్ఖండ్‌లో విజ యావకాశాలున్నట్లు ఎగ్జిట్‌పోల్స్ ఘంటాపథంగా చెప్పాయి. అయితేవాటి జోస్యాలన్నిటిని వమ్ము చేస్తూపూర్తి మెజారిటీతో జెఎంఎం కూటమి తిరిగి అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో పిన్న వయస్కుడైన సిఎంగా గుర్తింపుపొందిన హేమంత్ సోరెన్ సిఎంగా ప్రమాణం చేయడం ఇది నాలుగోసారి. ఒపక్క కేంద్రప్రభుత్వంతో యుద్ధంచేస్తూనే మరో పక్క పార్టీలో అంతర్గత పోరును తట్టుకొని నాలుగోసారి (విజేతగా మూడోసారి) సిఎం అయ్యారు.



హేమంత్ సోరెన్

జెఎంఎం అగ్రనేత,మాజీ సిఎం శిబుసోరెన్ వారసునిగా2009లో రాజ్యసభకు ఎన్నికైనా, తర్వాత జనాదరణ బాగా సంపాదించి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2010లో బిజెపి నాయకత్వంలోని అర్జున్‌ముండా ప్రభుత్వంలో డిప్యూటీ సిఎంగా బాధ్యతలు స్వీకరించారు.బిజెపి,జెఎంఎంకూటమి విచ్ఛిన్నంతో 2012లో ప్రభుత్వం కూలిపోయి వెంటనే రాష్ట్రపరిపాలన అమలులోకి వచ్చింది. ఆ తర్వాత 2013లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి తొలిసారి సిఎం పీఠం అధిష్టించారు. ఆ సమయంలో ఆయనకు కాంగ్రెస్, ఆర్జేడీ మద్దతునిచ్చాయి. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడంతో చాలా మార్పులు సంభవించాయి. హేమంత్ తొలివిడత సిఎం పదవికూడా ముగిసిపోయింది. ప్రతిపక్షనేతగా ఆయనఅసెంబ్లీకి హాజరుకావలసి వచ్చింది. అయితే బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం 2016లో తీసుకువచ్చిన చట్టసవరణలు ఆయనకు రాజకీయంగా కలిసివచ్చేట్లు చేశాయి. గిరిజన భూములు రక్షించే లక్ష్యంతో హేమంత్ పెద్దఎత్తున ఉద్యమం చేపట్టారు. చోటానాగ్‌పూర్ టెనెన్సీ యాక్ట్, సంతాల్‌పరగణా టెనెన్సీ యాక్ట్‌లను సవరించడానికి బిజెపి ప్రభుత్వంచాలా ప్రయత్నాలుచేసింది. వాటికి వ్యతిరేకంగా సోరెన్ చేపట్టిన ఉద్యమం గిరిజననేతగా ఆయన రాష్ట్రంలో చెలామణి అయ్యారు.తర్వాత కాంగ్రెస్, ఆర్‌జెడి సహకారంతో 2019లో మరోసారి సోరెన్ ముఖ్యమంత్రి అయ్యారు. అప్పట్లో జెఎంఎం గెలుచుకున్నవి 30సీట్లు మాత్రమే. అయినా అధికస్థానాలు కలిగిన పార్టీగా జెఎంఎం సంకీర్ణప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మైనింగ్ లీజు విషయంలో ఆ సమయంలో ఆయనపై తీవ్రఆరోపణలువచ్చాయి. 2022లో ఎమ్మెల్యే పదవిపై అనర్హతవేటు పడుతుందని అర్థంకావడంతో దాని నుంచి బయట పడే ప్రయత్నంచేసి పదవి నిలుపుకున్నారు. గత జనవరిలోఆయన అరెస్టయిన సమయంలోభార్య కల్పనరంగంలోకి ప్రవేశించి తనభర్తను కేంద్రం అన్యాయంగా అరెస్టు చేయించిందంటూ ప్రజలలో చైతన్యం తేవడానికి చాలా ప్రయత్నించారు. ఇడి, సిబిఐ కేంద్రంచేతిలో కీలుబొమ్మలుగామారాయనీ, ప్రత్యర్థులపై ప్రయోగించడానికే కేంద్రం వాటిని ఉపయోగిస్తున్నదనీ ప్రజలలో ప్రచారం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత దాదాపు 200 ప్రచార సభల్లో పాల్గొని భర్తకు మద్దతుగా ఆమె నిలబడ్డారు. సోరెన్ తాజా విజయంలో ఆమె కృషికూడా ఎక్కువ పనిచేసిందనే చెప్పాలి.అసత్య ప్రచారానికి బిజెపి 500 కోట్లు ఖర్చుచేసిందని బహుశా అందుకేనేమో!కచ్చితంగా అధికారంలోకి వస్తుందని విశ్లేషకులు అంచనా వేసిన బిజెపి 21సీట్లకంటె సాధించలేకపోయింది. ఏదిఏమైనా గిరిజననేతగా పేరు పొందిన సోరెన్ మూడోసారి ఎన్నికై సిఎం పదవిని చేపట్టారు గనుక మరింత రాజకీయపరిణతితో కూటమిలోని పార్టీలను కలుపుకొని నడుస్తారనేభావించాలి. కేవలం 16 సీట్లున్న కాంగ్రెస్‌పార్టీ ఐదు మంత్రిపదవులను డిమాండ్‌చేస్తోంది.మూడు ఇస్తాననిసోరెన్ అంటున్నారు.దానివల్ల ప్రతిష్టంభనఏర్పడి పూర్తి కేబినెట్ ఏర్పాటు వాయిదాపడింది. ఈ సమస్యను ఆయన తేలికగానే అధిగమిస్తారనుకోవాలి. అయితే ఆయనపైగల కేసులింకా అలాగేఉన్నాయి. వాటినుంచి ఎలాబయటపడతారో చూడాలి. ●

అమెరికా

# ట్రంప్ మదిలో ట్రిలియనీర్ మస్క్!

**గన్ని మోహన్**

ప్రపంచంలో ఇప్పుడు ఏ నోట విన్నా ఎలాన్ మస్క్‌పేరే వినిపిస్తుంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌కు మద్దతు పలికి ఆయన విజయానికి ప్రత్యక్ష కీలకపాత్ర పోషించిన తర్వాత ఈ ట్రిలియనీర్ పారిశ్రామికవేత్త పేరు ఇప్పుడు మారుమోగిపోతోంది. ప్రపంచంలోని పారిశ్రామికవేత్తలందరికంటే సంపన్న పారిశ్రామికవేత్తగా నిలిచిన ఎలాన్‌మస్క్ జీవితాన్ని ఆసాంతం గమనిస్తే కష్టపడి అంచలంచెలుగా పైకివచ్చిన వ్యక్తి. ప్రస్తుతం ఆయన మొత్తం నికరఆస్తులు 290 బిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో చూసుకుంటే 24.47 లక్షలకోట్లు. ఆటోమొబైల్ కంపెనీ టెస్లా, అంతరిక్ష పరిశోధనల సంస్థ స్పేస్‌ఎక్స్‌తో పాటు ఇటీవలే కొనుగోలు చేసిన ట్విట్టర్ అదే ఎక్స్ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ ఇలా రకర కాలుగా విస్తరించుకుంటూ వెళుతున్న ఎలాన్ మస్క్ మూలాలు దక్షిణాఫ్రికాలో ఉన్నాయంటే ఎవ్వరూ నమ్మరు. కానీ అదే నిజం. దక్షిణాఫ్రికాలోని ప్రిటోరియాలో జన్మించిన మస్క్ ఇంట్లో తయారుచేసిన ఈస్టర్ చాక్లెట్ ఎగ్స్‌ను ఇంటింటికీ అమ్మేవాడు. 12 ఏళ్ల వయసులో మొదటి కంప్యూటర్‌గేమ్ వృద్ధిచేసి తన ఎదుగుదలకు పునాదులు వేసుకున్నారు. అయితే తల్లితండ్రుల విడాకులు, స్కూలులో తనపట్ల వేధింపులు, ఒక రకమైన మానసిక సమస్యతోను ఇబ్బందులు పడుతుండేవాడు. కళాశాల విద్యకోసం కెనా, అక్కడి నుంచి అమెరికాకు వెళ్లి పెన్సిల్వేనియా యూనివర్సిటీలో భౌతిక ఆర్థికశాస్త్రాలు చదువుకున్నాడు. స్టాన్‌ఫోర్డ్‌లో చదవాలనుకున్న ఇక పరిశ్రమల రంగంవైపు మళ్లి డాట్‌కామ్ బూమ్ తరుణంలో రెండు టెక్నాలజీ స్టార్టప్‌లు తెచ్చాడు. ఒకటి వెబ్‌సాఫ్ట్‌వేర్‌సంస్థ, రెండోది ఆన్‌లైన్ బ్యాంకింగ్ కంపెనీ, తర్వాత అది పేపాల్‌గా మారింది. 2002లో ఈబేకు సుమారు 12,658 కోట్లకు అమ్మేసారు. కొత్తరాకెట్ కంపెనీ స్పేస్ ఎక్స్‌తో మస్క్ దశ తిరిగింది. నాసాకు తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయం రూపొందించే లక్ష్యంతో పనిచేస్తోంది. ఇక విద్యుత్ కార్లకంపెనీ టెస్లా బోర్డుకు మస్క్ ప్రెసిడెంట్. 2022లో సోషల్ మీడియా ట్విట్టర్ తనను బ్యాన్ చేసిం దన్న కోపంతో ఏకంగా ఆ కంపెనీనే కొనేశారు.

అయితే టీమ్ వేతనాలలో భారీ కోత విధించడంతో పాటు ఉద్యోగులను కూడా పెద్దఎత్తున తొలగించారు. కంపెనీపేరు ట్విట్టర్ నుంచి ఎక్స్‌గా మారింది. ప్రీమియం చందాలను కూడా తెచ్చి వాణిజ్యీకరణ చేసారు. అయితే కంపెనీని 44 బిలియన్ డాలర్లకు కొనుగోలుచేస్తే ఇప్పుడు 19 బిలియన్ డాలర్ల విలువలకు పతనం అయింది. చాట్‌జిపిటికి పెట్టుబడులు పెట్టిన మస్క్ ఆ తర్వాత తానే సొంతంగా ఎక్స్‌ఎఐని స్థాపించి ఆ రంగంలో కూడా తిరుగులేని శక్తిగా మారేందుకు బీజం వేసాడు. డిజిటల్ కరెన్సీలను ప్రోత్సహించిన మస్క్ బోరింగ్ కంపెనీ, న్యూరా లింక్ తోసహా అనేక ఇతర చిన్న కంపెనీల్లో కూడా పెట్టుబడులు పెట్టాడు.




ఎలాన్ మస్క్

పారిశ్రామిక రంగంలో తిరుగులేని శక్తిగా మారిన ఎలాన్ మస్క్ ప్రత్యేకించి అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు ఎందుకు మద్దతు ఇచ్చారన్నదే ఇప్పటికీ అమెరికన్లలో మిలియన్ డాలర్ల ప్రశ్న. 2002లో అమెరికా పౌరసత్వం పొందిన మస్క్ చాలా కాలం రాజకీయ పార్టీ ముద్రపడకుండా జాగ్రత్తలు పడ్డారు. తాను హాఫ్ డెమొక్రాట్, హాఫ్ రిపబ్లికన్ అని రాజకీయంగా మితవాద ఇండి పెండెంట్ అంటూ తనకుతానే చెప్పుకునేవాడు. బరాక్ ఒబామా, హిల్లరీ క్లింటన్‌లకు ఓటువేసానని, జోబైడెన్‌కు అయిష్టంగానే ఓటువేయాల్సి వచ్చిందంటూ నిష్కర్షగా చెపుతుంటారు. కొన్నేళ్లుగా ఆయన డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతిస్తూ వచ్చారు. ట్రంప్ ప్రచారానికి ప్రధాన మద్దతు దారుగా ఉంటూ తానే స్వయంగా ట్రంప్‌తో పాటు ప్రచార ర్యాలీల్లో పాల్గొని ప్రసంగించారు. ప్రపంచదేశాల్లో విస్తరించిన సందర్భంగా అక్కడి ప్రభుత్వాలతో తనకు ఎదురయిన అనుభవాలతో ఇప్పుడు ఏదో ఒక పార్టీకి మద్దతివ్వడమే మేలని భావించిన మస్క్ ముందు నుంచీ డెమొక్రాట్లను వ్యతిరేకిస్తూ వచ్చారు. ట్రంప్ తరపున ప్రచారంలో కూడా అనేక వివాదాలకు కేంద్ర బిందువు అయ్యారు. అనవసర ఖర్చును తగ్గిస్తామని, బ్యూరోక్రసీని నియంత్రించాల్సిన అవసరం ఎంతో ఉందని చెపుతున్న మస్క్ ఇప్పుడు వివేక్ రామస్వామితో కలిసి ప్రత్యేక విభాగంలో పని చేస్తున్నారు. ఈ విభాగం పని అనవసర ఉద్యోగుల పేరిట వారిని క్రమబద్ధీకరించడం, అధికార యంత్రాంగం గుత్తాధిపత్యాన్ని నియంత్రించే చర్యలు పర్యవేక్షిస్తారు. ట్రంప్ తాను గెలిచిన వెంటనే మస్క్‌కు ముందు కేబినెట్‌లో స్థానం ఇవ్వాలని భావించినా అది రాజ్యాంగపరంగా వీలుకాకపోవడంతో బయటి నుంచే ప్రభుత్వం నామినేట్ చేసిన కమిటీకి ప్రతినిధిగా వ్యవహరించాలని నిర్ణయించారు. అధ్యక్ష ఎన్నికల్లో మిలియన్ డాలర్లు బహుమతి ఇస్తామని చేసిన ప్రకటనలు కూడా ట్రంప్‌కు కొంత చిక్కులు తెచ్చినా తర్వాత సర్దుబాటు జరిగింది. ట్రంప్‌కు మద్దతుగా ఆయన రాజకీయ విరాళాలు భారీ మొత్తంలో సేకరించారు. ట్రంప్‌కు తాను మద్దతిస్తున్నట్లు తన ఎక్స్‌వేదికగా పదేపదే ప్రకటించారు. ఒకప్పుడు ట్రంప్‌ను బ్యాన్ చేసిన సంస్థ మళ్లీ ఆయన ఖాతాను ప్రారంభించేటట్లు చేసారు. జోబైడెన్ అనుసరించిన ఇమ్మిగ్రేషన్ విధానం వ్యతిరేకిస్తూ వచ్చిన మస్క్ గన్‌కంట్రోల్ వ్యవస్థను కూడా విమర్శించారు. స్వీయ రక్షణకు ఆయుధం అవసరమని వాదిం చారు. బైడెన్ పారిశ్రామిక విధానాలు, ప్రపంచ దేశాలతో సంబంధాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చిన మస్క్ స్వతహాగానే బిజినెస్ పొలిటీ షియన్ అయిన ట్రంప్‌కు చేరువయ్యాడు. ఇప్పుడు తన పారిశ్రామిక విస్తరణకు రాజకీయ మద్దతుకూడా ఎంతో అవసరం అని చాలా లేటుగా గుర్తించిన మస్క్ ఇప్పుడు ట్రంప్‌కు మద్దతు ఇవ్వడం ద్వారా ఆ రంగంలో కూడా కాలుపెట్టినట్లు నిరూపించుకున్నారనే చెప్పాలి. ●

# రహదారుల నిర్మాణంలో టాప్‌గేర్‌లో భారత్

**యేచన్ చంద్ర శేఖర్**

ఇటీవలి సంవత్సరాలలో భారతదేశం తన రహదారుల పరిధిని విస్తరించడంలో అసాధారణమైన పురోగతి సాధించింది. 63,71,847 కిలోమీటర్ల రహదారులతో చైనాను తోసిరాజని అమెరికా తర్వాత ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద రోడ్డు నెట్‌వర్క్ గల దేశంగా అవతరించింది. దీర్ఘకాలికంగా ప్రతిష్టాత్మకమైన లక్ష్యాలను నిర్దేశించుకోవడం ద్వారా దేశం మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వం తన నిబద్ధతను ప్రదర్శిస్తోంది. ముంబై,పూణే ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభించడం, ఎక్స్‌ప్రెస్‌వేలు ఇతర రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషిచేయడంతో మీడియా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని తరచుగా ఎక్స్‌ప్రెస్‌వే మ్యాన్ ఆఫ్ ఇండియా"గా పిలుస్తుంటుంది. 29మే 2014లో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆయన నిరంతరాయంగా రవాణా రహదార్లశాఖలను నిర్వహిస్తున్నారు. వాస్తవానికి ప్రధాని తన మొదటి మంత్రివర్గ ఏర్పాటు సందర్భంగా పోర్ట్‌ఫోలియోను ఎంచుకోవలసిందిగా గడ్కరీకి సూచించగా ఆయన రక్షణ, హోం,ఆర్థిక శాఖలు పొందే అవకాశం ఉన్నప్పటికీ, రవాణా,రహదారుల మంత్రిత్వ శాఖను చేపట్టేందుకే మొగ్గుచూపారు. గడ్కరీ తనపదవీ కాలంలో సాధించిన విజయాలను పంచుకుంటూ, గత తొమ్మిదేళ్లలో హైవేలను మెరుగుపరచడం, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలను తయారు చేయడంపై భారతదేశం దృష్టి సారించిందని చెప్పారు. దేశంలోని మౌలిక సదుపాయాలను మరో స్థాయికి తీసుకెళ్లేందుకు తాను అన్నివిధాలా ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు.64.5శాతం సరుకు రవాణా మొత్తం ప్రయాణీకుల ట్రాఫిక్‌లో 90శాతం భారతీయ రహదార్ల ద్వారానే జరుగుతోంది. నగరాలు, పట్టణాలు,గ్రామాల మధ్య సౌకర్యాలు మెరుగుపడటంతో కొన్నేళ్లుగా రోడ్డు రవాణా క్రమంగా పెరిగింది. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుండి 2015 వరకు దేశంలో కేవలం 54 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించబడగా, గత తొమ్మిదేళ్లలో దాదాపు 10 లక్షల కిలోమీటర్ల రహదార్ల నిర్మాణంతో భారతదేశం ప్రపంచంలోనే రెండవ స్థానానికి ఎగబాకింది. రహదార్ల విస్తరణతో,గత తొమ్మిదేళ్లలో టోల్ వసూళ్ల రూ. 4,770 కోట్ల నుంచి రూ.41,352కు చేరింది. రాబోయే సంవత్సరాల్లో కేంద్రప్రభుత్వం రూ.71.30 లక్షల కోట్ల బడ్జెట్ వసూళ్లను లక్ష్యంగా నిర్దేశించుకుంది. 6.60 మిలియన్ కిలోమీటర్ల విస్తీర్ణంతో ప్రపంచంలోనే అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్‌తో అమెరికా అగ్రగామిగా ఉండగా తరువాతి స్థానాల్లో భారతదేశం,చైనా ఉన్నాయి. ప్రముఖ నెట్‌వర్క్‌లలో భారతదేశం గోల్డెన్ క్వాడ్రిలేటరల్, చైనా నేషనల్ ట్రంక్ హైవే సిస్టమ్ రష్యా ట్రాన్స్ సైబీరియన్ హైవే ఉన్నాయి. 2024నాటికి అమెరికా 65,86,610,భారత్63,71,847, చైనా 52,00,000, బ్రెజిల్ 20,00,000, రష్యా 12,83,387, జపాన్ 12,18,772, ఫ్రాన్స్ 10,90, 059, కెనడా 10,42,300, ఆస్ట్రేలియా 873,573 జర్మనీ 8,30,000 కిమీ రోడ్డు నెట్‌వర్క్‌తో పొడవైన రహదారులు గల దేశాల జాబితాలో ముందున్నాయి. సకాలంలో నిర్వహణతో పాటు బడ్జెట్ కేటాయింపులో పెరుగుదల కారణంగా దేశంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ గణనీయంగా విస్తరించింది. మార్చి, 2014లో సుమారు 91,287 కి.మీ నుండి జూలై 25, 2024 నాటికి దాదాపు 1,46,126 కి.మీ.లకు పెరిగింది. ఆశ్చర్యమేమిటంటే, భారతదేశం జూన్ 2022లో కేవలం 105 గంటల 33నిమిషాల వ్యవధిలో 75కిలోమీటర్ల బిటుమినస్ కాంక్రీట్ రోడ్డును నిర్మించి 2023లో గిన్నిస్ ప్రపంచ రికార్డును సృష్టించింది. ఒక్క 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే, భారతదేశం 12,349 కి.మీ జాతీయ రహదారులను నిర్మించింది. ఇది గత సంవత్సరంకంటే 20శాతం ఎక్కువ. మౌలిక సదుపాయాలు, ప్రత్యేకించి రహదార్లు సరుకు రవాణాకు పెద్దపీట వేస్తూ కేంద్రప్రభుత్వ రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 1.68 లక్షల కోట్ల వార్షిక బడ్జెట్ కేటాయించింది. రహదారి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే క్రమంలో ప్రభుత్వం "పర్వతమాల పరియోజన" అని కూడా పిలువబడే నేషనల్



రోప్‌వేస్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ చేపట్టడంతో పాటు, భారతమాల పరియోజన కార్యక్రమంలో భాగంగా 35 మల్టీమోడల్ లాజిస్టిక్స్‌పార్కులను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. భారతదేశానికి తలమానికమైన బంగారు చతుర్భుజం వంటి ప్రధాన ప్రాజెక్టులు గ్రామీణ, పట్టణ ప్రాంతాలను సమర్థవంతంగా అనుసంధానించడం ద్వారా దేశం అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థకు మద్దతునిస్తున్నాయి. నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా రూ. 1,000 కోట్ల అంచనా వ్యయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఐదు రాష్ట్రాలు హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్,గుజరాత్ మహారాష్ట్ర గుండా దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబైలను అనుసంధానిస్తూ చేపట్టిన ఢిల్లీ ముంబై ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం అక్టోబర్ 2025 నాటికి పూర్తికానుంది. పూర్తయిన తర్వాత ఇది దేశంలోనే అతిపొడవైన ఎక్స్‌ప్రెస్‌వే అవుతుంది. ఉత్తరాన శ్రీనగర్ నుండి దక్షిణాన కన్యాకుమారి వరకు 4,112 కిలోమీటర్లకు విస్తరించిన నేషనల్ హైవే 44 భారతదేశంలోని అతి పొడవైన రహదారి. ఇది జమ్మూకాశ్మీర్, పంజాబ్, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడు, హర్యానా,ఉత్తరప్రదేశ్, ఢిల్లీ మధ్యప్రదేశ్‌తో సహా 11రాష్ట్రాలు దాదాపు 30 ముఖ్యమైన నగరాలను కలుపుతుంది.నేషనల్ హైవేస్ అథారిటీఆఫ్ ఇండియా నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు దేశంలోని చాలా జాతీయ రహదారుల నిర్మాణం, అభివృద్ధి నిర్వహణ బాధ్యతలు చేపడతాయి. వాహన శ్రేణి ప్రయాణించే దూరాన్నిబట్టి ఈ ఎక్స్‌ప్రెస్‌వే పై వాహనాలు టోల్ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. కార్లకు కనిష్టం రూ.90,గరిష్టం రూ.500గా ఉంటుంది. కాగా ఈ ఎక్స్‌ప్రెస్‌వే అందుబాటులోకి వస్తే ఢిల్లీ ముంబైల మధ్య ప్రయాణ సమయం 24 గంటల నుండి 12గంటలకు తగ్గుతుంది. గంటకు 120కి.మీ. గరిష్ట వేగం నిబంధన ఉండే ఈ ఎక్స్‌ప్రెస్‌వే పై ప్రతి 10కిలో మీటర్లకు కెమెరాలు ఏర్పాటుచేసి వాహనాల వేగాన్ని పర్యవేక్షించనున్నారు.ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ ఎక్స్‌ప్రెస్‌వేపై హోటల్స్, ఏటిఎంలు, ఫుడ్‌కోర్టులు,కిరాణా దుకాణాలు, పెట్రోల్ బంకులు, విద్యుత్ ఆధారిత వాహనాల కోసం ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రమాదాలు సంభవించిన సందర్భాలలో క్షతగాత్రులకు వైద్యసహాయం అందించేందుకు ట్రామా సెంటర్లతో పాటు ప్రతి వంద కిలోమీటర్లకు ఒక హెలిప్యాడ్ సదుపాయం కల్పిస్తున్నారు. శ్రీనగర్ నుండి కన్యాకుమారి 3,745 కిమీ (ఎన్ హెచ్: 44), పోరుబందర్ నుండి అసోంలోని సిల్చార్ 3,507 కిమీ (ఎన్ హెచ్ 27), ఢిల్లీ నుండి చెన్నై 2,807కిమీ, పంజాబ్ లోని సంగ్రూర్ నుండి కర్ణాటక లోని అంకోలా 2,317 కిమీ ((ఎన్ హెచ్ 52), ఉత్తరాఖండ్‌లోని సితార్గంజ్ నుండి ఆంధ్రప్రదేశ్ లోని ఇబ్రహీంపట్నం 2,040 కిమీ ((ఎన్ హెచ్ 30), మేఘాలయలోని జోరాబాట్ నుండి మిజోరంలోని సెల్లింగ్ 1,873 కిమీ (ఎన్ హెచ్6), గుజరాత్‌లోని హజీరా నుండి ఒడిశాలోని పారాదీప్ పోర్ట్ 1,781కిమీ (ఎన్‌హెచ్ 53), పశ్చిమ బెంగాల్‌లోని తూర్పు తీరం నుండి చెన్నై 1,711 కిమీ (ఎన్‌హెచ్ 16) పన్వేల్ నుండి కన్యాకుమారి 1,622 కిమీ (ఎన్‌హెచ్ 66) లు మన దేశంలోని పది పొడవైన జాతీయ రహదారులు. కాగా గోల్డెన్ క్వాడ్రిలేటరల్ భారతదేశంలోని నాలుగు కీలక మెట్రోనగరాలైన ఢిల్లీ (ఉత్తరం), కోల్‌కతా (తూర్పు), ముంబై (పశ్చిమ) చెన్నై (దక్షిణ) ప్రాంతాలలోని ప్రధాన పారిశ్రామిక, వ్యవసాయ సాంస్కృతిక కేంద్రాలను అనుసంధానించే ఒక ప్రధాన జాతీయ రహదారి నెట్‌వర్క్. భారతదేశంలో 1,01,011 కిలోమీటర్ల పొడవుతో 200 కంటే ఎక్కువ జాతీయ రహదారులు 1,31,899 కిలోమీటర్ల రాష్ట్ర రహదారులు ఉన్నాయి. జాతీయ రహదారులు సాధారణంగా రెండు అంకెల సంఖ్యలను కలిగి ఉంటాయి. అయితే, మూడుఅంకెల సంఖ్యగల హైవేలు ప్రధాన రహదారుల శాఖలు. భారతదేశంలోని మొత్తం రహదారులలో జాతీయ రహదారులు కేవలం1.8శాతం మాత్రమే అయిన ప్పటికీ, అవి దేశంలోని రహదారి ట్రాఫిక్‌లో 40 శాతం భారాన్ని నిర్వహించడం గమనార్హం. భారతదేశ ఆర్థిక వ్యవస్థ లో ఎన్‌హెచ్ 44కీలకపాత్ర పోషిస్తుంది. సెప్టెంబర్ 2024 నాటికి దేశవ్యాప్తంగా 44 ఎక్స్‌ప్రెస్‌వేలు ఉండగా దేశంలోనే అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో 13 ఎక్స్‌ప్రెస్‌వేలున్నాయి. ●

# విజయవాడ వార్త

## మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**కంచికచర్ల నవంబర్ 30 ప్రభాతవార్త:** కంచికచర్ల పట్టణంలోని మహర్షి ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులకు కంచికచర్ల ఎక్సైజ్ సీఐ మేడం మాదకద్రవ్యాలు మరియు మత్తు పదార్థాల వలన కలిగే నష్టాల గురించి అవగాహన సదస్సును ఏర్పాటు చేసి పిల్లలకి మాదక ద్రవ్యాల వినియోగం మరియు మత్తు పదార్థాల వినియోగం వలన వాటిని నష్టాల గురించి అవహాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఎక్సైజ్ సీఐ షేక్ అఫ్షపునిసా మేడం మరియు ఎక్సైజ్ ఎస్సై షేక్ గాలిట్ మరియు కళాశాల చైర్మన్ షేక్ ఖాసిం పాల్గొన్నారు.

## క్రీడలు వలన క్రమశిక్షణ వస్తుంది : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,నవంబరు 30,ప్రభాతవార్త:** క్రీడలు ఆడటం వలన క్రమశిక్షణ అలవడుతుందని విజయవాడ సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్,గేమ్స్ మీట్ -2024 ముగింపు కార్యక్రమం సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విచ్చేయగా పోలీస్ కమీషనరేట్ తరపున సిపి రాజశేఖరబాబు,పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా సాదర స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం క్రీడల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది,అధికారుల నుండి జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించి గెలుపొందిన విజేతలను అభినందించారు.అనంతరం సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్,గేమ్స్ మీట్-2024లో పాల్గొన్న పోలీసు అధికారులు సిబ్బంది,రిఫరీలు, కోచ్‌లకు,పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ మీట్‌లో క్రియాశీలక పాత్ర పోషించిన సిఎఆర్ ఏడిసిపి డి.ప్రసాదరావు,వారి సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడు వారి కుటుంబాలు కూడ సంతోషంగా ఉంటాయని మనసు సక్రమంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చున్నారు. పోలీస్ వెల్ఫేర్‌పై దృష్టి సారించి త్వరలో మెరుగైన సంక్షేమాలు అందించే విధంగా తగిన



ప్రణాళికలు వేసుకొని సిబ్బందికి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌గా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని,ఇంత బిజీ సమయంలో కూడ పోలీస్ యాన్యువల్ మీట్ నిర్వహించడం చాలా సంతోషమని, ఈ స్ఫూర్తితో రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో కూడ ఇటువంటి మీట్‌ను నిర్వహించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ లక్ష్మీశా,సిపి రాజశేఖరబాబులు ఇద్దరు తమ చేతుల మీదుగా పతకాలు,మెడల్స్‌ను పంపిణీ చేసి ప్రశంసాపత్రాలను అందించారు.కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బందిని ఏడు జోన్లుగా విభజించారు.1.క్రైం అండ్ సిఎస్‌బి జోన్,2.ఈస్ట్ జోన్,3.ట్రాఫిక్ జోన్,4.వెస్ట్ జోన్,5.సిఏఆర్,సిఎస్‌డబ్ల్యూ జోన్ 6.రూరల్ జోన్ 7.సిపిఓ స్టాఫ్‌గా ఏర్పడి క్రీడల్లో పాల్గొన్నారు.కబడ్డీ,వాలీబాల్,బగఫ్ వార్, హ్యాండ్‌బాల్, బాస్కెట్ బాల్,త్రోబాల్,షటిల్ బ్యాట్మింటన్, రన్నింగ్-100మీలు, 200 మీ.లు,400 మీటర్లు,800 మీటర్లు, 1500 మీటర్లు తదితర విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా పోలీస్ మీట్‌లో పోలీస్ వారితో సమానంగా సచివాలయ మహిళా పోలీసులు కూడ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా విభాగంలో కబడ్డీ,త్రోబాల్‌లలో ఈస్ట్ జోన్ బృందం టగ్ ఆఫ్ వార్,త్రో బాల్,బాస్కెట్ బాల్,వాలీబాల్ ఆటల్లో క్రైం,సిఎస్‌బి విభాగం వారు,సిఎఆర్ రెండు బృందాల వారిని విన్నర్లుగా ప్రకటించారు. ఓవరాల్ ఛాంపియన్ సిఏఆర్ జోన్ కైవసం చేసుకోగా,పురుషుల బెస్ట్ అథ్లెటిక్ ఏఆర్‌పిసిలు బి.ప్రదీప్‌కుమార్, ఎన్.విజయేంద్ర,మహిళల బెస్ట్ అథ్లెటిక్‌లు మహిళా హెస్‌సి ఆర్.సుజాత,పిసిడి కృష్ణవేణిలు నిల్చారు. వీరందరిని జిల్లా కలెక్టర్,సిపి,ఇతర పోలీసు అధికారులు అభినందించారు. కార్యక్రమంలో డిసిపిలు గౌతమీ షాలి,తిరుమలేశ్వరరెడ్డి, కృష్ణమూర్తి,ఎస్‌విడి ప్రసాద్,జి.ఆనందబాబు, ఏడిసిపిలు,ఏసిపిలు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 93 శాతం పింఛన్లు పంపిణీ చేశాం -కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 30,ప్రభాతవార్త:** శనివారం దాదాపు 93 శాతం వరకు పెన్షన్లను పంపిణీ చేశామని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. శనివారం తన పర్యటనలో



భాగంగా 21వ డివిజన్ కృష్ణలంక ప్రాంతంలో ఆయన పర్యటించి,పెన్షనుదారులకు తన చేతుల మీదుగా స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో స్వయంగా మాట్లాడి ప్రతి నెల పెన్షన్ వస్తుందా లేదా? ఎంత పెన్షన్ వస్తుంది? ఇతర సమస్యలేమైనా ఉన్నాయా అని మాట్లాడి తెలుసుకున్నారు. ప్రతి నెల సమయానికి పెన్షన్ సిబ్బంది అందిస్తున్నారని, ఎటువంటి సమస్యలు లేవని ప్రజలు తెలపగా ఆయన సంతృప్తి చెందారు. మధ్యాహ్నం 3 గంటల వరకు సర్కిల్-1 పరిధిలో 20,744 పెన్షన్‌లకు గాను 19,326,సర్కిల్-2 పరిధిలో 25,906 పెన్షన్లకు గాను 23,877,సర్కిల్-3 పరిధిలో 20,721కి గాను 19,089 పెన్షన్లను పంపిణీ చేశారని, మూడు సర్కిళ్ళ పరిధిలో మొత్తం 67,371 పెన్షన్లకు గాను 62,292 పెన్షన్లను పంపిణీ చేశారని పేర్కొన్నారు. ఆయనతో పాటు పిఓ(యూసిడి) నారాయణ,జోనల్ కమీషనర్ ప్రభుదాస్,సిఓ జగదీశ్వరి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారం చిన్నదైనా,పెద్దదైనా ట్రేడ్ లైసెన్సు ఉండాల్సిందే : కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 30,ప్రభాతవార్త:** వ్యాపారం చిన్నదైనా,పెద్దదైనా వ్యాపారం చేసే ప్రతి వ్యక్తికి ట్రేడ్ లైసెన్స్ ఖచ్చితంగా ఉండాలని, లేకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. శనివారం ఆయన కృష్ణలంక జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న సర్వీస్ రోడ్డులో పర్యటించి ఆ ప్రాంతంలో ఉన్న షాపులకు ట్రేడ్ లైసెన్స్ ఉందా లేదా అని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.

## ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం : కోగంటి బాబు

**కంచికచర్ల నవంబర్ 30 ప్రభాతవార్త:** వివిధ రూపాలలో పెన్షన్ తీసుకునే లబ్దిదారులకు ఎన్టీఆర్ పెన్షన్స్ పెద్ద ఎత్తున భరోసా కల్పిస్తుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పేర్కొన్నారు. కంచిచర్ల పట్టణ పరిధిలోగల ఒకటో వార్డు నందు వివిధరకాల పింఛన్‌దారులకు వారి పింఛన్ ను టిడిపి మండల పార్టీ అద్యక్షుడు కోగంటి బాబు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం ఆయా లబ్దిదారులకు ఆయన చేతులతో శనివారం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా కోగంటి బాబు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి గెలిస్తే ఫస్ట్ తారీకునే తలుపు తట్టి పింఛను అందజేస్తానని ఆ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో వాగ్దానం చేయడం జరిగిందని దాని ప్రకారం ఒకటవ తేదీ తెల్లవారుజామునే తలుపు తట్టి వృద్ధులకు వితంతువలకు వికలాంగులకు ఒంటరి మహిళల వారి వారి ఇళ్ల వద్దకువెళ్లి మరితలుపు తట్టి పింఛను ప్రత్యేకంగా అందజేయడం జరుగుతుందన్నారు. పింఛన్లు తీసుకున్న ప్రతి ఒక్కరు పింఛన్ లను సద్వినియోగపర్చు కోవాలని కోగంటి సూచించారు. ఇది ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న ప్రభుత్వం అని కోగంటి అన్నారు. ఒకటో తేదీ రాకుండానే ఒకరోజు ముందుగా పింఛన్లను అందజేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు పలువురు పింఛనదారులకు హర్షం తెలియజేస్తూ కృతజ్ఞతలు కూడా తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకటరావు బూత్ కన్వీనర్ పఠాన్ బాజీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## జగ్గయ్యపేటలో మునిసిపల్ కౌన్సిల్ సమావేశం



**జగ్గయ్యపేట, నవంబర్ 30, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట మున్సిపాల్టీలో అవినీతి జరుగు తుందని, నామినేషన్ పనుల్లో అవకతవకలు కన్పిస్తున్నాయని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. శనివారం జరిగిన జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. జనసేన నేత, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వైఎస్ఆర్‌సిపి వైస్‌చైర్‌పర్సన్ హఫీజున్నీసా, అదేపార్టీ కౌన్సిలర్ వట్టెం మనోహర్ పాలకపక్షంపై విమర్శనాస్త్రాలు సంధించారు. జెసిబిలకు చెల్లించిన బిల్లులను గమనిస్తే వాటితో రెండు కొత్త జెసిబిలు కొనుగోలు చేయవచ్చునని, దాదాపు రెండు కోట్ల రూపాయల పనులు జరిగినట్లు బిల్లులు చెల్లించారని, వాస్తవంగా జరిగిన పనులేవి అంతగా లేవని వైస్‌చైర్మన్ ప్రభాకర్ ఆరోపించారు. దీంతో జెసిబిల పేరుతో వచ్చే బిల్లులను చెల్లించకుండా నిలిపివేయాలని చైర్మన్ రాఘవేంద్ర కమిషనర్ రామ్మోహన్‌ను సభలో ఆదేశించారు. మరో వైస్‌చైర్మన్ హఫీజున్నీసా మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, నిధులను కాం ట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. టెండర్ పిలవాల్సిన పనులను కూడా పిలవకుండా ఐదు లక్షల లోపు గల పనులను నిబంధనల సాకుతో నామినేషన్ పద్ధతిపై ర్యాటిఫికేషన్ చేయించు కోవటం సరి కాదన్నారు. ఇందుకు చైర్మన్ రాఘవేంద్ర కూడా నిజమేనంటూ తన సమ్మతి తెలిపారు. నామినేషన్ పద్ధతిపై జరిగే పనులను అత్యవసరంగా ఉన్న వాటికి తప్ప మిగిలిన పనులకు ఉపయోగించవద్దని ఆయన సూచిం చారు. కౌన్సిలర్ వట్టెం మనోహర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిపాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఇంజనీరింగ్ అధికారులు కౌన్సిలర్లను గౌరవించకుండా ఇష్టానుసారంగా ప్రవర్తించటం సమంజసం కాదని పద్దతి మార్చుకోకుంటే నెల రోజుల్లో కౌన్సిల్ తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ కార్మికుల జీతాలు చెల్లించాలని, హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్ పంప్ హౌస్ వద్ద పేరుకుపోయిన బురద, పూడికలను తొలగించి మంచినీరు పంపిణీ చేయాలని, పెండింగ్‌లోవున్న కృష్ణాజలాల ప్రాజెక్టు పనులను కోయ కన్‌స్ట్రక్షన్ వారితో వారి గడువు ముగిసేలోపు పూర్తిచేయించాలని, టిట్కో ఇండ్లవద్ద నిల్వచేసిన ఇసుకను చోరీచేసిన సంఘటనలపై ఏమి చర్యలు తీసుకున్నారంటూ పలు సమస్యలపై మనోహర్ ప్రశ్నల వర్షం కురిపించారు. కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు మాట్లాడుతూ వీధిలైట్ల నిర్వహణ, రోడ్లు-డ్రైన్ల ఏర్పాటులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారన్నారు. 25వ వార్డులో పంపులు రావటంలేదని కౌన్సిలర్ శాంతకుమారి ఆరోపిం చారు. కోదాడ రోడ్‌లో ఆక్రమణలు పెరిగిపో యాయని కౌన్సిలర్ రోశయ్య ఆరోపించగా, అయ్యప్పనగర్‌లో యర్రకాల్వ ఆక్రమణలతో పారిశుద్ధ్య సమస్యలు పెరిగిపోయాయని కౌన్సిలర్ కంచేటి గీతారాణి ధ్వజమెత్తారు. తన వార్డులో వీధిదీపాల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, తాగునీటి సమస్యలు, బూస్టర్ ఏర్పాటు లేక చాలా కాలమయ్యిందని కౌన్సిలర్ అలేఖ్య విచారం వ్యక్తంచేశారు. కుక్కల సమస్యలపై కౌన్సిలర్ పాకాలపాటి సుందరమ్మ, డంపింగ్ యార్డు సమస్యపై కౌన్సిలర్ వెంకట్ ప్రశ్నించారు.

## శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుల విహారయాత్ర



**తిరువూరు, నవంబరు 30, ప్రభాతవార్త :** ఉల్లాసకరమైన విశ్రాంతత మరియు ఆనందానికి శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుల విజ్ఞాన విహారయాత్ర కార్యక్రమం నిర్వహిం చారు. తమ సిబ్బందిని ఆనందంగా ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా సృజనాత్మక కళలు మరియు సంస్కృతులు గురించి అవగాహన కల్పించే ఉద్దేశం మాత్రమే కాకుండా నిజ జీవిత విద్యను ఎలా పొందవచ్చు అనే ఆదర్శమైన ఉద్దేశ్యముతో స్థానిక శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం తమతో పాటు కళాశాల సిబ్బందిని 'అరకు మరియు విశాఖపట్నం ప్రాంతాల్లో విహార యాత్రకు తీసుకువెళ్లారు. అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తమ హర్షం వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ ఠాణాలో సిబ్బంది కొరత



**ఎ కొండూరు, నవంబరు 30, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఎ కొండూరు మండల పోలీస్ ఠాణాలో సిబ్బంది కొరతవల్ల మండల ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ స్టేషన్‌లో ఇద్దరు ఎఎసై పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 4 హెడ్ కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్న అరకొర సిబ్బందిలో తిరువూరు కోర్టుకు కానిస్టేబుల్స్ విధులు నిర్వహిస్తున్నారు. ఈ పోలీస్ ఠాణాలో సిబ్బంది కొరత వల్ల జాతీయ రహదారి (30)పై కంభంపాడు, చీమలపాడు ప్రధాన సెంటర్‌లో ట్రాఫిక్ కానిస్టేబుల్స్ రాత్రి గస్తీ లేక పోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవ తున్నారు. ఇకనైనా ఈ పోలీస్‌స్టేషన్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీచేసి గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మద్యం బెల్టు షాపులను కాపుసారాను నిరోధించి ధన మాన ప్రాణాలను కాపాడాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం వేగవంతం

**వీరులపాడు నవంబర్ 30 ప్రభాతవార్త:** గత ఐదు సంవత్సరాలలో కుంటుపడిన గ్రామీణ అభివృద్ధి



కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పరుగులు పెడుతుందని ఎన్డీఏ కూటమినేతలు పేర్కొన్నారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసింది. దీనిలో భాగంగా మండల కేంద్రం జుజ్జూరులో వివిధ వార్డులలో సిసి రోడ్ల నిర్మాణానికి శనివారం కూటమినేతలు శ్రీకారం చుట్టారు. సాధ్యమైనంత తొందరగా సిసి రోడ్ల నిర్మాణం అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అనేక ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు కొండ్రగుంట శ్రీనివాసరావు కాపా రాంబాబు, పసుపులేటి వర కుమార్ కొమ్మూరి శేషు, కణితి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కంభంపాడు-2 సచివాలయంలో గ్రామకార్యదర్శిని నియమించాలి





**ఎ కొండూరు, నవంబరు 30, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం కంభంపాడు-2 గ్రామ సచివాలయంలో కార్యదర్శి లేక ప్రజలు రైతులు విద్యార్థులు వివిధ రకాల పెన్షన్ దారులు వివిధ రకాల పెన్షన్‌దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సచివాలయంలో పనిచేసే కార్యదర్శి మెటర్నిటీ లీవ్‌పై వెళ్లడంతో వేరే కార్యదర్శిని నియమించకపోవడం శోచనీయం. ఈ మండలంలో 14 గ్రామ సచివాలయాలు ఉండగా ఆయా సచివాలయాల్లో సరిపడ ఉద్యోగులు లేకపోవడం ఉన్న ఉద్యోగులు స్థానికంగా నివాసం ఉండకుండా స్థానికంగా నివాసం ఉండకుండా దూరప్రాంతాల నుండి విధులకు రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇకననా ఈ మండలంలో గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి పనిచేసే ఉద్యోగులు స్థానికంగా తీసుకుని తమ ఇబ్బందులను అసౌకర్యాన్ని తొలగించి ఆదుకోవాలని మండల ప్రాంత ప్రజలు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా న్యాయవాదుల కార్తీక వనసమారాధన

**జగ్గయ్యపేట, నవంబర్ 30, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం షేర్‌మహ్మద్‌పేట సమీపంలోని హనుమంతు రత్నకుమారి మామిడితోటలో శనివారం



వనసమారాధన కార్యక్రమంలో ఉల్లాసంగా, ఉత్సాహభరితంగా కొనసాగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి కె శ్రావణి, ఏడిఎం శోభారాణి ముఖ్యఅతిథులుగా పాల్గొని తొలుత ఉసిరి చెట్టుకు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం న్యాయవాదులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## బిజినెస్ ఎక్స్‌పో ప్రారంభం



**విజయవాడ, నవంబర్ 30, ప్రభాత'వార్త' :** విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిజినెస్ ఎక్స్‌పో శనివారం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో జ్యోతిగ్రానైట్ మేనేజింగ్ డైరెక్టర్, చాంబర్ ఆఫ్ కామర్స్ జోనల్ చైర్మన్ శిద్దా సుధీర్ కుమార్, ఏపి ఇండస్ట్రీ కమీషనర్ యువరాజ్, ఏపిఐఐసి వైస్ చైర్మన్, ఎండి అభిషిక్త్ కిషోర్, కుమార్‌పంప్స్ ఇండస్ట్రీ ఎండి కొత్త సుబ్రహ్మణ్యం సిడ్బి జిఎం చంద్రమౌళి, చాంపియన్ ఇన్ఫ్రాటెక్ చైర్మన్ సూరపనేని సుధాకరరావు, బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజి ఎండి శేషసాయి, ఏపిఎంఎస్ఎంఇ చైర్మన్ బాయన సత్యనారాయణ, కిర్బ్ బిల్డింగ్ సిస్టం జిఎం డివిఎల్ నరసింహం, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు, జనరల్ సెక్రటరి బి రాజశేఖర్, ట్రెజరర్ ఎస్ అక్కయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగికి ఆసుపత్రిలో పింఛన్ అందచేసిన అంగన్‌వాడీ కార్యకర్త



**ఎ కొండూరు, నవంబరు 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఒకటో తారీకు ఆదివారం శెలవు రోజు కావడంతో నవంబర్ 30వ తేదీనే లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయా ప్రభుత్వ శాఖల ఉద్యోగులు శనివారం తెల్లవారు జామునుండే పెన్షన్ నగదు పంపిణీ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో పోతురాజు వీరయ్య అనే లబ్దిదారుడు డిజేబులిటీ పెన్షన్ పొందుతున్నారు. ఈ పెన్షన్ లబ్దిదారుడు ప్రస్తుతం విజయవాడలో సిటీ న్యూరో సెంటర్‌లో కాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందు తున్నారు. ఈ పేషెంట్ ఆర్థిక పరిస్థితులు బాగా లేక ఆసుపత్రిలో ఖర్చులకు కూడా లేవని బాధపడు తున్న వైనాన్ని అంగన్‌వాడీ కార్యకర్త కాకర్ల సుజాత రామచంద్రాపురం నుండి 60 కి.మీ దూరంలో ఉన్న విజయవాడ ఆసుపత్రికి తుఫాన్ ప్రభావంతో మంచు తీవ్రంగా ఉన్న కార్యకర్త సుజాత అనేక వ్యయ ప్రయాసలోర్చి తెల్లవారు జామున తన స్వంత డబ్బులతో చార్జీలు భరించి ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ నగదు పంపిణీ చేయడంతో మానవతా విలువలకు ఉదార స్వభావానికి పేషెంట్ (లబ్దిదారుడి) బంధువులు గ్రామస్తులు కాకర్ల సుజాత సేవా భావాన్ని ప్రశంసించారు.

## అమేజాన్ బ్లాక్‌ఫ్రైడే సేల్ ప్రారంభం

**అమరావతి, నవంబర్ 30, ప్రభాత'వార్త' :** ప్రముఖ ఇకామర్స్ దిగ్గజం అమేజాన్ బ్లాక్‌ఫ్రైడే సేల్‌ను ప్రారంభించిందని సంస్థ ప్రతినిథులు తెలిపారు. అమేరికాలో షాపింగ్ సీజన్ ప్రారంభానికి సూచికగా ఏటా నిర్వహించే బ్లాక్‌ఫ్రైడేను శుక్రవారం ప్రారంభించామని, స్మార్ట్‌ఫోన్లు, టివిలు, ఇతర గృహోపకరణాలు, ఫ్యాషన్ ఉత్పత్తులపై ఆఫర్లందించే ఈ సేల్ నవంబర్ 29 నుండి డిసెంబర్ 2 వరకు నాలుగురోజులుంటుందన్నారు.

## అమేజాన్‌లో జయశ్రీరాజగోపాలన్ సుస్థిర ప్రయాణం

**విజయవాడ, నవంబర్ 30, ప్రభాత'వార్త' :** అమేజాన్ ప్రైమ్ వీడియో, స్టూడియోస్ కోర్‌టెక్‌లో సీనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపెమెంట్ మేనేజర్ జయశ్రీ రాజగోపాలన్ సుస్థిరంగా వున్నారని అమేజాన్ ప్రతినిథులు ప్రకటించారు. తమిళనాడులోని తిరుచ్చికి చెందిన జయశ్రీ పుట్టుకతో వచ్చిన స్టార్‌గార్డ్ వ్యాధితోనే ట్రిచి ఎన్ఐటి నుండి బిటెక్ పూర్తిచేసి, శాన్‌జోస్‌లోని కాలిఫోర్నియా స్టేట్ యూనివర్శిటీలో ఎంఎస్ పూర్తిచేసి తన 16ఏళ్ళ నైపుణ్యంతో 2016లో అమేజాన్‌లో సాఫ్ట్‌వేర్ డెవలెప్‌మెంట్ మేనేజర్‌గా కొత్తశిఖరాలందుకున్నారన్నారు. 2020లో దృష్టిలోప సమస్యలు వచ్చాయన్నారు. ఆరువారాల విరామం అనంతరం తిరిగి స్థిరమైన, తిరుగులేని మద్దతు అమేజాన్ ఉద్యోగులందించారని, ఉద్యోగులకోసం అమేజాన్ ఇండియా పర్సన్స్ విత్ డిజేబిలిటీస్ అనుబంధ సమూహంలో క్రియాశీల సభ్యులుగా జయశ్రీ పనిచేస్తున్నారన్నారు.

## డిసెంబర్ 5 వరకు అమేజాన్ శీతాకాలం షాపింగ్

**అమరావతి, నవంబర్ 30, ప్రభాత'వార్త' :** అమేజాన్.ఇన్ హోం షాపింగ్ స్ప్రీతో శీతాకాలం సీజన్ కోసం మీ ఇంటిని తయారు చేయండి అని అమేజాన్.ఇన్ ప్రతినిథులు తెలిపారు. హోం, కిచెన్, అవుట్‌డోర్స్ లో విస్తృత శ్రేణి ఉత్పత్తులను అతి తక్కువ ధరకు అందిస్తున్నామన్నారు. ఫిలిప్స్ హావెల్స్, బెర్జ్నర్, లైఫ్‌లాంగ్, హిట్, అగారో మరెన్నో ప్రముఖ బ్రాండ్స్ నుండి డిసెంబర్ 1 నుండి 5 వరకు బెస్ట్‌సెల్లర్స్‌పైన ఉత్తేజభరిత డీల్స్‌ను ఆనందించాలన్నారు. హెచ్‌డిఎఫ్‌సి, వన్‌కార్డ్, ఎక్సిస్ బ్యాంక్ ఇఎంఐ కార్డ్స్‌పై 10శాతం తక్షణ డిస్కౌంట్ అందిస్తామన్నారు.

## కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ 14వ వార్షిక స్నాతకోత్సవం

**గుంటూరు కలెక్టరేట్,నవంబర్ 30,ప్రభాతవార్త :** శనివారం తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కె.ఎల్.డీమ్డ్ యూనివర్సిటీ 14వ వార్షిక స్నాతకోత్సవంలో పాల్గొనడానికి విచ్చేసిన భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దంపతులకు,ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ లకు కె.ఎల్.డీమ్డ్ యూనివర్సిటీ వద్ద జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్,తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ్,కె.ఎల్.డీమ్డ్ యూనివర్సిటీ అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.





## 83ఏళ్ళ గర్భాశయ క్యాన్సర్ పేషంట్‌కు విజయవంతంగా చికిత్స



**విజయవాడ, నవంబర్ 30, ప్రభాత'వార్త' :** తీవ్రస్థాయి గర్భాశయ ముఖద్వార సర్విక్స్ క్యాన్సర్‌తో భాదపడుతున్న 83ఏళ్ళ అల్లాడి రత్తమ్మ అనే రోగికి కానూరులోని అమెరికన్ అంకాలజి ఇన్‌స్టిట్యూట్ లో విజయవంతంగా చికిత్స అందించారు. గత ఆరునెలలుగా తీవ్రస్థాయిలో ఇబ్బందిపడుతున్న రత్తమ్మ తమ హాస్పటల్‌కు రాగానే రాడికల్ రేడియో థెరపీ, కంకరెంట్ కీమోథెరపి, బ్రేకి థెరపితో కూడిన మల్టీ డిసిప్లినరీ విధానంతో చికిత్స అందించామని ఏఓఐ కానూరు రేడియేషన్ అంకాలజిస్ట్ డా సి సాయి స్నేహిత్ తెలిపారు. ఈ విజయం పట్ల సిటిఎస్ఐ దక్షిణాసియా సిఇఓ హరీష్‌త్రివేది, ఏఓఐ ఆంధ్రప్రదేశ్ ఆర్ సిఓఓ మహేందర్‌రెడ్డిలు హర్షం వ్యక్తంచేశారు.

# కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయడంలో ముందుంటుంది: ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి, మాజీ మంత్రి ఆలపాటి

**కారంపూడి, నవంబరు 30 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయడంలో ముందుంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రతినెలా ఒకటో తేదీన పింఛను పంపిణీ చేస్తుండగా, ఈసారి ఒకటో తేదీ ఆదివారం రావడంతో ఒక్కరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేశామన్నారు. కారంపూడి పట్టణంలోని అంకాలమ్మ గుడిబజార్లో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటితో పాటు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఒక్కరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమం



నిర్వహించిందన్నారు. ఇకపై ఏ నెలలోనైనా పింఛను తీసుకోలేకపోతే మరుసటి నెలలో మొత్తం కలిపి రెండు నెలలకు ఇస్తారన్నారు. రెండు నెలలు తీసుకోలేకపోయినా మూడో నెలలో ఒకేసారి ఇస్తామన్నారు. లక్ష మందికి పంఛన్లు ఇస్తున్న రాష్ట్రం ఏపీ మాత్రమేనన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లు నవ్యాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో పరుగులు తీయిస్తున్నారన్నారు. ఇంటింటికి వచ్చి నగదు పంపిణీ చేయడంపై లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్డీ కసిన్యానాయక్, పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, బొల్నేడి శ్రీను, చప్పిడి రాము, ఉన్నం లక్ష్మీనారాయణ, గోరంట్ల నాగేశ్వరరావు, సర్పంచ్ సరస్వతి బాలునాయక్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, సైదారావు, బూసా రామాంజనేయులు, గోళ్ల సురేష్ యాదవ్, ఎస్వీఆర్ కృష్ణ, శంకర్, పూర్ణ, రాఘవ, జానీబాషా, షేక్ నన్నేసా, షేక్ మోదిన్‌సా, తుపాకుల రత్తయ్య, బొల్నేడి హరికృష్ణ, కిలారి పవన్, అన్ని శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అప్ సైక్లింగ్‌తో ఆర్థిక వ్యవస్థకు ఊతం

-ప్రొఫెసర్ సూర్యసారథి బోస్


**పొన్నూరు, నవంబర్ 30,(ప్రభాతవార్త):** అప్‌సైక్లింగ్ సహాయంతో ప్లాస్టిక్‌ను క్రియేటివ్‌గా మార్చి అధిక విలువ కలిగిన వస్తువులుగా తయారు చేయడం వల్ల పర్యావరణానికి మేలు చేయడమే



కాకుండా, ఆర్థిక వ్యవస్థకు కూడా దోహదం చేస్తుందని ఐఐఎస్సీ బెంగుళూరులోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ సూర్యసారథి బోస్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఫ్రాంటియర్స్ ఇన్ పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ(ఎఫ్‌పీఎస్‌టీ-2024) అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయస్థాయి కాన్ఫరెన్స్ శనివారం ముగిసింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ సూర్యసారథి బోస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రీసైక్లింగ్, అప్‌సైక్లింగ్ వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి ఉపయోగించి సమీప ప్రదేశాలను శుభ్రంగా ఉంచే అవకాశం ఉంటుందన్నారు. కొత్త ప్లాస్టిక్ ఉత్పత్తి కోసం అవసరమయ్యే ముడి సరుకు అవసరం కూడా తగ్గుతుందన్నారు. విషపూరిత లోహాలను నీటిలో నుంచి ఫిల్టర్ చేయడం, తక్కువ ఖర్చుతో ఎక్కువ నీటిని శుభ్రపరచే సాంకేతికతని తెలియజేశారు. కార్యక్రమంలో మరో అతిథి పూణేలోని హెచ్ఈఎంఆర్ఎల్‌డీఆర్‌డీవో సైంటిస్ట్ ఎఫ్ డాక్టర్ ఎస్.రాధాకృష్ణన్ మాట్లాడుతూ హై ఎనర్జీ మెటీరియల్స్‌లో రసాయన సంక్లిష్టతలు గుణాత్మకంగా డిజైన్ చేయడం ద్వారా తక్కువ పరిమాణంలో ఎక్కువ శక్తిని విడుదల చేయగల సామర్థ్యం ఉంటుందన్నారు. కంప్యూటర్ మోడలింగ్, సిమ్యులేషన్స్ ద్వారా మెటీరియల్స్ యొక్క స్వభావాన్ని అర్థం చేసుకోవచ్చున్నారు.అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు. జాతీయస్థాయి కాన్ఫరెన్స్‌లో భాగంగా నిర్వహించిన పలు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేలూరులోని తిరువల్లువర్, హెడ్ కె.దినకరన్, హైదరాబాద్‌లోని ఐఐసీటి సైంటిస్ట్ డాక్టర్ కెఎస్‌ఎన్‌రాజు, విశాఖపట్టణంలోని ఐఐపీఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ గుప్త చందలూరి, విజ్ఞాన్స్ యూనివర్సిటీవైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఎమ్మెల్యే అరవింద్‌బాబు పర్యటన,పింఛన్ల పంపిణీ

**నరసరావుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శనివారం పర్యటించారు. 10,11,12 వార్డుల్లో పర్యటించి పెన్షన్‌దారులకు పెన్షన్‌ను పంపిణీ చేశారు. అదే విధంగా ఆయా వార్డుల్లో పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్య మెరుగుదలకు తగిన



సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి వార్డులోనూ డ్రైన్లలో సిల్ట్ తొలగించడం, ప్రాంతాలు శుభ్రంగా ఉంచడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఉన్నా పెన్షన్ పంపిణీని ఒక రోజు ముందుగానే అందిస్తున్నట్లు ఎమ్మెల్యే అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో ఫించన్లు పంపిణీ చేసిన తెదేపా అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ

**నాదెండ్ల, నవంబర్30, ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ



ఫించన్ లబ్ధిదారులకు ఇంటింటికి తిరిగి ఫించన్లు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వతేది ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు ఫించన్లు అందచేయడం జరిగిందని తెలిపారు పేద ప్రజలు సంతోషంగా ఉండటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముసుగు శోభారాణి, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఒక రోజు ముందే పింఛన్ పంపిణీ

**నిజాంపట్నం, నవంబరు 30, ప్రభాతవార్త:** పేదలపాలిట వరమైన పింఛన్‌ను ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తున్నామని ఎంపిడిఓ నాగలక్ష్మి తెలిపారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్‌టిఆర్‌భరోసా పింఛన్ల పంపిణీని



ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబరు 1వ తారీఖు ఆదివారం శెలవు దినమైనందున ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం పేదలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆమె తెలిపారు. పింఛన్‌పై ఆధారపడి జీవిస్తున్నవారికి ఒక రోజు ముందుగా పంపిణీ ఆనందదాయకమన్నారు.

# పింఛన్లు పంపిణీలో పాల్గొన్న ఎంపిడివో ఉమాదేవి

**నూజెండ్ల, నవంబర్30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు ఇంటి వద్దనే అందజేయడం జరుగుతుందని మండల ఎంపిడివో



ఉమాదేవి అన్నారు. శనివారం మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె స్వయంగా పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఆమె వెంట పంచాయితీ కార్యదర్శి రవీంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ

**పొన్నూరు, నవంబర్ 30,ప్రభాతవార్త:** వివిధ రకాల సామాజిక ఫించన్లను క్రమం తప్పకుండా పంపిణీ చేస్తున్న ఘనత ప్రభుత్వానికే దక్కుతుందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. ఒకటో తేదీ ఆదివారం కావడంతో సామాజిక ఫించన్ లబ్దిదారులకు డిసెంబర్ 30వ తేదీనే పించన్లను పంపిణీ చేశారు. వేకువ జామునుంచే అన్ని వార్డుల్లో పించన్ల పంపిణీ



కార్యక్రమం ప్రారంభించారు. మునిసిపల్ కమిషనర్ అన్ని వార్డుల్లో పర్యటించి ఎప్పటికప్పుడు పించన్ల పంపిణీ శాతాన్ని పర్యవేక్షించారు. టిడ్కో ఇళ్ళ సముదాయం వద్దకు వెళ్ళి ఫించన్‌దారులతో మాట్లాడారు. అర్హులందరికీ ఫించన్లను అందించడం జరుగుతుందన్నారు. గతంలో నాలుగైదు రోజులుపాటు పించన్ల పంపిణీ జరిగేదని, అయితే ఈ ప్రభుత్వం వచ్చాక సచివాలయ సిబ్బంది ఇతర సిబ్బందితో ఒకేరోజు పించన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

**రేపల్లె(నిజాంపట్నం), నవంబరు 30, ప్రభాతవార్త:** ఎయిడ్స్ వ్యాధికి మందులేదని ప్రతి




ఒక్కరూ తగు జాగ్రత్తగా ఉండాలని ఎబిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టిసి రవిచంద్ర కుమార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే వారోత్సవాలలో భాగంగా ఎబిఆర్ డిగ్రీకళాశాల రెడ్‌రిబ్బన్‌క్లబ్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి సంయుక్తంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత చెడు మార్గాలలో పయనించరాదనా న్నరు. దుర్వసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం బుజ్జిబాబు, అధ్యాపకులు బి కోటేశ్వరరావు, ఎం దాసు, కె బాలగురవయ్య, ఎన్‌సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షం కారణంగా వరి రైతులకు సూచనలు చేస్తున్న ఏవో

**కొల్లూరు, నవంబరు 30 (ప్రభాతవార్త) :** కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వరి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా డిసెంబరు రెండో తారీకు వరకు వర్షాలు ఉన్నందున వరి కోతలు జరపరాదని ఆయన కోరారు. ఈ వర్షాలకు ఈదురు గాలులకు పంట నేలకొరిగి నీట మునిగిన పంటపై రెండు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలని, ఐదు కిలోల కళ్ళు ఉప్పు ఒక ఎకరానికి పైరుపై చల్లుకోవచ్చునని



ఆయన అన్నారు. పంట కోసిన ధాన్యం కల్లాల్లో ఉంటే టార్పిలిన్ పట్టాలతో ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎవరైనా గోతాల్లో నింపి అమ్మడానికి సిద్దంగా ఉన్నట్లయితే ముందుగా రైతు సలహా కేంద్రాలకు వెళ్ళి షెడ్యూల్ తీసుకుని ఫలానా తేదీన అమ్ముతామని చెప్పితే ఈ లోపు ప్రోక్యుర్‌మెంట్ సిబ్బంది మీ వద్దకు వచ్చి తేమ శాతం చూస్తారని ఆ తరువాత మీకు ఇష్టం వచ్చిన రైస్ మిల్లర్లకు ధాన్యం అమ్ముకోవచ్చునని ఆయన తెలియజేశారు. ఇప్పటి వరకు కొల్లూరు మండలంలో 20.3.4మెట్రిక్ టన్నులు ధాన్యము కొనుగోలు చేశామని, అమ్మిన రైతులకు 24గంటల లోపే నగదు వారి ఖాతాల్లో జమ చేసేమని అందు వలన రైతుల ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.

# ప్రయాణీకుల సమస్యలు పరిష్కరిస్తాం

-డిపో మేనేజర్ తుమ్మపూడి అజితకుమారి

**పొన్నూరు, నవంబర్ 30,ప్రభాతవార్త:** స్థానిక ఆర్టీసి డిపో ప్రాంగణంలో శనివారం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ఆర్టిసి డిపో మేనేజర్ తుమ్మపూడి అజితకుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి ప్రయాణీకులు పలు సమస్యలకు సంబంధించిన విషయాలను డిపో మేనేజర్‌కు వివరించారు. పట్టణానికి చెందిన మోజెస్ నాయుడు మాట్లాడుతూ పొన్నూరు డిపో నుంచి నగరం మీదుగా రేపల్లెకు, పిడుగురాళ్ళ, మచిలీపట్టణం, విజయవాడ,పర్చూరులకు సర్వీసులను



నడపాలని కోరారు. అందుకు స్పందించిన డిపో మేనేజర్ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్ళి పరిష్కరిస్తామన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామానికి చెందిన కె.సుబ్బారావు మాట్లాడుతూ పొన్నూరు-గుంటూరు మధ్య తిరగే బస్సు సర్వీసులను గ్రామంలోని సచివాలయం వద్ద నిలుపుదల చేసేవిధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అందుకు స్పందనగా అజితకుమారి మాట్లాడుతూ తక్షణమే సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. రవి మాట్లాడుతూ పొన్నూరు నుండి రమణప్పపాలెం, ఆరెమండకు బస్సు సర్వీసును నడపాలని, గతంలో ఉండేదని తెలిపారు. అందుకు స్పందనగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కరిస్తామన్నారు.అబ్దుల్లాబేగ్ మాట్లాడుతూ పొన్నూరు నుండి నారాకోడూరు మీదుగా తెనాలికి బస్సు సర్వీసులను నడపాలని కోరారు. మాచవరం గ్రామం నుంచి రమేష్‌బాబు మాట్లాడుతూ బాపట్ల-గుంటూరు మధ్యలో తిరిగే బస్సులకు మాచవరం అడ్డరోడ్డు వద్ద స్టేజి ఇవ్వాలని కోరారు. అందుకు స్పందించిన అజితకుమారి ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించి త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు.

# వైభవంగా పార్వతి పరమేశ్వరుల కల్యాణం

**చెరుకుపల్లి, నవంబరు 30, ప్రభాతవార్త:** మండలంలోని పొన్నపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీసత్యప్రసన్నాంబ సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రామశర్మ ఆధ్వర్యంలోస్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదానికి గురైన కళాశాల బస్సు

**చెరుకుపల్లి, నవంబరు 30, ప్రభాతవార్త:** మండలంలోని గూడవల్లి జాతీయ రహదారిపై శనివారం ఉదయం కళాశాల విద్యార్థులు అగ్నిప్రమాదానికి గురైంది. రేపల్లెలోని ఐఆర్ఇఎఫ్ నర్సింగ్ కళాశాల విద్యార్థినులను గుంటూరు పరీక్షా కేంద్రానికి తీసుకువెళుతుండగా ఉదయం 7 గంటల సమయంలో గూడవల్లి గ్రామంరాగానే వాహనంలో అనుకోని అగ్నిప్రమాదం చోటు చేసుకోవటంతో బస్సు



మొత్తం మంటలు వ్యాపించాయి. డ్రైవర్ అప్రమత్తమై విద్యార్థినులను క్రిందకి దించటంతో ఎవరికి హాని కలగకపోవటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది విద్యార్థినులు ఉండగా వారినివేరే బస్సులో పరీక్షా కేంద్రానికి తరలించారని స్థానికులు తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నించిన హైకోర్టు న్యాయవాది డ్యానియేల్

**తెనాలి, నవంబరు 30 (ప్రభాతవార్త) :** ప్రజా ప్రయోజనకరమైన అంశాల పట్ల మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంభించడం ఏ మాత్రం సబబు కాదని హైకోర్టు న్యాయవాది



పేరికల డానియేల్ అధికారుల తీరును ప్రశ్నించారు. శనివారం ఐతానగర్‌లోని తమ కార్యాలయంల ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో హైకోర్టు న్యాయవాది పెరికల డానియేల్ మాట్లాడుతూ తెనాలి పట్టణ పరిధిలో వీధుల్లో కుక్కలబెడద, చెత్తను తరలించే ట్రాక్టర్ల నిర్వహణ సరిలేని తీరుతో, చెత _ దారిపొడవున పడుతున్న కారణంగా ద్విచక్ర వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి గురించి ఖాళీ స్థలాల నిర్వహణ గురించి మున్సిపల్ అధికారులను సంప్రదించగా ఏమి స్పందన లేకపోవడంతో ఏపీ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు వినతి పత్రం పంపడం జరిగిందని అన్నారు. అందుకు గాను వారు స్పందించి తెనాలి మున్సిపల్ కమీషనర్‌కు తక్షణమే సంబంధిత సమస్యలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినా, మున్సిపల్ అధికారులు కమీషనర్ ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణం అన్నారు. పట్టణ పరిధిలోని ప్రజలు అనేక అవస్థలు పడుతున్న అధికారులలో మార్పు లేకపోవడం నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. వెంటనే మున్సిపల్ కమీషనర్ అధికారులు ప్రయా ప్రయోజనాల పట్ల దృష్టి సారించాలని న్యాయవాది డానియేల్ వాస్తవ పరిస్థితులను ఏకరువు పెట్టారు.

# జాతీయస్థాయి పోటీలకు సెయింట్ థామస్ స్కూల్ విద్యార్థులు

**పొన్నూరు, నవంబర్ 30,ప్రభాతవార్త:** పట్టణంలోని సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీషు మీడియం స్కూలుకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ రోజ్ థామస్ తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నంద్యాలలో జరిగిన జిల్లా అండర్-19పోటీలలో బాలబాలికలు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫెన్సింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో షేక్ జాస్మిన్ వ్యక్తిగత



విభాగం ఇప్పిఈవింట్‌లో రజిత పతకం, సిహెచ్ హధస్సా ఫాయిల్ ఈవిఎంట్‌లో కాంస్యపతకం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. ఎల్ వివేక్‌రాజ్ గ్రూప్ విభాగంలో రజిత పతకం సాధించారు. విజేతలను పాఠశాల యాజమాన్యం ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పిడి థామస్, సంస్థ కోఆర్డినేటర్ ఆల్బిన్ జోసఫ్, వ్యాయామ ఉపాధ్యాయుడు రుద్రపాటిఅర్జునరావు తదితరులున్నారు.

# చట్టాలను అతి క్రమిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ అనిల్‌కుమార్

చెరుకుపల్లి, నవంబరు 30, ప్రభాతవార్త : గ్రామాలలోని ప్రజలు చట్టంపట్ల బాధ్యత కలిగి



ఉండి సత్ప్రవర్తనతో నడుచుకోవాలని ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి పల్లెనిద్రలో భాగంగా గ్రామశివారు శ్రీచెన్నకేశవ స్వామి నగర్ కాలనీలో కాలనీవాసు లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు వెంబడి మద్యం సేవించటం,అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడటం, నివాసప్రాంతాల్లో చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడటం వంటి సంఘటనలు చోటు చేసుకుంటే సంబంధిత వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అటువంటి కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడినా వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీ నేమ్ బోర్డు కూల్చివేసిన ఘటనపై ఇచి ్చన ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నామని నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు ఉప్పల పాటి వెంకటసుబ్బయ్య, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, రత్తయ్య, గద్దే నాగేశ్వరరావు, కట్టా రాఘవులు తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పెన్షన్‌లు సకాలంలో ఇస్తున్నాము : ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు, నవంబర్ 30, ప్రభాత వార్త: రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్న సిఎం నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సకాలంలో లబ్ధిదారులకు పెన్షన్‌లు పంపిణీ చేస్తున్నారని మాజీ మంత్రి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. శనివారం మండలంలోని పెదపూడి గ్రామంలో ఎమ్మెల్యే ఆనందబాబు చేతుల మీదుగా వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనందబాబు



మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఫస్ట్ తేది సెలవు వస్తే సిఎం చంద్రబాబునాయుడు ముందు రోజే పెన్షన్‌లు పంపిణీ చేయిస్తున్నారని తెలిపారు. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.ఆనందబాబు, ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ, ఇన్‌చార్జీ డిఎల్‌పిఓ, ఇఓపిఆర్‌డి జి.నరసింహారావు, ఇన్‌చార్జీ పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, ఎపిఎం ఎస్‌పి రాంబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు. చుండూరు సిఐ శ్రీనివాసరావు బందోబస్తు నిర్వహించారు.

# సదావర్తి ఆశయాలను కొనసాగించాలి

-ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బాపనపల్లి

**పొన్నూరు, నవంబర్ 30,ప్రభాతవార్త:** దాతల ఆశయాన్ని క్రమం తప్పకుండా నెరవేర్చడంలో కొమ్మూరి రత్తయ్య సదావర్తి సంస్థ నిర్వహిస్తున్న



సేవ కార్యాక్రమాలు ఎనలేనివని ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీప్రసాదరావు అన్నారు. స్థానిక కొమ్మూరి రత్తయ్య సదావర్తి సత్రం వద్ద శనివారం పేదలకు అన్న ప్రసాద వితరణ చేసి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపనపల్లి మాట్లాడుతూ కొమ్మూరు రత్తయ్య సదావర్తి నాడు పేదల అభ్యున్నతి కోసం సత్రాన్ని ఏర్పాటు చేయడంతోపాటు, తన తర్వాత కూడా ఈ సేవా కార్యక్రమాలు నిరాఘాటంగా సాగేందుకు ప్రణాళికను రూపొందించడం అభినందనీయ మన్నారు. సదావర్తి ఆశయాలను ఫౌండర్ ఫ్యామిలీ సభ్యుడు కొమ్మూరు సుబ్బారావు ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం పలువురి ఆదర్శనీయమన్నారు. సదావర్తి ఆశయసాధనకు ఫౌండర్ ఫ్యామిలీ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కొణతం భవానీప్రసాదరావు, అవ్వారు ఆదెమ్మ ధర్మ సత్రం ఫౌండర్ ట్రస్టీ అవ్వారు వెంకటేశ్వరరావు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 6వేల ప్రమిదలతో శివలింగం

**వినుకొండ, నవంబర్30, ప్రభాతవార్త:** కార్తీకమాసం సందర్భంగా స్థానిక బోసుబొమ్మ సెంటర్ నందు శిరిడి సాయిబాబా మందిరం వద్ద ప్రమిదలతో 30 అడుగుల వెడల్పు, 60 అడుగుల పొడువు గల శివలింగాన్ని ఏర్పాటు చేశారు. మహిళా భక్తులు భారీగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకులు శ్రీనివాసులు



శాస్త్రి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బైక్ మెకానిక్‌ల మధ్య ఘర్షణ

**సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :** పట్టణంలోని చిన్నమసీదు సెంటర్‌లో బైక్ మెకానిక్‌ల మధ్య శనివారం రాత్రి ఘర్షణ జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక మసీదు సెంటర్‌లో ఉన్న బైక్ మెకానిక్ షాపు వద్ద ఓ బైక్ విషయంలో నెలకొన్న వివాదం ఘర్షణకు దారి తీసినట్లు చెప్పున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య దాడులు జరిగాయని తెలుస్తుంది. దాడిలో ముగ్గురికి గాయాలు కాగా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

# నాగేంద్రస్వామి పుట్ట కానుకల ఆదాయం రూ.1.36లక్షలు

**పొన్నూరు, నవంబర్ 30,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం(పుట్ట) స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను శనివారం లెక్కించారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఎస్.కుమార్‌బాబు పర్యవేక్షించారు. హుండీ ద్వారా రూ.1,36,950ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు తెలిపారు. గతంలో కంటే హుండీ ఆదాయం సుమారుగా రూ.10వేల వరకు పెరిగినట్లు చెప్పారు. ఈ మొత్తం మూడు నెలల కాలానికి సమకూరినట్లు చెప్పారు. అదేవిధంగా దేవాలయం వద్ద కేశఖండన హక్కు పొందేందుకు నిర్వహించిన వేలం పాటలో ఆర్ సూర్యనారాయణ రూ.6,200లు



హెచ్చుపాటదారుడుగా ఉన్నారు. దేవాలయం వద్ద భక్తులు పొంగల్ నివేదన కోసం గ్యాస్ పొయ్యిలు అద్దెకు ఇచ్చే హక్కును రూ.4,100లకు టి.శ్రీనివాసరావు హెచ్చుపాటదారుడుగా ఉన్నారు. వీరు 1-12-2024నుండి 31.03.2025వరకు హక్కులు పొందినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఉద్యోగి నందూరు జయదేవ్, గ్రామస్తులు యక్కటి పద్మారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

-ఈపూరు ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు

**ఈపూరు, నవంబర్30, ప్రభాతవార్త:** అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈపూరు ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు హెచ్చరించారు. ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బొల్లాపల్లి మండలం మేళ్లవాగు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గ్రామానికి చెందిన వెంకట్రావు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకే మద్యం విక్రయాలు చేయాలని లేని యెడల చర్యలు తీసుకుంటామన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

**సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు అధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి సంబంధించి పూర్తి చికిత్సను ప్రభుత్వం అందిస్తుందన్నారు. వ్యాధిగ్రస్తులు మందులతో పాటు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. హెచ్ఐవిని నిర్మూలించడంలో ప్రజలు తమ బాధ్యతను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, రఘునాథ్, సుభాని, హ్యాండ్స ఆఫ్ కంపాషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ కూటమికే సాధ్యం

### - తెదేపా పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు

**మాచర్ల, నవంబరు 30 ప్రభాతవార్త:** అవ్వాతాతలకు, దివ్యాంగులకు, అర్హులైన ప్రతిఒక్కరికీ ఒక్కరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ కూటమి ప్రభుత్వానికే సాధ్యమని తెదేపా పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు అన్నారు. శనివారం పట్టణంలోని 22, 23 వార్డుల్లో పింఛను పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ అందుతున్నాయన్నారు. మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని చెప్పుకోవడానికి ఎన్నో సంక్షేమ పథకాలు లబ్ధిదారులు పొందుతున్నారన్నారు. పింఛన్లను ప్రతినెలా 1వ తేదీన అందజేస్తుండగా ఈసారి ఆదివారం రావడంతో ఒక్కరోజు ముందుగానే పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొమెర శ్రీను, కొమెర సాంబ, బత్తుల దుర్గారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 21 అంశాలతో మాచర్ల మునిసిపల్ సాధారణ సమావేశం

**మాచర్ల, నవంబరు 30 ప్రభాతవార్త:** మాచర్ల మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం చైర్మన్ పోలూరి నరసింహారావు అధ్యక్షతన కౌన్సిల్ హాలులో జరిగింది. 21 అంశాల అజెండాతో మొదలైన కౌన్సిల్ సమావేశం కౌన్సిలర్ల ఏకగ్రీవ అంగీకారంతో 21 అంశాలను ఆమోదించారు. పట్టణంలో అయిదు ప్రాంతాల్లో రూ.61 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రూ.56 లక్షలతో పట్టణంలోని 7, 8 వార్డులకు వెళ్లే రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. పట్టణంలో అయిదు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్లలో నిర్వహణ వ్యక్తులకు రూ.15 వేలు ఇచ్చేవిధంగా కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కూరగాయల మార్కెట్‌లో ఉన్న 38 షాపుల లీజు నిమిత్తం నిర్ధారించిన కొత్త అద్దెలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



## బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన డీఎస్పీ

**కారంపూడి, నవంబరు 30 ప్రభాతవార్త:** పల్నాటి వీరారాధనోత్సవాల సందర్భంగా కారంపూడిలో బందోబస్తు ఏర్పాట్లను గురజాల డీఎస్పీ జగదీష్ పర్యవేక్షించారు. దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీసు అవుట్ పోస్టును పరిశీలించారు. అయిదు రోజుల పాటు జరిగే వీరారాధనోత్సవాలను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్టు తెలిపారు. చైన్ స్నాచింగ్, పిక్‌పాకెటింగ్ వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అయిదు రోజులు ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూస్తామన్నారు. పోలీసు బందోబస్తులో అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ, తొమ్మిది మంది సీఐలు, 14 మంది ఎస్సైలు సుమారు 200 మంది పోలీసు సిబ్బంది పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టీవీ శ్రీనివాసరావు, కారంపూడి ఎస్సై ఎం.వాసు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**సత్తెనపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం పంపిణీ చేశారు. స్థానిక 31వ వార్డులోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్ అందజేశారు. ఒక రోజు ముందుగానే డిసెంబర్ నెలకు సంబంధించిన పెన్షన్లను అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పెన్షన్లను అందించడం జరిగిందన్నారు. లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రెండు నెలల పెన్షన్ వరుసగా తీసుకోకున్నా మూడవ నెలలో మొత్తం కలిపి ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.




## కొండవీడు కోటను సందర్శించిన గోల్కొండ గ్రూఫ్ నిర్వాహకులు రామిరెడ్డి

**యడ్లపాడు, నవంబర్ 30, ప్రభాతవార్త :** చారిత్రాత్మక మైన కొండవీడు కొండను హైదరాబాద్ గోల్కొండ గ్రూఫ్ నడికట్టు రామిరెడ్డి శనివారం సందర్శించారు. కొండవీడు కోటలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డిని అడిగి తెల్సుకున్నారు. కొండ పై భాగంలో ఉన్న యోగి వేమన, అన వేమారెడ్డి, లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయాలతో పాటు పలు విగ్రహాలను పరిశీలించి చేయాల్సిన అభివృద్ధి పై ఇరువురు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు వివరిస్తూ అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కూడా ముందుకు వచ్చిందని, ఇప్పటికే ఏపితోపాటు పలు రాష్ట్రాల నుండి కూడా పర్యాటకులు ఎక్కువ శాతం వస్తున్నారని, దీనితోపాటు చెంఘీస్ఖాన్‌పేట గ్రామం వద్ద ఇస్కాన్ తలపెట్టిన వెన్నముద్ద వేణుగోపాల స్వామి వారి దేవాలయం కూడా పూర్తిచేయటం జరుగుతుందన్నారు. వారితోపాటు యన్నం శివారెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కారుమబ్బు కమ్మి పడుతున్న వర్షం

**యడ్లపాడు, నవంబర్ 30, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కారుమబ్బులు కమ్మి వర్షం పడుతుంది. శుక్రవారం రాత్రి నుండి అకాశం పూర్తి మేగామృతమై ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతూనే ఉంది. అయితే దీని ప్రభావం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే పొలాలలో ప్రత్తి పంట తీతలకు సిద్దంగా ఉండటం కూలీల సమస్య వల్ల ఇంకా పొలాలలోనే ఉందని, అది తడిస్తే నాణ్యతతోపాటు పంట పూర్తిగా దెబ్బతింటుందని అంటున్నారు.



## కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు బెస్ట్ కళాశాలగా అవార్డు

**నరసరావుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు బెస్ట్ కళాశాల అవార్డు లభించింది. శనివారం రోటరీక్లబ్ ఆఫ్ ఫినిక్స్ ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో బెస్ట్ కళాశాలతో పాటు బెస్ట్ ప్రజంటేషన్ మెంబర్‌షిప్‌లను కళాశాల కైవసం చేసుకుంది. అధ్యాపకులను, విద్యార్థులను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా అభినందించారు. క్లబ్ కోఆర్డినేటర్‌గా ఎం.బాలకోటేశ్వరరావు, అధ్యక్షులుగా రత్నావళి, సెక్రటరీగా హర్షితలు పాల్గొన్నారు.



## విద్యార్థుల క్యాండిల్ ర్యాలీ

**నరసరావుపేట టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త :** పట్టణంలో పల్నాడు జిల్లా ఆరోగ్యశాఖ ఎయిడ్స్ నివారణశాఖ సంయుక్తంగా ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ శనివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. పిఎన్‌సి అండ్ కెఆర్ డిగ్రీ కళాశాల, నర్సింగ్ విద్యార్థినులు క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ గోపినాథ్ పాల్గొని మాట్లాడారు. ఎయిడ్స్ నివారణకు అందరూ సహకరించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు సంబంధించి ప్రభుత్వం అందించే వైద్యసేవలను తెలియజేశారు. హెచ్ఐవి వ్యాధి గ్రస్తుల పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించాలని వారు కోరారు.

# మన యువతే మన భవిష్యత్తు : మాజీ రాష్ట్రపతి రామ్‌నాధ్ కోవింద్

**-కెఎల్ యూనివర్సిటీ 14వ స్నాతకోత్సవంలో పాల్గొన్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాధ్ కోవింద్,గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్**

**-42బంగారు పతకాలు -37రజిత పతకాలు**

**-166మంది పిహెచ్‌డి -604మంది పోస్టుగ్రాడ్యుయేషన్**

**-3936 అండర్ గ్రాడ్యుయేషన్**

తాడేపల్లి,నవంబర్ 30,ప్రభాతవార్త :కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ 14వ స్నాతకోత్సవం శనివారం స్థానిక వడ్డేశ్వరంలోని వర్సిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాధ్ కోవింద్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అద్బుల్ నజీర్ గౌరవాతిధిగా హాజరై విద్యార్థులకు డిగ్రీలను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి రామ్‌నాధ్‌కోవింద్ మాట్లాడుతూ తనను కెఎల్ వర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిధిగా ఆహ్వానించినందుకు ఆనందంగా ఉందన్నారు.యువతే మన భవిష్యత్తు అని అన్నారు.ముఖ్యంగా మనదేశంలో ఉన్న యువతకు శారీరక దృఢత్వం అవసరమన్నారు. యోగా ,ప్రాణాయామం, వ్యాయామం లాంటి కసరత్తులు చేస్తూ యువత ఎప్పుడూ దృఢంగా ఉండాలన్నారు.21వ శతాబ్ధంలో



కేవలం డిగ్రీ ఉంటే సరిపోదన్నారు.నిత్యం నేర్చుకునే తత్వమే అత్యంత శక్తివంతమైన ఆయుధమన్నారు.చదువుకునేందుకు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినవారు ఎంతోమంది ఉండి ఉంటారని,అయితే తాను కూడా గ్రామీణ ప్రాంతం నుండే వచ్చానని చెప్పారు.ఉన్నత పాఠశాల విద్యాకోసం ప్రతిరోజూ 6కిమీ దూరంనడుచుకుంటూ వెళ్ళి వచ్చేవాడినని తన బాల్య జీవితాన్ని గుర్తుచేసుకున్నారు.కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ తాము తమ వర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు.గ్రామీణ ప్రాంతాలకు తమ విద్యార్థులు వెళ్ళి పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.దేశంలోనే అత్యున్నత అంతర్జాతీయ స్థాయి నాణ్యతా ప్రమాణాలు కలిగి ఏ ప్లస్ సర్టిఫికేట్ ఉన్న తమ వర్సిటీలో విద్యాభ్యాసం పూర్తిచేసిన విద్యార్థులు దేశ విదేశాల్లో రూ.57లక్షల వేతనంతో ఉద్యోగాలు సాధించి చరిత్ర సృష్టించారన్నారు.వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ మాట్లాడుతూ 2024విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తిచేసుకున్న 4,706మంది విద్యార్థులు డిగ్రీలను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో166మంది పిహెచ్‌డి, 604మంది పోస్టుగ్రాడ్యుయేషన్, 3,936మంది అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తిచేసుకున్న విద్యార్థులున్నారని పేర్కొన్నారు.అలాగే గత ఏడాది విద్యాసంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరిచిన 42మంది విద్యార్థులకు బంగారు,37మందికి రజిత పతకాలను,నగదు బహుమతులను అందించనున్నట్లు ఆయన చెప్పారున. తమ విశ్వవిద్యాలయానికి చెందని విద్యార్థులు ఆయా విభాగాల్లో సుమారు 170కి పైగా జాతీయ, అంతర్జాతీయ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేశారని తెలిపారు.అందుకు గాను యూజిసి నుంచి కెఎల్‌యు కు రూ.100కోట్ల నిధులు కేటాయించబడినట్లు పేర్కొన్నారు.తమ వర్సిటీలో 1200మంది అత్యంత నిపుణులైన అధ్యాపకులు ఉండగా వారిలో 600మంది వివిధ విభాగాల్లో డాక్టరేట్‌లు సాధించినవారే




కావడం విశేషమన్నారు.పలువురు విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో బంగారు,రజిత పతకాలుసాధించి దేశం గర్వపడేలా చేశారని గుర్తు చేశారు.కార్యక్రమానికి కోనేరు సత్యనారాయణ అధ్యక్షత వహించారు.సంధానకర్త,వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావులు వ్యవహరించారు.కార్యక్రమంలో కెఎల్ ఇఇఫ్ కార్యదర్శి కోనేరు శివకాంచనలత,ఉపాధ్యక్షులు కోనేరు రాజాహరీన్,బోర్డు సభ్యురాలు కోనేరు నిఖిల,అన్ని విభాగాల డీన్లు,డైరెక్టర్లు,ప్రిన్సిపాల్స్,విభాగాధిపతులు పాల్గొన్నారు.

## వైద్యసేవలు పేదలకు అందించడం ద్వారానే వృత్తిలో రోల్‌మోడల్‌గా నిలుస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, నవంబర్ 30 ప్రభాతవార్త :** వైద్యసేవలను పేదలకు అందించడం ద్వారానే వృత్తిలో రాణించడంతో పాటు రోల్‌మోడల్‌గా నిలుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం గుంటూరు మెడికల్ కళాశాలలో పూర్వ విద్యార్థులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ గుంటూరు మెడికల్ కళాశాల నుండి వైద్యులుగా ఎందరో రాణిస్తే శాసనసభ్యులుగా నిలిచిన వారిలో మూడవవానిగా తాను ఉండటం సంతోషంగా ఉందన్నారు. కళాశాలకు పేరు ప్రతిష్ఠలను తమ ద్వారా లభించడం గర్వకారణం అన్నారు. వైద్యవృత్తిలో క్రమశిక్షణను అలవర్చుకోవాలని, ఎప్పుడూ సేవాతత్వాన్ని వదులుకోవద్దన్నారు. అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించినప్పుడే సక్సెస్ రేటు అధికంగా ఉంటుందన్నారు. వృత్తి పరంగా నిజాయితీగా ఉండాలన్నారు. ఎంత బిజీగా ఉన్నా కుటుంబానికి వారంలో ఒక రోజు కేటాయించాలని, జీవనశైలిని ఉన్నతంగా మలుచుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.



## ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన డేగల ప్రభాకర్

**గుంటూరు క్రైమ్,నవంబర్ 30,ప్రభాతవార్త :** వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను అందించేందుకు మంగళగిరి టిడిపికార్యాలయానికి బాధితులు బారులు తీరారు.పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఏపిఐడిసీ చైర్మన్ డేగల ప్రభాకర్,ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పాల్గొన్నారు.రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను డేగల ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్ళారు,అర్జీలు స్వీకరించి విచారించి చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులను ఆదేశించారు.వైసిపి దౌర్జన్యాలు,భూకబ్జాలు,రెవెన్యూ సమస్యలు,ఉద్యోగం,ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ తదితర సమస్యలపై అర్జీలు అధికంగా వచ్చాయి.తక్షణమే పలు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.పలు అర్జీలను సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## నేడు అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,నవంబర్ 30,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం ఎముకలు,కీళ్ళు,కండదరాల వ్యాధులు ఆధునిక చికిత్స అన్న అంశంపై సభ ఏర్పాటు చేయబడింది.డిసెంబర్ 1వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభకు ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కోట కార్తీక్ ప్రధానవక్తగా పాల్గొంటారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావల్సిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## ఔట్ సోర్సింగ్ కార్మికుల పెండింగ్ జీతాలకు స్థాయిసంఘం ఆమోదం

**గుంటూరు నగరపాలక సంస్థ,నవంబర్ 30,ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ మేయర్ అధ్యక్షతన జరిగిన స్థాయిసంఘం సమావేశంలో ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్‌యూనియన్ అభ్యర్థల మేరకు నగరపాలక సంస్థలో వివిధ రిజర్వాయర్లలో ఔట్‌సోర్సింగ్ పద్ధతి పై విధులు నిర్వహిస్తున్నర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులు 70మందికి 2020ఆగస్టు నుంచి 2021ఏప్రిల్‌వరకు 9నెలల కాలానికి రావలసిన పెండింగ్ జీతాలను మంజూరు చేశారు.ఒక్కొక్క కార్మికునికి నెలకి రూ.3వేలు చొప్పున 9నెలల కాలానికి రూ.27వేలు,70మందికి రూ.18,90,000లు రావల్సిన బకాయిలను మేయర్ కార్మికుల పట్ల వారికి ఉన్న ఉదాసీనతను చూపిస్థాయి సంఘం సమావేశంలో ఆ మొత్తం కార్మికులకు ఇచ్చే విధంగా ఆమోదింపచేసినందుకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు ధన్యవాదాలు తెలిపారు.

## స్కోప్ ఫౌండేషన్ సేవలకు జాతీయ సామాజిక సేవారత్న అవార్డు

**గుంటూరు విద్య,నవంబర్ 30,ప్రభాతవార్త :** స్కోప్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలకు జాతీయ సామాజిక సేవా రత్న అవార్డును జానుడి లిటరేచర్ చైర్మన్ డాక్టర్ నూకతోటి రవికుమార్,పిఎన్‌సిప విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గీతారాణి శ్రీనివాస్ కలసి అవార్డు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ గీతారాణి మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సహాయ అధ్యాపకుడిగా పనిచేస్తూ పలు గ్రామాలకు చెందిన గిరిజనులకు మానవసేవే మాధవ సేవ అని తలంచి స్కోప్ ద్వారా యానాదులు,ఎరుకల, గోండులు, గంగి రెద్దుల,అనాధ ప్రజలకు, వృద్ధులకు,ఉచిత విద్య,బట్టలు ఆహారం వస్తువులు మెడికల్ క్యాంప్‌ల ద్వారా వారికి అందించి వెలుగునిచ్చిన అపరబ్రహ్మ స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ డి.కొండలరావు కు ఈ అవార్డు ఇవ్వడం మాకెంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ అన్నార్తుల జీవితాలకు ఒక మార్గాన్ని వేస్తున్న విజ్ఞానజ్యోతి డాక్టర్ కొండలరావుకు ఈ అవార్డు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా నాగార్జున యూనివర్సిటీ ఆచార్యులు,అధ్యాపకులు, మిత్రులు,బంధువులు,స్నేహితులు,లైబ్రరీ సైన్స్ డిపార్ట్‌మెంట్ విద్యార్థులు అభినందనలు తెలిపారు.



## ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**రొంపిచర్ల, నవంబర్ 30 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను శనివారం నిర్వహించారు. వరల్డ్ ఎయిడ్స్ డే ను పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు మాట్లాడుతూ డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం జరుగుతుందన్నారు. యువత సరైన మార్గంలో నడవాలన్నారు. నా ఆరోగ్యం - నా హక్కు అనే నినాదంతో క్రమశిక్షణతో ముందుకు వెళ్ళాలన్నారు. వైద్య, ఆరోగ్య,లెప్రసీ, టిబి అధికారులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు పాల్గొన్నారు.

## జీవనశైలి మార్పులతోనే ఎలర్జీలకు అడ్డుకట్ట

### -ఎన్నారై వేదికగా ప్రారంభమైన జాతీయ సదస్సు

**మంగళగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ తమజీవనశైలిలో మార్పులను చేసుకోవడం ద్వారానే అలర్జీలకు అడ్డకట్ట వేయవచ్చని పలువురు వైద్యులు పేర్కొన్నారు.మండల పరిధిలోని చిన్నకాకాని ఎన్నారై మెడికల్ కళాశాల్లో రెండురోజుల జాతీయ సదస్సు శనివారం ప్రారంభమైంది.తొలుత




జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖపిల్లల వైద్యనిపుణులు,అలర్జీల్లో నిష్ణాతులు హాజరై వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.నూతన పరిశోధనలు ఆవిష్కరణ దిశగా సాగుతున్న అంశాలపై ఈ సదస్సులో పలువురు వైద్యులు వారి ఆలోచనలను ఎక్స్చేంజ్ చేసుకోవడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా ఆహారపు అలవాట్లలో జంక్‌ఫుడ్‌ల ప్రభావం తీవ్రంగా ఉందన్నారు.ఆహారపు అలవాట్లను క్రమబద్ధీకరించుకోవడం ద్వారా అలర్జీలను కూడా అదుపులో పెట్టుకోవచ్చు అని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.వ్యాధి నిర్ధారణలో వివిధ పరీక్షల గురించి కూడా సుదీర్ఘంగా చర్చించారు.కార్యక్రమంలో ఎన్నారై డీన్ డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఎన్నారై అకాడమీలో ఇలాంటి సదస్సు జరగడం సంతోషకరమన్నారు.సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సుబ్రహ్మణ్యశాస్త్రి,డాక్టర్ శనకాయల రాధామాధవి,సదస్సు కన్వీనర్ డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్‌లు మాట్లాడుతూ రెండురోజుల పాటు జరిగే ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి సుమారు 350మందికి పైగా వైద్యులు పాల్గొన్నారు.సదస్సుకు జాతీయ పిల్లల ఎలర్జీ చాప్టర్ అధ్యక్షులు డాక్టర్ కృష్ణమోహన్,జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణరెడ్డి,కోశాధికారి ధణేష్ వాల్వేకర్,డాక్టర్ మురళీధర్‌రెడ్డి,డాక్టర్ పి.అనిల్‌కుమార్,డాక్టర్ వి.రఘురామిరెడ్డి,డాక్టర్ వై.సంధ్య,పలువురు వైద్యులు హాజరయ్యారు.

## విజే డిగ్రీ కళాశాల్లో జాబ్‌మేళా

**మంగళగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త :** స్థానిక గణపతినగర్‌లోని విజే డిగ్రీ కళాశాలలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ



జిల్లా ఉపాది కల్పన,సీడాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళలో 10కంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళాలో 192మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 86మంది వివిధ కంపెనీల్లో కనిష్టం రూ.13 వేల నుండి గరిష్ట వేతనం రూ.30వేలతో ఉపాధి పొందడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విజే డిగ్రీ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ప్రెగఢ రాజశేఖర్, ఎంప్లాయిమెంట్ ఆఫీసు నుంచి జేఈవో కె.రమాదేవి,వైపీ ఇ.హారిక సౌగంధి,డిఎస్ డివో కె.సంజీవరావు,డిపిఓ పి.ఈశ్వర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెషర్స్ కిజాబ్ మేళా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. జాబ్ మేళాకు మొత్తం పది కంపెనీలు హాజరయ్యాయి. వరుణ్ మోటార్స్,టాటా క్యాపిటల్ లిమిటెడ్, శ్రీరామ్ మ్యాన్ పవర్ ఎంజీటి సర్వీసెస్,ఆన్ ఈఎంఐ టెక్నాలజీ సొల్యూషన్స్, ఎపెక్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్,కెఎల్ గ్రూప్ ఆమెజాన్ వేర్ హౌస్, కాన్విజినియస్, రామచంద్ర బ్రదర్స్ ఫర్నిచర్స్,రుద్ర కార్పొరేట్ సర్వీసెస్ వంటి కంపెనీలు హాజరయ్యాయి.విద్యార్థులు పది,ఇంటర్,ఐటిఐ, డిప్లొమా,డిగ్రీ ప్రొఫెషనల్ డిగ్రీ,పిజీ వంటి కోర్సులు చేసినవారికి వివిధ ఉద్యోగాలు కల్పించేందుకు ఆయా కంపెనీలు ముందు కొచ్చాయి.ఈ జాబ్ మేళాకు ప్రెషర్స్ తో పాటు ఉద్యోగానుభవం ఉన్నవారు కూడా హాజరయ్యారు. జాబ్‌మేళకు విజే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాదేళ్ళ శ్రీనివాసరావు,వైస్‌ప్రిన్సిపాల్ లక్ష్మీ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సహకారం అందించారు.

## చిరుధాన్యాలతో ఆరోగ్యకర జీవనం

### -రైతు ఫౌండేషన్ చైర్మన్,పద్మశ్రీ వెంకటేశ్వరరావు

**మంగళగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త :** చిరుధాన్యాలైన రాగులు,కొర్రలు అరికెలతో తయారుచేసిన ఆహారంతోనే ఆరోగ్యకర జీవనం సాధ్యమవుతుందని గుంటూరు రైతు ఫౌండేషన్ చైర్మన్ మరియు పద్మశ్రీ ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ



విద్యార్థులు శనివారం కొర్నేపాడులోని రైతునేస్తం ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించారు.అనంతరం ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో కొనసాగుతున్న సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు యూనివర్సిటీ విద్యార్థులకు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను వివరించారు.గోవుల సంరక్షణ ప్రకృతి వ్యవసాయం సేంద్రీయ ఎరువుల తయారీ వ్యవసాయ యాంత్రీకరణ ప్రకృతి ఉత్పత్తుల తయారీ వంటి ఆసక్తికర అంశాలను విద్యార్థులకు వివరించారు.దేశవ్యాప్తంగా చిరుధాన్యాలపై విద్యార్థులు,రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రఖ్యాత శాస్త్రవేత్త మిల్లెట్ రాంబాబు విద్యార్థులతో ముచ్చటించారు.ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వందనస్వామి రైతు ఫౌండేషన్ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు డాక్టర్ ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు మిల్లెట్ రాంబాబు లను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.కార్యక్రమంలో రైతు ఫౌండేషన్ కోఆర్డినేటర్ సాంబశివరావు,ఎస్ఆర్ యూనివర్సిటీ మీడియా మేనేజర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


**రొంపిచర్ల, నవంబర్ 30 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను శనివారం నిర్వహించారు. వరల్డ్ ఎయిడ్స్ డే ను పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు మాట్లాడుతూ డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం జరుగుతుందన్నారు. యువత సరైన మార్గంలో నడవాలన్నారు. నా ఆరోగ్యం - నా హక్కు అనే నినాదంతో క్రమశిక్షణతో ముందుకు వెళ్ళాలన్నారు. వైద్య, ఆరోగ్య,లెప్రసీ, టిబి అధికారులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు పాల్గొన్నారు.

# 'నారీ' నుంచి టైటిల్ పోస్టర్, గ్లింప్స్

ఆమని, వికాస్ వశిష్ఠ, మోనిక రెడ్డి, ప్రగతి, కేదార్ శంకర్, ప్రమోదినీ తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా నారి. మహిళల్ని గౌరవించాలి, ఆడిపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి అనే కాన్సెప్ట్‌తో దర్శకుడు సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రొడ్యూసర్ శ్రీమతి శశి వంటిపల్లి నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న నారి సినిమా డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీఅవుతోంది. తాజాగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క ఈసినిమా టైటిల్ పోస్టర్, గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు ఎన్నో రంగాల్లో ఎదుగుతున్నారు. అయినా వారి పట్ల వివక్ష, చిన్నచూపు తగ్గడం లేదు. సమాజ నిర్మాతలు మహిళల అనే నిజాన్ని మనమంతా గుర్తుపెట్టుకోవాలి. ఆడ పిల్లలు ఎదిగేందుకు ప్రతి ఒక్కరు తోడ్పాడు అందించాలి. మహిళల్ని గౌరవించాలి. ఇలాంటిగొప్పకాన్సెప్ట్‌తో నారి సినిమా చేసిన సూర్య వంటిపల్లికి అభినందనలు. ఈ సినిమా పోస్టర్, గ్లింప్స్ నా చేతుల మీదుగా విడుదల చేసుకోవడం సంతోషంగా ఉంది. నారి సినిమా పెద్ద విజయాన్ని సాధించాలి. మహిళల గురించి వారి మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు సూర్య వంటిపల్లి మాట్లాడుతూ, మా నారిసినిమా టైటిల్ పోస్టర్, గ్లింప్స్ రిలీజ్ చేసిన మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు. ఆమె ఎంతో బిజీగా ఉన్నా మా మూవీ కాన్సెప్ట్ విని టైమ్ ఇచ్చారు. ఇటీవల ఓ స్కూల్ అమ్మాయి తన టీచర్‌తో అమ్మాయిగా తన కష్టాలు చెబుతూ తాను మగవాడిగా మారాలని అనుకుంటున్నట్లు చెప్పిన వీడియో ఒకటి బాగా వైరల్ అయ్యింది. ఆ సన్నివేశం మా నారి సినిమాలోనిది. ఆ అమ్మాయి నిత్యశ్రీ. మహిళల పట్ల మనం ఎలా వ్యవహరించాలి. వారికి ఎలా సపోర్ట్ చేయాలనే మంచి కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించాను.




# 'పుష్ప 2 ప్రెస్ మీట్

పుష్ప2 ది రూల్ ఇప్పుడు భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రమిది. ఇండియాస్ బిగ్గెస్ట్ ఫిలింగా రూపొందిన ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నట విశ్వరూపం చూడబోతున్నారు. బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, ఆయన క్లాస్ టేకింగ్‌తో ఈచిత్రం బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలవబోతుంది. ప్రపంచ స్థాయి నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈ ప్రాజెక్టను ఎంతో అత్యున్నతంగా హై బడ్జెట్‌తో నిర్మించారు. డిసెంబరు 5న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ ఈ సినిమా విషయంలో నేను థాంక్స్ చెప్పుకోవాల్సింది నిర్మాతలకు.. వాళ్లు లేకుంటే, వాళ్ల సపోర్ట్ లేకుండా ఈ సినిమా సాధ్యపడేది కాదు. ఈ చిత్రాన్ని బాలీవుడ్‌లో విడుదల చేస్తున్న అనిల్ తడానిజీ, భరత్ భూషణ్‌లకు థ్యాంక్స్. పుష్ప చిత్రాన్ని కోవిడ్ టైమ్‌లో చాలా ఛాలెంజ్‌లు ఫేస్ చేసి చేయాల్సి వచ్చింది. ఈ సందర్భంగా నా టెక్నిషియన్ల అందరికి కృతజ్ఞతలు. నా చిన్ననాటి స్నేహితుడు నాకెరీర్‌లో ఎన్నో సూపర్‌హిట్ సాంగ్స్ ఇచ్చిన దేవిశ్రీ ప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. రష్మిక మందన్నా మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల ఈప్రయాణంలో ఎన్నో ఎమోషన్స్ వున్నాయి. పుష్ప దిరైజ్‌లో నా పై చిత్రీకరించిన తొలి సన్నివేశం నాకు ఇంకా గుర్తుంది. ఈ సినిమాలో అవకాశం వచ్చినప్పుడు అల్లు అర్జున్‌తో యాక్ట్ చేయడం అనగానే.. ఎలా రియాక్ట్ అవ్వాలో అర్థం కాలేదు. చాలా నెర్వస్ అయ్యాను. కానీ ఈ రోజు అల్లు అర్జున్ ఫ్యామిలీ మెంబర్‌గా ఉన్నాను. లాట్ ఆఫ్ ఎమోషన్స్ ఈ సినిమా చిత్రీకరణలో వున్నాయి. ఈ ఐదు సంవత్సరాల ప్రయాణం ఎంతో బాండింగ్ ఏర్పడింది అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, హ్యూజ్ రెస్పాన్స్ ఎక్కడి వెళ్లినా అనూహ్యమైన రెస్పాన్స్ వస్తుంది. వీ నెవర్ ఎక్స్‌పెక్టేట్‌డ్, ఇండియా మొత్తం ఎక్కడికి వెళ్లినా గొప్ప ఆదరణ లభిస్తుంది. టెక్నిషియన్స్ హార్డ్ వర్క్ చేస్తున్నారు. ఈ చిత్రం కోసం దర్శకుడు సుకుమార్ రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నారు. ఇప్పుడు కూడా ఆయన బెస్ట్ అవుట్‌పుట్ ఇవ్వాలని వర్క్ చేస్తున్నారు. ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ అద్భుతమైన సంగీతం ఇచ్చాడు. కూబా ఫోటోగ్రఫీ మిమ్ములను మెస్మరైజ్ చేస్తుంది అన్నారు. అల్లు అర్జున్ స్వాగ్..తో ఈసినిమా వైల్డ్ ఫైర్‌గా మారిందని ఏఏ ఫిలింస్ అధినేత అనిల్ తడాని తెలిపారు. మైత్రీ మూవీస్‌తో పుష్ప చిత్రంతో తమ అసోసియేషన్ స్టార్ట్ అయ్యిందని, పుష్ప2తో తమ మైత్రీ మరో లెవల్‌కు వెళ్లిందని, సుకుమార్ లాంటి డేడికేటెడ్ దర్శకుడు ఈ సినిమాను అత్యంత భారీగా, అద్భుతంగా తీర్చిదిద్దుతున్నాడు.



# 'నభా నటేష్'కు ఔట్ లుక్ అవార్డు

బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ నభా నటేష్ మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. స్టైల్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్‌గా ఔట్ లుక్ అవార్డ్ గెల్చుకున్నారు. స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ చేతుల మీదుగా నభా ఈ అవార్డ్ స్వీకరించారు. గ్లామర్‌తో పాటు పర్ ఫార్మెన్స్‌తో మెప్పించగల హీరోయిన్‌గా పేరున్న నభా నటేష్‌కు ఈ అవార్డ్ వెల్ డిసర్వ్‌డ్ అని అనుకోవచ్చు. స్టైల్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్‌గా ఔట్ లుక్ అవార్డ్ గెల్చుకున్న నభా నటేష్ ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నభా లేటేస్ట్‌గా తెలుగులో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా మూవీస్ చేస్తోంది. నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు మూవీలో నభా నటేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌లో ఉంది. అలాగే రీసెంట్ గా నాగబంధం అనే పాన్ ఇండియా మూవీని స్టార్ట్ చేసింది. ఈ రెండు చిత్రాలతో నభా నటేష్ మరోసారి అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ ఆమె ఖాతాలో ఉన్నాయి.



అనన్య పాండే నయా లుక్



# అమెజాన్ ప్రైమ్ 'ది రానా దగ్గుబాటి' షో హల్‌చల్

టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిన మొదటి ఎపిసోడ్ తరువాత ప్రైమ్ వీడియో ది రానా దగ్గుబాటి షో రెండవ ఎపిసోడ్‌లో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల సందడి చేశారు. సరదా సంభాషణ, లాఫ్ అవుట్ లౌడ్ మూమెంట్స్, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన జర్నీ షేర్ చేశారు. సాంప్రదాయ టాక్‌షో ఫార్మాట్‌ని బ్రేక్ చేసిన ఈ షో వీక్షకులని కట్టిపడేసింది. సిద్ధూ, రానా.. శ్రీలీలని తన బాలీవుడ్ అరంగేట్రం గురించి ప్రస్తావించారు. అధికారిక ప్రకటన ఇంకా ఉండటంతో, శ్రీలీల చాలా విషయాలు వెల్లడించకుండా ఉండటానికి ప్రయత్నించింది. కానీ రానా ఒత్తిడితో చివరికి అది నిజం. నేను బాలీవుడ్‌లో పనిచేయడం ఇదే తొలిసారి. ఇది కొత్త, విభిన్నమైనది అని చెప్పారు. శ్రీలీల ఇటీవల అల్లు అర్జున్ నటించిన పుష్ప 2ఎలక్ట్రిఫైయింగ్ డ్యాన్స్ నంబర్ కిస్సిక్‌లో తన అద్భుతమైన పెర్ఫార్మెన్స్‌తో అలరించారు. బాలీవుడ్‌లో ఎంతోఆసక్తిగా ఎదురుచూస్తున్న అరంగేట్రం చూసేందుకు ఇప్పుడు అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు. రానా తాను హాజరయ్యే గ్యాదరింగ్స్‌లో శ్రీలీల




తరచుగా హాజరుకావడం గురించి ఆసక్తికరమైన విషయాలు చెప్పారు. నేను వెళ్ళే ప్రతి పెళ్ళికి నిన్ను, మీ అమ్మని చూస్తుంటాను, నా కజిన్స్ నిన్ను వాళ్ళ చెల్లి అని పిలవడం విన్నాను. అనగా, శ్రీలీల స్పందిస్తూ, మేము మీ(రానా) స్వస్థలమైన కారంచేడుకి దగ్గరగా ఉన్న ఒంగోలు నుండి వచ్చాము. మేము సంక్రాంతికి తరచుగా వెళ్తుంటాం అని చెప్పారు. స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రానా దగ్గుబాటి హోస్ట్‌గా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్, క్రియేటర్‌గా రూపొందించిన అన్ స్క్రిప్ట్ తెలుగు ఒరిజినల్ ఎనిమిది ఎపిసోడ్‌ల సిరీస్‌లో దుల్కర్ సల్మాన్, నాగ చైతన్య అక్కినేని, సిద్ధు జొన్నలగడ్డ, శ్రీలీల,నాని, ఎస్.ఎస్. రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ వంటి అద్భుతమైన అతిథులు ఉన్నారు. ప్రతి శనివారం కొత్త ఎపిసోడ్‌లు రానుంది. రానా దగ్గుబాటి షో రెండవ ఎపిసోడ్ శనివారం, నవంబర్ 30న ప్రత్యేకంగా భారతదేశంలోని ప్రైమ్ వీడియోలో, ప్రపంచ వ్యాప్తంగా 240కి పైగా దేశాలలో ప్రసారం అయింది.

# 'డ్రింకర్ సాయి' నుంచి లిరికల్ సాంగ్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. డ్రింకర్ సాయి సినిమా నుంచి బాగి బాగి.. లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. బాగి బాగి.. లిరికల్ సాంగ్‌ను శ్రీ వసంత్ మంచి బీట్‌తో కంపోజ్ చేయగా, చంద్రబోస్‌క్యాచీ లిరిక్స్ అందించారు. జావెద్ అలీ ఎనర్జిటిక్‌గా పాడారు. ఈపాట ఎలాఉందో చూస్తే సర్రంటు కరెంటు షాక్ కొట్టినట్టు, నరాలు గుర్రాలై దౌడు తీసినట్టు, బుర్రంత గిర్రంటు సుట్టు తిరిగినట్టు, కిర్రెక్కి కిర్రాకు లవ్వు పుట్టినట్టు బాగి బాగి బాగి సూడరాదే కొంచెం ఆగి, బాగి బాగి బాగి గుండె కొట్టుకుందె కొంచెం ఆగి..అంటూ యూత్ ఫుల్ లవ్ సాంగ్‌గా ఆకట్టుకుంటుందీ పాట. ఈ సాంగ్‌లో హీరో ధర్మ చేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్ మెంట్స్ హైలైట్‌గా నిలుస్తున్నాయి. నటీనటులు: ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజప్రజ్వల్, తదితరులు. టెక్నికల్ టీమ్, కాస్ట్యూమ్ డిజైనర్స్ ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ. ఎస్ఎఫ్ఎక్స్: రఘు వీఎఫ్ఎక్స్: సుమరం రెడ్డి, ఆర్ట్: లావణ్య వేములపల్లి, కొరియోగ్రఫీ:భాను, మోయిన్, డీవోపీ: ప్రశాంత్ అంకిరెడ్డి, ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్, లైన్ ప్రొడ్యూసర్: లక్ష్మీ మురారి మ్యూజిక్: శ్రీ వసంత్, లిరిక్స్: చంద్రబోస్ పీఆర్‌ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) ప్రొడ్యూసర్స్: బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ రచన, దర్శకత్వం:కిరణ్‌తిరుమల శెట్టి.



# 'మోషన్' పోస్టర్ విడుదల

లైకా ప్రొడక్షన్స్ చిత్ర నిర్మాణ సంస్థ ఎన్నో గొప్ప సినిమాలను రూపొందిస్తూ తనదైన గుర్తింపును సంపాదించుకుంది. స్టార్ హీరోలు, దర్శకులతోనే సినిమాలు చేయటం కాకుండా, ఎంతో మంది న్యూ టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్‌కు సహకారాన్ని అందిస్తూ ఎంకరేజ్ చేస్తోంది. ఈ క్రమంలో ఇటీవల కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తనయుడు జాసన్ సంజయ్ దర్శకత్వంలో సినిమా చేయబోతున్నట్లు లైకా సంస్థ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అనౌన్స్‌మెంట్ సినీ ఇండస్ట్రీలో, సినీ ప్రేక్షకులు, మీడియాలో ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్నట్లు పలువురి నటీనటుల చుట్టూ అల్లుకున్న ఊహాగానాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ నేపథ్యంలో మూవీ మోషన్ పోస్టర్‌ను చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా విడుదల చేయడం అందరిలోనూ నూతనోత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా లైకా ప్రొడక్షన్స్ హెడ్ జికెఎం తమిళ్ కుమరన్ మాట్లాడుతూ 'ప్రారంభం నుంచి మంచి కథకులను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తూనే ఉంది. అందులో భాగంగానే జాసన్ సంజయ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తున్నాం. ఆయన తెరకెక్కించబోతున్న కథ, ఆయన నెరేషన్ విన్నప్పుడు డిఫరెంట్‌గా అనిపించింది. అన్నింటికంటే ముఖ్యంగా, పాన్‌ఇండియా దృష్టిని ఆకర్షించే ప్రధానమైన పాయింట్ ఉంది. మనం ఎక్కడా పోగొట్టుకున్నామో అక్కడే వెతకాలి అనటాన్ని మనం చాలా సందర్భాల్లో వినే ఉంటాం. కానీ దాని కోసం మనం ఏం వెచ్చిస్తామనేదే ప్రధాన పాయింట్‌గా సినిమాను తెరకెక్కించబోతున్నారు. ఈ చిత్రంలో తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకులకు సుపరి చితుడైన సందీప్ కిషన్ ఇందులో కథానాయకుడిగా నటిస్తున్నారు. ఈ సరికొత్త కాంబో ప్రేక్షకులకు సరికొత్త అనుభవాన్నిస్తుందని మేం భావిస్తున్నాం అన్నారు. సినిమాకు సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల గురించి మాట్లాడుతూ తమన్ సినిమాకు సంగీతాన్ని అందించబోతున్నారు. ఇంకా ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులతో చర్చలు జరుపుతున్నాం. త్వరలోనే వారి వివరాలను తెలియజేస్తాం. 2025 జనవరి నుంచి సినిమా షూటింగ్‌ను స్టార్ట్ చేయబోతున్నాం అని తెలిపారు.




# 'మ్యాక్స్' కమింగ్ ఫర్ రిలీజ్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ మూవీ మ్యాక్స్. వరలక్ష్మీ శరత్‌కుమార్, సునీల్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ బ్యానర్స్‌పై కలైపులి ఎస్ థాను నిర్మించారు. విజయ్ కార్తికేయా దర్శకత్వం వహించారు. మ్యాక్స్ చిత్రం తెలుగులో డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. మ్యాక్స్ చిత్రంలో అర్జున్ మహాక్షయ్ అనే పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కిచ్చా సుదీప్ కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఈసినిమా టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. తెలుగులో మ్యాక్స్ సినిమాపై హై ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి. నటీనటులు: కిచ్చా సుదీప్, వరలక్ష్మీ శరత్ కుమార్, సునీల్, సంయుక్త హోర్నడ్, సుకృతి వాగల్, అనిరుధ్ భట్, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: శేఖర్ చంద్ర, ఎడిటింగ్: ఎస్ఆర్ గణేష్ బాబు, మ్యూజిక్: అజనీష్ లోకనాథ్, బ్యానర్స్: వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్, పీఆర్‌ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) నిర్మాత: కలైపులి, ఎస్. థాను.



# తెలుగులో 'పా..పా..'గా తమిళ బ్లాక్ బస్టర్ 'డా..డా'

తెలుగు తెరపైకి ఓ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామా రాబోతోంది. తమిళ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ డా..డా మూవీ తెలుగులో పా.. పా.. టైటిల్‌తో జెకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై, నిర్మాత నీరజ కోట విడుదల చేయబోతున్నారు. డిసెంబర్ 13న ఈ చిత్రాన్ని ఆంధ్ర, తెలంగాణతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా థియేటర్‌లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. గత ఏడాది తమిళంలో డా..డా మూవీ సెన్సేషనల్ హిట్ సాధించింది. కవిన్, అపర్ణ దాస్ ప్రధాన పాత్రదారులుగా, డైరెక్టర్ గణేష్ కె బాబు తెరకెక్కించిన డా..డా చిత్రం తమిళ ఆడియన్స్‌ని విపరీతంగా ఆకట్టుకుంది. కోలీవుడ్ ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్‌లకు కాసుల వర్షం కురిపించింది. అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సుమారు 30 కోట్లు వసూళ్ల సాధించి బ్లాక్ బస్టర్ విజయాన్ని నమోదు చేసుకుంది. తండ్రి కొడుకుల సెంటిమెంట్‌తో తెరకెక్కి తమిళంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన డా..డా చిత్రం పా.. పా.. పేరుతో తెలుగు ప్రేక్షకులను కూడా బాగా ఆకట్టుకుంటుందని నిర్మాత నీరజ కోట తెలిపారు. కామెడీ, భావోద్వేగం, ప్రేమ.. ఇవన్నీ సరైన స్థాయిలో మిక్స్ చేసిన ఈ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామా.. తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా కనెక్టు అవుతుందని, బ్లాక్‌బస్టర్ అవ్వడం ఖాయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంజీఎం సంస్థ నుంచి అచ్చిబాబు విడుదల చేయబోతున్నారని చెప్పారు.



నిర్మాత: నీరజ కోట,హీరో: కవిన్, హీరోయిన్: అపర్ణా దాస్, నటీనటులు: భాగ్యరాజా, వీటీవీ గణేష్, ఐశ్వర్య, ప్రదీప్ శక్తి,మ్యూజిక్: జెన్ మార్టిన్.

1-12Pg5exHMNWJQE.qxd:1-12Pg5exHMNWJQE.qxd 01/01/01 9:09 AM Page 1



# వయనాడ్ ప్రజల సంక్షేమానికి నిరంతర కృషి

**కోయ్‌కోడ్ బహిరంగసభలో ఎంపి ప్రియాంక గాంధీ**



**కోజికోడ్, నవంబరు 30:** వాయనాడు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని, పార్లమెంటులో వాయనాడు నియోజకవర్గ గొంతుకనవుతానని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ఎంపి ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. అద్వితీయ మెజార్టీతో నియోజకవర్గ ఎంపిగా గెలిచిన ప్రియాంక ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు రెండు రోజుల పర్యటనకు వాయనాడు వచ్చారు. వాయనాడు ప్రజల భవిష్యత్తుకోసం పనిచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. శక్తివంచన లేకుండా తన నియోజకవర్గ ప్రజల మేలుకోసం పనిచేస్తానన్నారు. నియోజకవర్గపరిధిలోని నిలంబూర్, వాండూర్, ఎడవన్న ప్రాంతాల్లో ఆమెకు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. దేశంలోనే అత్యధిక మెజార్టీతో తనను గెలిపించారని అందుకు వాయనాడు ప్రజలకు సర్వదా రుణపడి ఉంటానన్నారు. ప్రజాస్వామ్య విధానాలకు తూట్లుపొడుస్తున్న బిజెపి ఎంత ప్రయత్నించినా ప్రజలు తనకు అండగా నిలవడంతో ఇక్కడ కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకోలేకపోయిందన్నారు. వయనాడు ఉప ఎన్నికల్లో తనకు ప్రజలు 11 లక్షల మెజార్టీ ఇచ్చారని అందుకు రుణపడి ఉంటానన్నారు. తాను వాయాడు ప్రజలనుంచి విడిపోలేదని, రాయ్‌బరేలి ఎంపిగా ఉన్నా కూడా వాయనాడు ప్రజల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతూనే ఉంటానని బరేలి ఎంపి రాహుల్‌గాంధీ వెల్లడించారు. ప్రజలకు ఎంతో మేలుచేయాలని ఆశగా ఉన్నప్పటికీ అధికారంలోకి రాలేకపోయామని, ఆస్థాయిలో తనకు సాధ్యం కాకపోవచ్చని ఇండియా కూటమి నేత రాహుల్‌గాంధీ అన్నారు. అయినాకూడా ప్రజల సంక్షేమానికినిరంతరం పోరాడుతూనే ఉంటాన్నారు. ఆదానిపై అమెరికా ప్రభుత్వం అభియోగాలు మోపినా ప్రధాని మోడీ మాత్రం ఆయన్ను ప్రత్యేకంగా చూస్తున్నారని విమర్శించారు. కేరళలోని వాయనాడు స్థానానికి తన సోదరి ప్రియాంక విజయాన్ని పురస్కరించుకుని కోయ్‌కోడ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో తన సోదరితో కలిసి రాహుల్ పాల్గొన్నారు. వయనాడు ప్రజలపై ప్రధానిమోడీ వివక్ష చూపిస్తున్నారని, మీడియా, సిబిఐ ఈడీ ఆదాయపు పన్నుశాఖలను మోడీ తన అధీనంలో ఉంచుకున్నారన్నారు. అవేవీ మావద్దలేవని అందుకే ప్రజల తరపున ప్రభుత్వంతో కొట్లాడాలని ఈ నియోజకవర్గ ఎంపి నా సోదరి ప్రియాంకకు, యుడిఎఫ్ కూటమి నేతలకు చెపుతున్నానన్నారు. వాయనాడు విపత్తులో ప్రాణాలుకోల్పోయిన కుటుంబాలకు న్యాయం జరిగేంత వరకూ తమ పోరాటం ఆగదని, ఆదాని సంస్థలకు వేలకోట్ల ప్రయోజనం కలిగించిన మోడీ వాయనాడు ప్రజలను మాత్రం చిన్నచూపు చూస్తున్నారని, అభివృద్ధికి అడ్డుపడుతున్నారన్నారు. వాయనాడు మృతులకు ఇద్దరు ఎంపిలు శ్రద్ధాంజలి ఘటించారు.



## 'మహా' సిఎం రేసులో కొత్తపేరు

### వెలోగులోకి కేంద్ర మంత్రి మురళీధర్ మోహోల్

**ముంబయి,నవంబరు 30:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై ఏర్పడిన ప్రతిష్టంభన తొలగకపోవడం పార్టీల్లో నిరాశ పెరగడం ఏక్‌నాథ్‌షిండే నిరసనల నేపథ్యంలో ఇపుడు కొత్తపేరు తెరపైకి వస్తోంది. పొమ్మనలేక పొగ బెడుతున్నారని షిండే వర్గీయులు ధ్వజమెత్తు తున్నారు. సీఎం లేదా తాను కోరిన పోస్టులు ఇవ్వనిపక్షంలో మహారాష్ట్రలోను, కేంద్రంలోను తాను బయటినుంచే మద్దతిస్తానని తెగేసి చెప్పిన షిండే తన స్వగ్రామానికి వెళ్లిపోయారు. ఇపుడు భవిష్యత్ కార్యాచరణ కూడా ప్రకటిస్తా మంటూ షిండేసేన నేతలు చెపుతున్నారు. ఈక్రమంలో బిజెపి కొత్తపేరును బైటికి తెచ్చారు. బిజెపి పూణె ఎంపి ప్రస్తుత పైరవిమానయా నశాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ పేరు తెరపైకి వచ్చింది. మహారాష్ట్ర సీఎంగా ఆయన బాధ్యతలు స్వీకరిస్తారన్న వార్తలు వచ్చాయి. అయితే తాను సీఎంరేసులో లేనని, తనపేరు ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా కల్పితమేనని ఆ మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పదవి అభ్యర్థిని బిజెపి పార్లమెం టరీ బోర్డు నిర్ణయిస్తుందని, సోషల్‌మీడియా కాదన్నారు. తమ నాయకుడు ఫడ్నవిస్ నాయ కత్వంలో మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి పోరాడి విజయం సాధించిందని మురళీధర్ అన్నారు. ఎన్నికల్లోప్రజలు చరిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారన్నారు. కాగా షిండేను సీఎంగా కొనసాగించేందుకు బిజెపి విముఖత వ్యక్తం చేయడంతో ఆయన అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం ఉధృతం అయింది. ఈనేపథ్యంలో మురళీధర్, వినోద్ తావ్డే రాధాకృష్ణ విఖేపాటిల్ వంటి ప్రత్యామ్నాయ పేర్లను అగ్రనాయకత్వం పరీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం పదవికి పోటీలో ఉన్న ఫడ్నవిస్‌కు బిజెపి జాతీయ అధ్యక్షపదవి కేటాయిస్తారన్న వార్తలు కూడా ఇపుడు వెలుగులోకి వచ్చాయి.



## వారణాసి కంటోన్మెంట్ స్టేషన్‌లో అగ్నిప్రమాదం

### 200పైగా టూవీలర్ల దగ్ధం

**వారణాసి, నవంబరు 30:** నగరంలోని కంటోన్మెంట్‌రైల్వేస్టేషన్ బయట పార్కింగ్‌స్టాండ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు 200కి పైగా టూవీలర్లు దగ్ధం అయ్యాయి. అయితే ప్రాణహాని లేదని అధికారులు వెల్లడించారు. ఒకటోనెంబరు ప్లాట్‌ఫామ్‌వద్ద ఉన్న పార్కింగ్ స్టాండ్‌లో ఈప్రమాదం జరిగింది. సంఘటన జరిగిన వెంటనే ఆర్పీఎఫ్,ప్రభుత్వ రైల్వే పోలీసులు, అగ్నిమాపక అధికారులు స్పాట్‌కు పరుగులుతీసారు. మంటలను అదుపుచేసినా సుమారు 200కిపైగా వాహనాలు కాలి బూడిద అయ్యాయి. రైల్వే అదనపు డివిజనల్‌మేనేజర్ లాల్జీ చౌదరి ఈసంఘటన పట్ల విచారం వ్యక్తంచేసారు. పార్కింగ్ స్టాండ్ కేవలం రైల్వే ఉద్యోగులకోసం ఏర్పాటుచేసామని ఈప్రమాదం వల్ల ఉద్యోగులబళ్లు కాలిపోయి అపారనష్టం కలిగిందన్నారు. అయితే ఎవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని, ప్రాణనష్టం లేదని చౌదరి అన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తుకోసం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసామని నివేదికరాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. బహుశా షార్ట్ సర్క్యూట్‌వల్ల ఈప్రమాదం జరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

## బంగ్లాదేశ్ రోగులకు చికిత్స చేయం

### కోల్‌కతా ఆస్పత్రి కీలక నిర్ణయం

**కోల్‌కతా, నవంబరు 30:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఓ ఆస్పత్రి కీలక నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్ రోగులకు చికిత్స చేయబోమని స్పష్టం చేసింది. పొరుగు దేశంలోని మైనారిటీ హిందువులపై దాడులు, భారత దేశ జెండాను అవమానించడాన్ని తీవ్రంగా పరిగణించినట్లు పేర్కొంది. మానిక్‌తలా ప్రాంతంలోని జెఎన్ రే ఆస్పత్రి అధికారి సుభ్రాంషు భక్త్ శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. 'ఈ రోజు నుంచి నిరవధిక సమయం వరకు బంగ్లాదేశ్ రోగులకు చికిత్స కోసం చేర్చుకోబోమని మేం నోటిఫికేషన్ జారీ చేశాం. భారతదేశం పట్ల వారు చూపిన అవమానాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నాం' అని ఆయన అన్నారు. కాగా, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో భారత్ ముఖ్యమైన పాత్ర పోషించిందని సుభ్రాంషు భక్త్ గుర్తు చేశారు. అయినప్పటికీ భారత్ వ్యతిరేక భావాన్ని వారు ప్రదర్శిస్తున్నారని, త్రివర్ణ పతాకాన్ని అవమానించారని విమర్శించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులపై అకృత్యాలకు నిరసనగా నగరంలోని ఇతర ఆస్పత్రులు కూడా ఇలాంటి నిర్ణయం తీసుకోవాలని సుభ్రాంషు భక్త్ పిలుపునిచ్చారు. బంగ్లాదేశీయులకు చికిత్స చేయకూడదన్న తమ నిర్ణయానికి ఇతర ఆస్పత్రుల మద్దతు ఉంటుందని తెలిపారు. అలాగే ఇతర ఆస్పత్రులు కూడా ఇలాంటి చర్యలు తీసుకుంటాయని తాము ఆశిస్తున్నామని అన్నారు.

## ఎటిఎంలో వర్షపు నీరు.. డబ్బులు డ్రా చేసుకోవాలని వెళ్లిన వ్యక్తి ఎలక్ట్రిక్ షాక్‌తో మృతి



**చెన్నై, నవంబరు 30:** ఫెయింజల్ తుపాను కారణంగా తమిళనాడు వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. దాంతో ప్రజాజీవనం అస్తవ్యస్తంగా ఉంది. ఈ క్రమంలో చెన్నైలోని ఓ ఎటిఎంకు వెళ్లిన వ్యక్తి కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. అతడి మృతదేహం వర్షపు నీటిలో తేలియాడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నైకి చెందిన ఓ వ్యక్తి డబ్బులు విత్ డ్రా చేయడానికి స్థానిక ఎటిఎంకు వెళ్లాడు. అందులో అప్పటికే వర్షపు నీరు చేరి ఉండటంతో విద్యుదాఘాతానికి గురయి అక్కడికక్కడే మృతి చెందాడు. వర్షపు నీటి తాకిడి ఎక్కువగా ఉండడంతో అతడి మృతదేహం నీటిలో తేలుతూ ఎటిఎం బయటకు కొట్టుకువచ్చినట్లు స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. విద్యుదాఘాతం వల్లే అతడు మృతి చెంది ఉంటాడని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. బంగాళాఖాతంలో వాతావరణ పరిస్థితులు అనూహ్యంగా మారడంతో తీవ్ర వాయుగుండం తుపానుగా మారింది. పుదుచ్చేరి, తమిళనాడు తీరాలవైపు బలంగా దూసుకొస్తున్న ఈ ఫెయింజల్ తుపాను మరి కొన్ని గంటల్లో తీరాన్ని తాకే అవకాశం ఉంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. బలమైన ఈదు రుగాలులు, భారీ వర్షాలు కురుస్తుండటంతో శనివారం రాత్రి 7గంటల వరకు తాత్కాలికంగా మూసి వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. శనివారం సాయంత్రానికి ఈ తుపాను కారైకాల్, మహాబలిపురం మధ్య తీరం దాటొచ్చని చెన్నై వాతావరణ కేంద్రం అంచనా వేస్తోంది. తీరం దాటేటప్పుడూ ఉధృతంగా ఉండే అవకాశం ఉం దని హెచ్చరిస్తున్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ప్రభుత్వం సూచించింది.




## అనుమానాలుంటే ఆఫీసుకురండి

### ఎన్నికల ఆరోపణలపై కాంగ్రెస్‌తో సిఇసి

**న్యూఢిల్లీ, నవంబరు 30:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అనుమానాలు వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఇసి స్పందించింది. ఆ అనుమానాలు నివృత్తి చేసుకునేందుకు డిసెంబర్ 3న కాంగ్రెస్ ప్రతినిధులు రావాలని ఆహ్వానించింది. ఎన్నికలు ప్రతి దశలోనూ పారదర్శకంగా జరిగాయి. వారి చట్టపరమైన ఆందోళనలను మేం పరిశీలిస్తాం. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల బృందం అనుమానాలు విన్న తర్వాత రాతపూర్వక సమాధానం ఇస్తాం అంటూ హస్తం పార్టీ బృందాన్ని ఇసి ఆహ్వానించింది. మహారాష్ట్ర ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు చోటుచేసుకుంటున్నాయంటూ కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. వ్యక్తిగతంగా హాజరూ తమ అనుమానాలు తెలియచేస్తామని కోరింది. ఈ క్రమంలోనే ఇసి నుంచి పిలుపు వచ్చింది. ఇటీవల వెల్లడైన మహా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి భారీ విజయాన్ని సాధించింది..

## మహారాష్ట్ర ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

### మహాయుతిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎన్సీపి అధినేత శరద్ పవార్



**ముంబయి, నవంబరు 30:** ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో అధికార మహాయుతి తీరుపై ఎన్సీపి అధినేత శరద్‌పవార్ విమర్శలు గుప్పించారు. దేశంలో ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా మహారాష్ట్ర ఎన్నికల్లో అధికార దుర్వినియోగం జరిగిందన్నారు. కొందరు నేతలు, మీడియా వర్గాలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా డబ్బులు ఖర్చుపెట్టిందని ఆరోపించారు. పార్లమెంటు, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఎప్పుడూ ఇలా జరగలేదని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఇవిఎంల వినియోగంలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ నిరసనకు దిగిన సామాజిక కార్యకర్త బాబా అధవ్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. బాబా అధవ్ సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే నివాసరమైన పూలే వాడలో మూడు రోజులు నిరసన చేపట్టారని, కాని ఇది మాత్రమే చాలదని పవార్ అన్నారు. ప్రజల్లో తిరుగుబాటు రాకపోతే ప్రజాస్వామ్యం నాశనమవుతుందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఇవిఎంలలో అవకతవకలు జరిగినట్లు ప్రతిపక్ష మహావికాస్ అఘాడి నేతలు ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై పవార్ మాట్లాడుతూ దేశ పగ్గాలు తమ చేతుల్లో ఉన్నావారు ఎన్నికల్లో జరగుతున్న అవకతవకలను పట్టించుకోవడం లేదన్నారు. వారికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుని చట్టాలు రూపొందించుకుంటున్నారని దుయ్యబట్టారు. ఈవిఎంలలో జరుగుతున్న అవకతవకల విషయంలో దేశవ్యాప్తంగా విస్తృతంగా చర్యలు జరుగుతున్నా విపక్షాలు పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తడానిఇ ప్రయత్నిస్తున్నా కేంద్రం తనకేమీ పట్టనట్లు వ్యవహరి స్తోందన్నారు.

## ఇరాక్ నుంచి ఇజ్రాయెల్‌పైకి దూసుకొచ్చిన డ్రోన్లు.. నేలకూల్చిన సైన్యం



**జెరూసలేం, నవంబరు 30:** ఇజ్రాయెల్–హెజ్‌బొల్లాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చినా నేటికీ ఉల్లంఘనలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా ఇరాక్ వైపు నుంచి ఇజ్రాయెల్‌లోకి రెండు డ్రోన్లు దూసుకొచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. మధ్యధరా సముద్రంలోని నేవీ మిస్సైల్ బోటు సాయంతో వాటిని తమ మిలిటరీ దళాలు నేలకూల్చాయని తెలిపారు. అవి 'తూర్పు' నుంచే వచ్చాయని, ఇరాక్ వాటిని ప్రయోగించిందని చెప్పడానికి అదొక కోడ్ అని వివరించారు. కాగా డ్రోన్లు దూసుకొస్తున్న సమయంలో ఎలాంటి సైరన్లు మోగలేదని వెల్లడించారు. ఇటీవల ఇరాన్ నుంచి ఇజ్రాయెల్ వైపు దూసుకొచ్చిన మరో అనుమానిత డ్రోన్‌ను ఇజ్రాయెల్ వైమానిక దళం కూల్చివేసినట్లు వెల్లడించారు.

కాగా ఇజ్రాయెల్–హెజ్‌బొల్లాల మధ్య యుద్ధం నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లిన లెబనాన్ సరిహద్దు ప్రాంత్రాల ప్రజలు కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత తిరిగి తమ ప్రాంతాలకు ప్రయాణమయ్యారు. దీనిపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ స్పందిస్తూ లెబనాన్ దక్షిణ భాగంలోని సరిహద్దు ప్రాంత ప్రజలకు హెచ్చరికలు చేసింది. సురక్షిత ప్రాంతాలకు వెళ్లిన వారు కాల్పుల విరమణకు సంబంధించిన తదుపరి నివేదిక వచ్చే వరకు తమ సొంత గ్రామాలకు తిరిగి రావద్దని పేర్కొంది. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం, ఐడిఎఫ్ ఈ గ్రామాల నుంచి వైదొలగడానికి 60 రోజుల సమయం ఉంది.

## విదేశాల్లో ఉన్న విద్యార్థులను వెనక్కి రమంటున్న వర్సిటీలు

### ట్రంప్ ఇమ్మిగ్రేషన్ పాలసీతో చిక్కులంటున్న మేధావులు

**మసాచుసెట్స్, నవంబరు 30:** అమెరికా కొత్త అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ బాధ్యతలుచేపట్టే లోపు విదేశీ విద్యా ర్థులకు వీసా సమస్యలు తలెత్తే ప్రమా దం ఉన్నందున వెం టనే వెనక్కి వచ్చేయా లని యూని వర్సి టీలు పేర్కొంటున్నాయి. జనవరి 20వ తేదీ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ అమలు చేసే ఇమ్మిగ్రేషన్ పాలసీ వల్లచిక్కులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసాయి. కొన్ని దేశాలకు ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతుండటంతో ప్రస్తుతం విదేశాల్లో ఉన్న తమ విద్యార్థులు, ఉద్యోగులు కూడా వెంటనే తిరిగి రావాలని కోరుతున్నాయి. ఈమేరకు అమెరికాలోని చాలా యూనివర్సిటీలు గైడ్‌లైన్స్ కూడా జారీచేసాయి. దేశంలో ప్రభుత్వం మారుతున్నపుడు పాలనకు సంబంధించి మార్పులుచోటుచేసుకోవడం సహజం అని మసా చుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసోసి యేట్ డీన్ డేవిడ్ ఎల్వెల్ అన్నారు. వలసవిధానంపై ట్రంప్ దృఢంగా ఉన్నారని, ఎన్నికల ప్రచారంలో కూడా ఇదే విషయంపై హామీలు ఇవ్వడంతో వలసజీవుల్లో ఆందోళన పెరిగిందని అన్నారు. ఈ క్రమంలో కొత్తప్రభుత్వం తీసుకో బోయే నిర్ణయాలతో విదేశీ విద్యార్థుల వీసా స్టేటస్‌పై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అందుకే ప్రస్తుతం విదేశాల్లో ఉన్న తమ విద్యా ర్థులను జనవరి 20లోగా తిరిగి వచ్చేయాలని సూచించినట్లు డేవిడ్ తెలిపారు.

## బంగ్లా హిందు మైనార్టీలపై దాడులు: ఆర్‌ఎస్‌ఎస్ ధ్వజం

**న్యూఢిల్లీ, నవంబరు 30:** బంగ్లాదేశ్‌లో హిందువుల మైనార్టీలపై జరుగుతున్న దాడులపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కలవరం వ్యక్తంచేసింది. మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ప్రేక్షకపాత్రతో ఉందని ఆక్షేపించింది. నిస్సహాయత కారణంగా తమ స్వీయరక్షణకోసం బంగ్లాదేశ్ హిందువులు ప్రజాస్వామ్యయుతంగా తమ గళాన్ని వినిపిస్తున్నారని ఆర్‌ఎస్‌ఎస్ వెల్లడించింది. ఆస్వరాన్ని అణిచివేసేందుకు చట్ట వ్యతిరేక మార్గాలను అనుసరించడం కనిపి స్తోందని విమర్శించింది. ఇస్కాన్ ప్రచారకర్త చిన్మయ్‌కృష్ణదాస్ అరెస్టు అన్యాయమని వెంటనే ఆయన్ను విడుదలచేయాలని బంగ్లా ప్రభుత్వాన్ని ఆర్‌ఎస్‌ఎస్ డిమాండ్‌చేసింది. హిందువులపై జరుగుతున్న దాడులు వెంటనే కట్టడిచేయాలని కోరింది. మైనార్టీలు ఎదుర్కొంటున్న పరిస్థితులను నిరోధించే ప్రతి ప్రయత్నాన్ని కొన సాగించాలని, ఆదిశగా అంతర్జాతీయ మద్దతు కూడగట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వానికి పిలుపునిచ్చింది. క్లిష్టసమయంలో బంగ్లా బాధితులకు భారత్ అంతర్జాతీయ సమాజం సంఘీభావంగా నిలబడాలని కోరింది. బంగ్లాదేశ్‌జెండాను అగౌరవపరిచారన్న ఆరోపణ లపై కృష్ణదాస్‌ను ఢాకా పోలీసులు అరెస్టు చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ అరెస్టును వ్యతిరేకిస్తూ అక్కడి హిందువులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. ఈ నిరసనల్లో ఒక న్యాయవాది మరణించడంతో ఇస్కాన్‌ను నిషేధించాలని ఒక న్యాయవాది వేసిన పిటిషన్‌నున బంగ్లాలోని ఢాకా హైకోర్టు కొట్టివేసింది. అయితే దేశంలో ఇస్కాన్ ఇటీవలి కార్యకలాపాలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందో నివేదిక ఇవ్వాలని అటార్నిజనరల్‌కు ఆదేశాలిచ్చిందని అక్కడి మీడియాలో వార్తలు వచ్చాయి.

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-12-24) అనంతపూర్ - సుభాష్ రోడ్; PGA7SGL9225763, 9239452, 9357706. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL9183631, 9203395, 9282305, 9294668, 9319737, 9370895, 9370421, 9391124, 9414898, 9471179, 9488863. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL9349245. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL9331258, 9388028, 9467661. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL9256436, 9358449, 9423090, 9469245. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL9272010, 9299769, 9299547, 9372446, 9390762, 9404999, 9453100. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL9239640, 9508646. వైజాగ్ - కంచరపాలెం; PI54SGL9474963, 9474547, 9481598. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL9306354, 9431372, 9448141, 9453530, 9500850. (13-12-24) నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PE01SGL9178382, 9199916, 9240130, 9317074, 9388424, 9387767, 9394023, 9406327, 9428196, 9453402, 9457986, 9488068. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL9178993, 9230737, 9248050, 9240685, 9277357, 9291270, 9358413, 9390562, 9403970, 9443345, 9455559, 9470947, 9508279. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL9444291, 9443982, 9453908, 9495622. శృంగవరపు - కోట; PBW6SGL9258987, 9299786, 9407746, 9509760, 9510684. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL8877758, 9178255, 9269903, 9293095, 9299528, 9348392, 9416758, 9486597. వైజాగ్-మధురవాడ; PI93SGL9202663, 9206507, 9279552, 9279360, 9279604, 9279431, 9279793, 9279032, 9481918, 9493725. వైజాగ్ - పెందుర్తి; PI92SGL9178508, 9179273, 9188999, 9191339, 9191205, 9188869, 9204011, 9228726, 9244854, 9244997, 9270378, 9267115, 9375394, 9389117, 9405259, 9430241, 9430482, 9455129, 9481684, 9495483, 9499282, 9501832, 9508084. (14-12-24) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL9293143, 9334350, 9333660, 9334460, 9442233. గుడివాడ; P563SGL6282590, 9258666. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL9229219, 9230268, 9268127, 9370942, 9394388, 9430457, 9441287, 9481993. సుళ్ళూర్‌పేట-పాండు రంగ స్ట్రీట్; PBW7SGL9206151, 9199682, 9225730, 9322909, 9316739, 9371278, 9483617, 9506656. తుణి - సినిమా రోడ్; PBW9SGL9195014, 9202487, 9416507, 9435420, 9502410, 9495575, 9502579, 9501796, 9496792, 9500294. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL8926195, 9343574. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL9277574, 9294280, 9389928, 9458860, 9513748. వైజాగ్-కూర్మన్నపాలెం; PI57SGL9184506, 9248293, 9289934, 9356390, 9386202, 9469972, 9483152, 9495409, 9510031, 9511886. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL9180771, 9226488, 9318813, 9445601, 9498359. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL9214420, 9253266, 9390586, 9431442, 9473698, 9483077, 9497452. (16-12-24) చీరాల - సంత బజార్; PEJ9SGL9239564, 9266494, 9415176, 9470636, 9470799. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కల్; P6Q8SGL8871644, 8903662, 9254515, 9258936, 9278861, 9323344, 9320001, 9467836, 9488051. మార్కాపూర్; PW03SGL7268576, 7966954, 8225849, 8225183, 9507524. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL9489493. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 9183504, 9201768, 9229626, 9346416, 9361953, 9372361. విజయవాడ - భవానీపురం; PMB1SGL9206332, 9226543, 9245538, 9278822, 9454619, 9468349, 9508107. వైజాగ్ - బీజీఎల్; P408SGL9213107, 9244548, 9270958, 9266114, 9322608, 9360563, 9360000, 9470710, 9484992, 9482464, 9494545, 9510254. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL9195432, 9442506. వైజాగ్ - పెద్దవాల్టెర్; PI56SGL9206455, 9207841, 9207744, 9242475, 9369435, 9388192, 9416312, 9473873, 9471467. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL9181260, 9191240, 9207568, 9224462, 9292845, 9362797, 9370492, 9500202. (17-12-24) అమలాపురం - మైన్ రోడ్; PGC2SGL9264703, 9480854, 9480907. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL9328992, 9389869, 9389105. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL9178759, 9277232, 9277965, 9306249, 9302016, 9348227, 9421581, 9433082, 9440979, 9442935, 9455309, 9472068, 9471564. కాకినాడ-జగన్నాయిక్‌పూర్; PBW1SGL9213652, 9228502, 9244111, 9363515, 9395244, 9493942, 9499529, 9509543. కాశీబుగ్గ-కేటీ రోడ్; PEG5SGL9300813, 9345241, 9421529, 9472816. కర్నూల్-గాంధీ నగర్; PBW2SGL9316670, 9433012, 9495745. నెల్లూర్; P468SGL9247189, 9246860, 9387586, 9487331, 9481664. పీలేరు - కడప రోడ్; PEG3SGL9392782. రాజమండ్రి - దేవీ చౌక్; PBW3SGL9179942, 9290951, 9315919, 9332002, 9508580. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL9181490, 9214967, 9292841, 9344689, 9481857. తణుకు - వెలుపురు రోడ్; P6I4SGL9183550, 9244020, 9271103, 9301370, 9426839. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL8149793, 8846316, 9260689, 9375036. విఖియనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; PBX1SGL8969523, 8973007, 9177927, 9193159, 9190353, 9203771, 9215900, 9216396, 9302628, 9318540, 9318661, 9338910, 9335108, 9388887, 9418073, 9430639, 9479540, 9483410, 9499991, 9513464. విఖియనగరం-ఎంజీ రోడ్; PCZ4SGL9267153, 9392478, 9392572. (18-12-24) గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL8930548, 9330366. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL9316360, 9448233. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL9187618, 9272693, 9336629, 9388068, 9455727, 9483964, 9483638, 9506981. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL9182278, 9182343, 9188522, 9201037, 9208330, 9208223, 9208369, 9299971, 9315967, 9363399, 9363100, 9402010, 9494465. (19-12-24) ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL9205326, 9336074, 9372625, 9374446, 9416490, 9444447. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL9188495, 9206750, 9258826, 9257819, 9300718, 9348036, 9349913, 9458173. నరసారావు పేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL9202171, 9201916, 9202400, 9225211, 9246837, 9265570, 9302460, 9416347, 9487447, 9487238. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL8722970, 8965783. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL9252259, 9392655, 9392858, 9514011. విజయవాడ - గురునానక్ కాలోనీ; PGH4SGL9245624. విజయవాడ - రామవరపాడు; PMB5SGL9195038, 9206489. విజయవాడ- సత్యనారాయణపురం; PMB4SGL9394823, 9509237. (20-12-24): గూడూర్; P5N7SGL8708895. గుంతకల్ - వెజిటేబుల్ మార్కెట్; PBV9SGL9180980, 9393495, 9434975, 9481775. గుంటూర్ - కొత్తపేట; P73FSGL9443686. తెనాలి - గాంధి చౌక్; PEK2SGL9194943, 9454157. తిరుపతి; P442SGL9089508, 9287742, 9417309. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL9180348, 9178827, 9206229, 9254126, 9258004, 9346566.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

1-12Pg6exHMNWJQE.qxd:1-12Pg6exHMNWJQE.qxd 01/01/01 9:30 AM Page 1



# జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం




## 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

**ఒంగోలు, ప్రభాతవార్త** జిల్లా అభివృద్ధికి అవసరమైన అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి జిల్లా అన్ని విధాల ముందడుగు వేసేలా చర్యలు తీసుకుంటానని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ చెప్పారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన 20 సూత్రాల అమలు కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం ఆ వివరాలను మీడియాకు తెలియజేశారు. సమావేశంలో చర్చించిన అంశాలపై మూడు నెలల తరువాత మరో మారు సమీక్షించి పురోగతిని పరిశీలిస్తానన్నారు. సమాజంలోని అట్టడుగువర్గాల వారు కూడాఅభివృద్ధి సాధించేలా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వీటికి అవసరమైన మ్యాచింగ్ గ్రాండ్స్ విడుదల చేసి అభివృద్ధిని వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రయోజిత పథకాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే రెండు సార్లు సమీక్షించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో లఖ్‌పతి దీదీ పథకం విజయవంతంగా అమలవుతోందని,

మరింత మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని దినకర్ సూచించారు. ప్రస్తుతం జిల్లాలో లక్షా ఇరవై వేల మంది వరకు లఖ్‌పతి దీదీలు ఉన్నారని, ఈ సంఖ్యను రెండున్నర లక్షలకు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. వ్యవసాయంలో పిచికారి కోసం డ్రోన్‌లు వినియోగం పెంచాలని కేంద్రప్రభుత్వం దృష్టి సారించిందని, ప్రతి గ్రామ పంచాయతీలోనూ కనీసం ఒక డ్రోన్ అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో 5 లక్షల ఇళ్లకు విస్తరించేలా దృష్టి సారించాలని దినకర్ చెప్పారు. ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ క్రింద అవసరమైన సామాగ్రిని స్థానిక సరఫరాదారుల నుంచే సమకూర్చుకోవాలనేది ప్రభుత్వ ప్రాధాన్యమని ఆయన వివరించారు. జలజీవన్ మిషన్ అమృత్ పథకాలను విస్తృతంగా అమలు చేసి ప్రకాశం జిల్లాలో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గతంలో చేప్టిన పనులలో నాణ్యతాలోపానికి బాధ్యులైన వారిని చట్టం ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

# స్వర్ణముఖి నదిలో గంగమ్మకు హారతులు



**శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శతాబ్దాల క్రితం నిర్వహించిన 'గంగా హారతుల్ని' శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ప్రణాళికలతో ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి ఆలయాధికారులు, అర్చకులు, వేదపండితుల సారధ్యంలో గంగా హారతులను తప్పక నిర్వహించాలని ధృడ సంకల్పంతో చేపట్టారు. అయితే ఓ వైపు ఫెంగల్ తుఫానుతో శనివారం ఉదయం నుంచి ఎడతెరపిలేని వర్షం కురుస్తున్నప్పటికి అధికారులు మొక్కవోని మనోబలంతో సత్ సంకల్పంతో చేపట్టిన కార్యక్రమం విజయవంతం అయ్యింది. శాసనసభ్యుని నిర్ణయం జనం మదిలో ప్రత్యేక స్థానం సాధించారు. శనివారం రాత్రి ఇక్కడి జీవనది స్వర్ణముఖి నదిలో గంగమ్మకు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. కాశి, విజయవాడ కృష్ణానదిలో నిర్వహించే పవిత్ర హారతుల్ని ఇక్కడ పున: ప్రారంభింపజేశారు. పూర్వం రాయలసీమను రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు తన విజయయాత్రలో భాగంగా శ్రీకాళహస్తికి వచ్చినపుడు కార్తీక మాసం. ఆ రోజుల్లో స్వర్ణముఖి నదిలో హారతులు నిర్వహించే వారని ఆ హారతుల్లో శ్రీకృష్ణదేవరాయాలు కుటుంబసమేతంగా పాల్గొన్నారని స్థానికులు చెబుతారు. అయితే తరువాత కాలంలో ఈ ఉత్సవం దేవస్థానం నిర్వహించేది లేదు. 2019 నుంచి ఆలయంలో పురాతన కాలంలో నిర్వహించే పూజలు, సేవలకు సంబంధించి ఆరా తీశారు. క్షేత్ర పరిరక్షణ సమితిలోని వృద్ధులైన బ్రాహ్మణుల్ని విచారించారు. వారి సూచనలతో కార్తీక మాసం చివరి రోజు 'స్వర్ణమ్మ హారతులు' ఇవ్వటానికి నిర్ణయించారు. శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డు నుంచి స్వర్ణముఖి నది ప్రవహిస్తుంది. ఏడు కొండల్లో పుట్టి సముద్రంలో కలిసే జీవనది స్వర్ణముఖి శ్రీకాళహస్తి పట్టణాన్ని రెండుగా విభజిస్తుంది. ఈ నది ఒకప్పుడు బంగారు చాయ కల్గి ఉండేది. నేడు ఇసుకాసురులతో బక్క చిక్కింది. రాళ్ళు రప్పలతో నిండింది. ఇటు అటు ఆక్రమణలతో కుచించుకుపోయింది. మున్సిపల్ మురికి నీటితో నిండి 'మురికి ముఖిగా మారింది' శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో, సూచనలతో ఇఓ టి.బాపిరెడ్డి వారి సిబ్బంది దగ్గరుండి స్నాన ఘట్టాలు నదీ ఒడ్డును ఆకట్టుకునే రీతిలో లైటింగ్ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా తాత్కాలిక షెడ్డులను నిర్మింపజేసారు. శ్రీకాళహస్తి ఏరియాలోని స్వర్ణముఖిని చక్కగా శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదల్ని తొలగించారు. నదికి పూర్వ వైభవం కాకున్నా చక్కటి రూపం కల్పించారు. చూపరుల్ని ఇట్టే ఆకట్టుకునే విధంగా తీర్చి దిద్దటానికి ఇంజనీరింగ్ అధికారుల కృషి అభినందనీయం. అంతేకాక కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇఓ బాపిరెడ్డి ప్రతి అంశం ధార్మికతకు నిదర్శనంగా ఉండాలని భావించి చర్యలు తీసుకుంటున్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం తరఫున కార్తీక అమావాస్య పవిత్ర దినమైన శనివారం 'స్వర్ణముఖి హారతులు' ఏర్పాటు చేశారు. గంగమ్మఅమ్మవారు, మరో వైపు సోమాస్కందమూర్తి అయిన శివయ్యలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేసి జలవినాయక ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. వర్షం భయభ్రాంతుల్ని చేస్తున్నా నభూతో అన్నట్లు హారతుల్ని నిర్వహించారు.

# ఆటలతో విద్యార్థులకు క్రమశిక్షణ : సిపి రాజశేఖరబాబు




**విజయవాడ క్రైం,నవంబరు 30,ప్రభాతవార్త** క్రీడలు ఆడటం వలన క్రమశిక్షణ అలవడుతుందని విజయవాడ సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ -2024 ముగింపు కార్యక్రమం సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విచ్చేయగా పోలీస్ కమీషనరేట్ తరపున సిపి రాజశేఖరబాబు, పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా సాదర స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం క్రీడల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది, అధికారుల నుండి జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించి గెలుపొందిన విజేతలను అభినందించారు. అనంతరం సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్-2024లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది, రిఫరీలు, కోచ్‌లకు, పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ మీట్‌లో క్రియాశీలక పాత్ర పోషించిన సిఏఆర్ ఏడిసిపి డి.ప్రసాదరావు, వారి సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడు వారి కుటుంబాలు కూడ సంతోషంగా ఉంటాయని మనసు సక్రమంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. పోలీస్ వెల్ఫేర్‌పై దృష్టి సారించి త్వరలో మెరుగైన సంక్షేమాలు అందించే విధంగా తగిన ప్రణాళికలు వేసుకొని సిబ్బందికి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌గా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని, ఇంత బిజీ సమయంలో కూడ పోలీస్ యాన్యువల్ మీట్ నిర్వహించడం చాలా సంతోషమని, ఈ స్ఫూర్తితో రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో కూడ ఇటువంటి మీట్‌ను నిర్వహించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, సిపి రాజశేఖరబాబులు ఇద్దరు తమ చేతుల మీదుగా పతకాలు, మెడల్స్‌ను పంపిణీ చేసి ప్రశంసాపత్రాలను అందించారు. కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఏడు జోన్లుగా విభజించారు. 1.క్రైం అండ్ సిఎస్‌బి జోన్, 2.ఈస్ట్ జోన్, 3.ట్రాఫిక్ జోన్, 4.వెస్ట్ జోన్, 5.సిఏఆర్, సిఎస్‌డబ్ల్యూ జోన్ 6.రూరల్ జోన్ 7.సిపిఒ స్టాఫ్‌గా ఏర్పడి క్రీడల్లో పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, బగ్‌ఆఫ్ వార్, హ్యాండ్‌బాల్, బాస్కెట్ బాల్, త్రోబాల్, షటిల్ బ్యాట్మింటన్, రన్నింగ్-100మీలు, 200 మీ.లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్లు తదితర విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా పోలీస్ మీట్‌లో పోలీస్ వారితో సమానంగా సచివాలయ మహిళా పోలీసులు కూడ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా విభాగంలో కబడ్డీ, త్రోబాల్‌లలో ఈస్ట్ జోన్ బృందం టగ్ ఆఫ్ వార్, త్రో బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్ ఆటల్లో క్రైం, సిఎస్‌బి విభాగం వారు, సిఏఆర్ రెండు బృందాల వారిని విన్నర్లుగా ప్రకటించారు. ఓవరాల్ ఛాంపియన్ సిఏఆర్ జోన్ కైవసం చేసుకోగా, పురుషుల బెస్ట్ అథ్లెటిక్ ఏఆర్‌పిసిలు బి.ప్రదీప్‌కుమార్, ఎన్.విజయేంద్ర, మహిళల బెస్ట్ అథ్లెటిక్‌లు మహిళా హెస్‌సి ఆర్.సుజాత, పిసిడి కృష్ణవేణిలు నిల్చారు. వీరందరిని జిల్లా కలెక్టర్, సిపి, ఇతర పోలీసు అధికారులు అభినందించారు. కార్యక్రమంలో డిసిపిలు గౌతమీ షాలి, తిరుమలేశ్వరరెడ్డి, కృష్ణమూర్తి, ఎస్‌విడి ప్రసాద్, జి.ఆనందబాబు, ఏడిసిపిలు, ఏసిపిలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగావకాశాలు పొందిన ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

**గుంటూరు విద్య,నవంబర్ 30,ప్రభాతవార్త :** బహుళ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీ టిసిఎస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ప్రైమ్ రోల్ 9లక్షలు, డిజిటల్‌రోల్ 7లక్షలు, నింజా రోల్ 3.5లక్షలు భారీ పాక్యేజీలతో 321మంది తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించడం తమ కళాశాల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న మెరుగైన శిక్షణకు నిదర్శనమని ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. కంపెనీల అవసరాలకు అనుగుణంగా, నిత్యం మారుతున్న టెక్నాలజీ ని తమ కళాశాల విద్యార్థులకు నేర్పించడం ద్వారానే బహుళ అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు సులభతరంగా పొందుతున్నారని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. టిసిఎస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో సిఎస్‌ఈ విభాగం నుండి 102, ఈసీఈ విభాగం నుండి 51, ఐటి విభాగం నుండి 45, సిఎస్‌ఎమ్ విభాగం నుంచి 33, సిఎస్‌బిఎస్ విభాగం నుంచి 26, సిఎస్‌డి విభాగం నుండి 20, ఐఒటి విభాగం నుంచి 20, ఈఈఈ విభాగం నుంచి 9, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి 5, సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి 3, ఎమ్‌సిఏ విద్యార్థులు7, మొత్తం 321మంది ఉన్నారు.

# బిజినెస్ ఎక్స్‌పో ప్రారంభం

**విజయవాడ, నవంబర్ 30, ప్రభాత'వార్త' :** విజయవాడ ఎస్‌ఎస్ కన్వెన్షన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిజినెస్ ఎక్స్‌పో శనివారం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో జ్యోతిగ్రానైట్ మేనేజింగ్ డైరెక్టర్, చాంబర్ ఆఫ్ కామర్స్ జోనల్ చైర్మన్ శిద్దా సుధీర్ కుమార్, ఏపి ఇండస్ట్రీ కమీషనర్ యువరాజ్, ఏపిఐఐసి వైస్ చైర్మన్, ఎండి అభిషిక్త్ కిషోర్, కుమార్‌పంప్స్ ఇండస్ట్రీ ఎండి కొత్త సుబ్రహ్మణ్యం సిడ్బి జిఎం చంద్రమౌళి, చాంపియన్ ఇన్ఫ్రాటెక్ చైర్మన్ సూరపనేని సుధాకరరావు, బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజి ఎండి శేషసాయి, ఏపిఎంఎస్‌ఎంఇ చైర్మన్ బాయన సత్యనారాయణ, కిర్బి బిల్డింగ్ సిస్టం జిఎం డివిఎల్ నరసింహం, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు, జనరల్ సెక్రటరి బి రాజశేఖర్, ట్రెజరర్ ఎస్ అక్కయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే నిర్వహించిన ఎల్‌పి రాత పరీక్షకు 62శాతం మంది హాజరు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 30,ప్రభాతవార్త** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో ఖాళీగా ఉన్న సహాయ లోకో పైలట్(ఏ ఎల్‌పి) పోస్టుల భర్తీకి నవంబరులో నిర్వహించిన వ్రాత పరీక్షలకు 62శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలో దేశవ్యాప్తంగా మొత్తం 18,799ఏఎల్‌పి పోస్టులను భర్తీ చేసేందుకు రైల్వే శాఖ ఈ ఏడాది జనవరిలో నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో అర్హులైన 18.4లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఏఎల్‌పిల భర్తీకి రైల్వే శాఖ ప్రత్యేక కార్యచరణ, ప్రణాళికను రూపొందించి దేశ వ్యాప్తంగా 29రాష్ట్రాలలోని 156నగరాల్లో 346పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి రోజుకు మూడు షిప్టులలో సిబిటి-1వ్రాత పరీక్షను ఆన్‌లైన్ ద్వారా పకడ్బందీగా . నవంబరు 25న నిర్వహించిన తొలిరోజు పరీక్షలో 2,22, 498మంది అభ్యర్థులు హాజరు కాగా, 26న రెండోరోజు 2,26,920మంది, 27న మూడవ రోజు 2,30,273మంది, 28న నాల్గో రోజు 2,30,518మంది, 29న ఐదోరోజు 2,30, 722మంది అభ్యర్థులు చొప్పున మొత్తం 18.4లక్షల మంది అభ్యర్థులకు గాను 11.4లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావడంతో హాజరు శాతం 62గా నమోదైంది. ఇదిలా ఉండగా రైల్వే శాఖఖ2004-14దశాబ్దంలో నాలుగు లక్షల మందికి ఉపాధి కల్పించగా, 2014-24దశాబ్దంలో ఐదు లక్షల ఖాళీలను భర్తీ చేయడంపాతిక శాతం ఉద్యోగ నియామకాలు కల్పించినట్లు రైల్వే బోర్డు అధికారవర్గాలు తెలిపాయి.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## గంజాయి నియంత్రణకు 'ఈగల్' వ్యవస్థ ఏర్పాటు - హోంమంత్రి వంగలపూడి అనిత



**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) నవంబరు 30 ప్రభాతవార్త :** విద్యార్థులు మత్తు పదార్థాలకు , మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. జిల్లా పోలీస్ విభాగం, నెలిమర్ల మిమ్స్ యాజమాన్యం సంయుక్త నిర్వహణలో శనివారం స్థానిక మిమ్స్ వైద్య కళాశాలలో 'బి స్మార్ట్ -డోంట్ స్టార్ట్' నినాదంతో సంకల్పం పేరుతో మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి విద్యార్థి దశే కీలకమని అన్నారు. కళాశాల దశలోనే దురలవాట్లకు లోనవుతారని అన్నారు. ఈ దశలో క్రమశిక్షణతో వ్యవహరించి చదువుపై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రధానంగా గంజాయి తరహా మత్తు పదార్థాల వినియోగం రాష్ట్రంలో ఉందని, దేశంలో మన రాష్ట్రానికి చెడ్డ పేరు ఉందని అన్నారు. ప్రధానంగా ఎఎస్‌ఆర్ జిల్లా, విజయనగరం ఏజెన్సీ ప్రాంతాలతో పాటు ఒడిషా ఏజెన్సి ప్రాంతాలో గంజాయి మూలాలు కనబడుతున్నాయని అన్నారు. గంజాయి తరహా మత్తు మందు వినియోగం, అక్రమ రవాణాలను నియంత్రించేందుకు రాష్ట్రంలో తమ కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదని స్పష్టం చేశారు. ఇందు కోసం ఈగల్ పేరుతో నూతన వ్యవస్థను ఏర్పాటుచేసి డిజి స్థాయి పోలీస్ అధికారిని ఇన్‌చార్జ్‌గా నియమించినట్లు వెల్లడించారు. కళాశాలలన్నీ డ్రగ్ రహిత కళాశాలలుగా మారాలని అన్నారు. కళాశాలల బయట తమ కళాశాల డ్రగ్ రహిత కళాశాల అని ధైర్యంగా చెప్పుకునే పరిస్థితి రావాలని అన్నారు. అప్పుడు కళాశాలకు మంచి పేరుతో పాటు అడ్మిషన్‌ల విషయంలో మంచి గిరాకీ కూడా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు . విజయనగరం జిల్లాలో గంజాయి నియంత్రణ కోసం ఎస్‌పి వకుల్ జిందల్‌తో పాటు అదికారులు, సిబ్బంది బాగా కష్టపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి జిందల్‌ను మంత్రి అనిత అభినందించారు. ఈ సభలో రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ వయసులోనే అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. స్నేహితుల వల్లనో, పరిసరాల వల్లనో దురలవాట్లకు లోను కాకుండా వ్యక్తిగతంగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎంఎల్‌ఏ లోకం నాగమాధవి మాట్లాడుతూ జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని అన్నారు. పోలీసులకు సహకరించాలని అన్నారు. ఈ విషయంలో పోలీసులు బాగా కష్టపడుతున్నారని అన్నారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్టాడుతూ గంజాయి నియంత్రణ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని అన్నారు . నిందితులను రక్షించే విషయంలో రాజకీయ నాయకులు ఏ విధంగానూ జోక్యం చేసుకోబోమన్నారు.

# భోళాశంకరునికి అష్టోత్తర కలశాభిషేకం లక్షబిల్వార్చన, కుంకుమార్చనలు



**శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త** పది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన 'లక్ష బిల్వార్చన, కుంకుమార్చనలు' శనివారం అమావాస్యతో ముగిసాయి. ఈ సందర్బంగా ఆలయంలో భారీ ఎత్తున పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఆర్చకులు డాక్టర్ స్వామినాధన్ గురకుల్ సారధ్యంలో హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితుల వేద మంత్రాలతో ఆలయం దద్దరిల్లింది. ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు ఈ పూజలు నిర్వహించబడుతుందన్నారు. . భోళాశంకరునికి బిల్వాలంటే ఎంతో ఇష్టమని కాబట్టి లక్ష బిల్వాలతో అభిషేకించేందుకు ఈ పూజలు రూపకల్పన చేసినట్లు ఆలయార్చకులు తెలిపారు. అలాగే అమ్మవారికి కుంకుమంటే ఎంతో ఇష్టమని కాబట్టి అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు నిర్వహించిన్నట్లు తెలిపారు. కాకినాడకు చెందిన కుంకుమ దాతలు జోగి పోలయ్య కుటుంబసభ్యులు కుంకుమార్చనకు వారు 400 కిలోల మేలైన నాణ్యమైన కుంకుమను బహూకరించారు. ఈ ఏడాది అలంకార మండపంలో ఉత్సవర్లతో పాటు స్వామి అమ్మవార్ల గర్భాలయాల్లో కూడా వేదమంత్రం పఠనంకు ప్రత్యేకంగా పాతిక మంది వేదపండితులను ఆహ్వానించారు శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే లక్ష బిల్వార్చన, కుంకుమార్చనల్లో భాగంగా శనివారం ముగింపు సందర్బంగా స్వామి గర్భగుడి ఎదురుగా స్వామి అమ్మవార్ల కలశాలను ఏర్పాటు చేశారు. అష్టోత్తర శత కలశాభిషేకంకు 108 కలశాలను ఏర్పాటు చేశారు. పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి గావించారు. అనంతరం ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ప్రధాన కలశాలను ప్రదక్షిణ జరిపారు. ఆ జలాలతో అభిషేకించారు.

# భవానీ దీక్ష విరమణల ఏర్పాట్లు



నిత్యాన్నదాన ప్రసాదంకు విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 30, ప్రభాత'వార్త' :** డిసెంబర్ 24నుండి ప్రారంభమవుతున్న భవానీ మాలధారణ దీక్ష విరమణ లకు సంబంధించిన పనులను జరుగుతున్న ఏర్పాట్లను పోలీస్ అధికారులతో కలిసి ఇఓ కెఎస్ రామారావు క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించారు. హోమగుండాల ఏర్పాటు , క్యూలైన్లు, అన్నదానం ఏర్పాట్లు, ప్రసాదం విక్రయ కేంద్రాల ఏర్పాట్లు పరిశీలించారు. కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ ఏసిపి, ఒన్‌టౌన్ సిఐ, ఆలయ అధికారులు, వైదిక కమిటీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శనివారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. దుర్గమ్మ ఆలయంలోజరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116లను విజయవాడకుచెందిన యెందూరి బ్రహ్మలింగేశ్వరరావు తమ కుటుంబసభ్యులతో కలిసి విరాళంగా శనివారం అందించారు. పెదకాకానికి చెందిన కోసూరి శివరామకృష్ణ దంపతులు రు.1,01,116ల విరాళాన్ని చెక్కురూపంలో డిప్యూటి ఇఓ ఎం రత్నరాజుకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.

# 'హక్కుల మార్గాన్ని అనుసరించడం నా ఆరోగ్యం, నా హక్కు'

## - ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నూతన నినాదం
## - నేడు రాష్ట్రం అంతటా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు,ర్యాలీ

**విజయవాడ,నవంబర్ 30,ప్రభాతవార్త ప్రతినిధి:** హెచ్‌ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ప్రపంచవ్యాప్తంగా ఏటా డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక కొత్త నినాదంతో హెచ్‌ఐవీ/ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సంవత్సరం "హక్కుల మార్గాన్ని అనుసరించడం నా ఆరోగ్యం, నా హక్కు" నేపథ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 202324 నాటికి 2,22,338 మంది హెచ్‌ఐవీ రోగులు నేషనల్ ఎయిడ్స్ అండ్ ఎస్‌టీడీ కంట్రోల్ ప్రోగ్రాంఖి కింద చికిత్స పొందుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. బాధితుల్లో మహిళల సంఖ్య సగం కంటే ఎక్కువగా ఉంది. మొత్తం 1,22,124 మంది మహిళలు హెచ్‌ఐవీ చికిత్స పొందుతున్నారు. పురుషుల సంఖ్య 99,455 కాగా, థర్డ్‌జెండర్లు 759 మంది. మన రాష్ట్రంలో, 201920లో నమోదైన హెచ్‌ఐవీ రోగుల సంఖ్య 1,92,693 కాగా, 202324 నాటికి ఆ సంఖ్య 2,22,338కు, అంటే 15.38 పెరిగింది. వీరిలో 90 మంది 1549 సంవత్సరాలు మధ్య వయస్సు వారే. దాదాపు 90 మందికి సురక్షితంకాని లైంగిక సంబంధాల కారణంగానే హెచ్‌ఐవీ సోకుతోంది. గుంటూరు. తూర్పు గోదావరి ,కృష్ణ, విశాఖ ఉమ్మడి జిల్లాల్లో వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, హెచ్‌ఐవీ/ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ కోసం విస్తృత చర్యలు చేపట్టింది. సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు, సూదుల ద్వారా మాదకద్రవ్యాలు తీసుకునే వ్యక్తులు, వలస కార్మికులకు హెచ్‌ఐవీ సోకే అవకాశాలు ఎక్కువ ఉన్నందున, వారిలో అవగాహన పెంచేందుకు స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోంది. దాదాపు 2 లక్షల మంది ఈ సేవలు అందుకుంటున్నారు. మన రాష్ట్రంలో మొత్తం 2,181 హెచ్‌ఐవీ పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. దాదాపు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా హెచ్‌ఐవీ నిర్ధరణ పరీక్షలు చేస్తున్నారు. హెచ్‌ఐవీ సోకిందని తెలియగానే ఏఆర్‌టీ చికిత్స మొదలు పెడుతున్నారు. హెచ్‌ఐవీ రోగులకు అవసరమైన మందులను 60 ఏఆర్‌టీ కేంద్రాలు, 161 లింక్ ఏఆర్‌టీ కేంద్రాల ద్వారా ఉచితంగా అందిస్తున్నారు. బాధితుల ఆర్థిక సంక్షేమం కోసం ప్రభుత్వం పింఛను కూడా ఇస్తోంది. హెచ్‌ఐవీ రోగుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతారు కాబట్టి, అనుమానం ఉన్న వ్యక్తులు ఎవరైనా నిర్భయంగా పరీక్షలు చేయించుకోవచ్చు. హెచ్‌ఐవీ బాధితులకు ఆర్థిక సాయం కోసం ఏఆర్‌టీ పింఛను నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తున్నారు. హెచ్‌ఐవీ బాధితులకు ఉచితంగా మందులు, పరీక్షలు, సలహాలు అందిస్తున్నారు.

# అనంత వెంకటరామిరెడ్డిపై వ్యక్తిగత దాడి అప్రజాస్వామికం



## - జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడింది పశు భాష - స్పందించని కూటమి ప్రభుత్వం
## - అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రమణ

**అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వ్యక్తిగత దాడికి దిగడం అప్రజాస్వామ్యమని, ఆయన తరచూ పోస్టులు పెడుతున్నా కూటమి ప్రభుత్వం కళ్లున్న కబోదిలా చూస్తూ ఊరుకుంటోందని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడే భాష పశుభాష అని ఆయన పేర్కొన్నారు. నిన్నటి దినం వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పత్రికా విలేకరుల సమావేశంలో ఆర్‌టిపిపి నుంచి ఫ్లై యాష్‌కు సంబంధించి అటు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఇటు జెసి ప్రభాకర్‌రెడ్డిలు పోటీలు పడి తరలించుకుపోవడం సరైందికాదని విమర్శించారు. దానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సరైన సమాధానం చెప్పలేక వ్యక్తిగత దాడికి దిగారన్నారు. ఒకవైపు అనంత వెంకటరామిరెడ్డి తల్లి తనకు అక్క అవుతుందని చెబుతూనే, అనంత వెంకటరామిరెడ్డిని నా కొడకా అని తిట్టడం బట్టి వారి తల్లి ఇతనికి ఏమైనట్లు..? వీరికి ఫోక్సో చట్టం వర్తించదా..? బుడబుక్కల నా కొడకా అని తిట్టడం బట్టి బుడబుక్కల జాతిని కించపరిచినట్లు కాదా..? వీరికి అట్రాసిటీ వర్తించదా..? ఈ సెక్షన్లు కేవలం బలహీనులకే వర్తిస్తాయా?? అని కెవి.రమణ ప్రశ్నించారు. జెసి ప్రభాకర్‌రెడ్డికి మొదటి నుంచి ఏ సందర్భంలో అయినా, ఎవరినైనా ఇదే పశుభాషలో మాట్లాడటం పరిపాటిగా మారిందన్నారు. చదువుకుంటే విజ్ఞానం వస్తుందని, విజ్ఞానం వస్తే విలువలు పాటిస్తారనేది మనం నేర్చుకున్న చదువు, అయితే వీరు మాట్లాడుతున్న భాష ఏ రకానికి చెందిన చదువో వారే చెప్పాలని ఆయన ప్రశ్నించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తల్లిని సైతం ఇదే తరహాలో తిట్టడం, ఆ తరువాత ఆ దృశ్యాలను చూసిన ప్రజలు ఇతనిపై సామాజిక మాధ్యమాలలో పెట్టిన పోస్టులు అతి జుగుప్సాకరం. దీనిని బట్టి ఇతను ఎంతకైనా దిగజార గలడని అర్థం అవుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి రోజునే ఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్లను సైతం సామాజిక మాధ్యమాల ముందర టిట్టినట్లు, సారా అంగళ్ల లాటరీ పై స్పందిస్తూ ఎవరికి అంగళ్లు వచ్చినా నాకు కమిషన్ ఇవ్వాల్సిందే అని మాట్లాడిన మాటలకు ఏ వ్యవస్థ స్పందించలేదన్నారు. కూటమి ప్రభుత్వం కళ్లు లేని కబోదిలా చూస్తూ ఉండిపోయిందన్నారు. అయినా ఇతని మాటలో మార్పు రాలేదంటే యావత్ ఆంధ్ర రాష్ట్రం ముక్కున వేలేసుకుంటోందన్నారు. భారత శిక్షాస్మృతిలో ఉన్న ఏ సెక్షన్లు వీరికి వర్తించవని పోలీసు వ్యవస్థ సైతం చేతలుడికి చూస్తూ ఉండాల్సిందే తప్ప చేసేది ఏమీ లేదని తేలిపోయిందన్నారు. ఇక దీనికి విరుగుడు ప్రజాతంత్ర పోరాటమే. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకై ప్రతి యుగంలో నేను జన్మిస్తానని గీతలో శ్రీకృష్ణుడు చెప్పినట్లు, ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడినప్పుడు ప్రజలే నిలబడి పోరాడాలి. దానికి నాయతకవం వైఎస్ఆర్‌సిపి వహించాలి అని కెవి.రమణ అభిప్రాయ పడ్డారు.

# అన్ని రకాల సర్వీసులు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి - సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలు సంస్కరణలు తీసుకుని రావడం వల్ల రెవెన్యూ సేవలు సులభతరం అవుతున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆన్లైన్ లో అన్ని సర్వీసులు అందుబాటులోకి రావాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు.సీఎంవో కార్యాలయం ద్వారా వెలువడిన సమాచార పత్రాన్ని అనుసరించి టెక్నాలజీ కాలంలో కూడా సర్టిఫికేట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని సిఎం అన్నారు. బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్ కం సర్టిఫికెట్ వంటి సర్వీసుల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా ఆన్ లైన్ లో సేవలు పొందేలా చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలపై అన్ని శాఖలకు సంబంధించి



1,74,720 అర్జీలు రాగా అందులో 67,928 అర్జీలు కేవలం రెవెన్యూ విభాగం నుంచే వచ్చాయి. మొత్తం అర్జీలలో 1,32,572 పరిష్కరించగా...ఇందులో 49,784 రెవెన్యూ సమస్యలకు సంబంధించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ రికార్డులు, భూ కబ్జాలు, అసైన్మెంట్ భూములు వంటి సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు వివరించారు. ప్రజల నుంచి వచ్చే వినతులపై సత్వర, పూర్తి స్థాయి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. తమ వినతులు, సమస్యలపై ప్రజలను అక్కడికి, ఇక్కడికి తిప్పే పరిస్థితి ఇకపై ఉంటే సహించేది లేదని సిఎం వ్యాఖ్యానించారు. ఒక దరఖాస్తు వస్తే దాన్ని పూర్తి స్థాయిలో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.

ఇక మొక్కుబడి తంతు కుదరదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా ఎప్పుడూ లేనంతగా రెవెన్యూ శాఖ పరిధిలో పెద్దమొత్తంలో సమస్యలు తలెత్తాయన్నారు..వీటి పరిష్కారం కోసం ప్రజలు కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని సిఎం అన్నారు.

# రాష్ట్రంలో 40 శాతంపైగా వివాదాల్లోనే వక్ఫ్ ఆస్తులు

## - ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి
## - ముతవల్లిల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఎం.షకిల్ షఫి వెల్లడి

**అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులు 40 నుంచి 50 శాతం వరకు కోర్టు కేసులు, లిటిగేషన్స్, భూ కబ్జా దారుల కబంధ హస్తాల్లో ఉన్నాయని ముతవల్లిల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎం.షకిల్ షఫి ఆందోళన వ్యక్తం చేశారు. మళ్లీ ఇప్పుడు వక్ఫ్ సవరణ చట్టం తీసుకొచ్చి బిల్లు అమోద ముద్ర వేస్తే ముస్లిం మైనార్టీ వర్గాలకు మరిన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించి ముస్లిం మైనార్టీ వర్గాలకు మేలు చేసే దిశలో పాలక ప్రభుత్వాలు చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం తనను కలిసిన విలేకర్లతో కెఎం.షకిల్ షఫి పలు విషయాలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వక్ఫ్‌బోర్డులో దాదాపు 300 దర్గాలు, మసీదులు, నమోదై ఉన్నాయన్నారు. వక్ఫ్ ఆస్తులు హైదరాబాద్ తర్వాత ఆంధ్రలో కర్నూలు జిల్లాలో ఎక్కువగా ఉన్నాయన్నారు. అయితే 40 నుంచి 50 శాతం వక్ఫ్ ఆస్తులు కోర్టు కేసులు, లిటిగేషన్స్‌లో ఉన్నాయన్నారు. వక్ఫ్ ట్రిబ్యూనల్‌ను ఆలస్యంగా ఏర్పాటు చేయడం, రాజకీయ జోక్యం ఎక్కువై ముతవల్లిలను మేనేజ్‌మెంట్ కమిటీలను మార్పు చేసుకుని పోవడం వల్ల వక్ఫ్ బోర్డు ఆస్తులను, ఆదాయాన్ని నిర్వీర్యం చేస్తూ వచ్చారన్నారు. ఈ నేపథ్యంలో ముతవల్లిల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా తాను న్యాయస్థానాల తలుపులు తట్టి అనేక సమస్యలను పరిష్కరించాను. ఇంకా ఎన్నో పెండింగ్‌లో ఉన్నాయి. గళం విప్పిన వానిని గొంతునొక్కే పద్ధతిలో గతంలో రాజకీయ జోక్యంతో తీవ్ర నష్టం చేశారు. ఇప్పటికీ అదే పద్ధతి కొనసాగుతోందని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. దీనికితోడు ప్రస్తుతం వక్ఫ్ సవరణ చట్టం బిల్లును తీసుకురావాలని పాలక ప్రభుత్వం ఆలోచిస్తోంది. వక్ఫ్ సవరణ చట్టం బిల్లు ఆమోదం ముద్ర పొందితే వక్ఫ్ బోర్డు పరిధిలో ఉండి వివాదాలకు గురికాని 40 శాతం వక్ఫ్ ఆస్తులు వనరులను కూడా నష్టపోయే అవకాశం ఉందని ముస్లిం మైనార్టీ వర్గాల్లో అభిప్రాయం ఉందన్నారు. ప్రస్తుతం కేవలం కోర్టు ఆర్డర్లతోనే వక్ఫ్ పాలన జరుగుతోందన్నారు. వక్ఫ్ బోర్డు పరిధిలో దాదాపు 90 శాతం రెవెన్యూకు సంబంధించిన తగాదాలు, కబ్జా కాబడిన ఆస్తులు ఉన్నాయన్నారు. వాటిని తిరిగి వక్ఫ్‌బోర్డు పరిధిలోకి తీసుకురావాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదని, కేవలం ముతవల్లిలను మార్పు చేయడం, కమిటీలను మార్పు చేయడం లాంటి చర్యలకే పరిమితం అయిందని, కెఎం.షకిల్ షఫి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జోక్యం లేకుండా ముస్లిం వర్గాల నిర్ణయం ప్రకారమే వక్ఫ్‌బోర్డు చట్టాలకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు అవకాశాలు కల్పిస్తే ముస్లిం మైనార్టీ వర్గాలకు మేలు చేసినట్లు అవుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇమాముల గౌరవ వేతనాన్ని ఏడు నెలలు పెండింగ్‌లో పెట్టి పోలింగ్ ముందు రోజుల్లో ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కూడా ఇమాముల గౌరవ వేతనాన్ని ఏడు నెలలు దాకా పెండింగ్‌లో ఉంచిందని సాధ్యమైనంత త్వరగా ఇమాముల గౌరవ వేతనాన్ని ఇవ్వాలని ఆయన రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇమాముల గౌరవ వేతనం ప్రతినెలా 4 కోట్లు ఉందని ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గతంలో విజయవాడలో భారీ వర్షాలు వచ్చి నష్టం జరిగినప్పుడు వరద బాధితులకు ముతవల్లిల అసోషియేషన్ రూ.7,86,000లను రాష్ట్రమంత్రి నారాలోకేష్‌కు అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ముస్లిం మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం వివాదాల్లో ఉన్న వక్ఫ్ ఆస్తులను పరిరక్షించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆకట్టుకున్న శ్రీమతి అమరావతి పోటీలు

విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:వ ుహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు శ్రీమతి అమరావతి విజయవాడలో పోటీలు నిర్వహించారు. తేజస్ ఆలైట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖశ్రీమతి అమరావతిఖ సీజన్9కి విశేష స్పందన లభించింది. ఈ పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. సంప్రదాయ దుస్తులు, విభిన్న వస్త్రధారణతో మహిళలు చేసిన ర్యాంప్ వాక్ చూపరులను కట్టిపడేశారు. దాదాపు 30 మందికి పైగా మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. మహిళల కట్టు, బొట్టు, అలంకరణ, సమయస్ఫూర్తి, జీవితంలో ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులపై న్యాయనిర్ణేతలు ప్రశ్నలు సంధించారు. వ్యక్తిగత పోటీలు సైతం




నిర్వహించారు. డిసెంబర్ 14న జరిగే ఖశ్రీమతి అమరావతిఖ తుది పోటీలకు ఇప్పుడు పాల్గొన్న ఆ 30 మందిని ఎంపిక చేస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని మహిళలు ఆభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



గాంధీభవన్‌లో శనివారం తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై బిఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టండి

## కెసిఆర్ అడ్డగోలు అక్రమాలతో రాష్ట్రం రూ.8 లక్షల కోట్ల అప్పలకుప్ప
## బిజెపి, బిఆర్ఎస్ కుట్రలను కార్యకర్తలు సాగనివ్వద్దు
## ఆదివాసీ కాంగ్రెస్ సమావేశంలో టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి చేపట్టిన పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై మనపాలనపై అబద్దపు ప్రచారం చేస్తూ రాజకీయంగా పూట గడుపుకొంటున్న బిఆర్ఎస్ ఎత్తుగడలను ఎదుర్కొనాలని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపు నిచ్చారు. గాంధీభవన్‌లో శనివారం తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ సమావేశం చైర్మన్ బెల్లయ్య నాయక్ నాయకత్వంలో జరుగగా అందులో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ ఒక్కటై మనపై చేస్తున్న అబద్దపు ప్రచారంను తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను తుంగలో తొక్కిన కెసిఆర్ కుటుంబంతో సహా బిఆర్ఓస్ నాయకులు పదేళ్ళుగా రాష్ట్ర వనరులను ఇష్టం వచ్చినట్లు దోచుకున్నారని ఆరోపించారు.

అడ్డగోలుగా అక్రమాలు చేస్తూ ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పుల రాష్ట్రంగా నాశనం చేసిన చరిత్ర కెసిఆర్ పాలనదని ఆవేదన చెందారు. ఏడాది కాలంగా మనం మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రూ.500కు వంటగ్యాస్, 200యూనిట్లు ఉచిత కరెంటు, సన్నాలకు రూ.500 క్వింటాల్‌కు బోనస్ వంటి ఆరు గ్యారెంటిలు అమలు చేసినా బిఆర్ఎస్ బిజెపి మనపై అబద్దాలను ప్రచారం చేస్తున్నదని పెద్ద ఎత్తున కాకర్యకర్తలు గ్రామాలకు తరలి గ్రామీణులకు వివరించాలని ఆయన సూచించారు. చేసిన పనులు మనం చెప్పుకోకపోతే వెనుకబడి పోతామని బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతు బంధు ఇచ్చామని రైతు రుణమాఫి కోసం 18వేల కోట్లు వెచ్చించామని తెలపాలని ఇంకా మూడు వేల కోట్ల రూపాయలు ఇచ్చామని తెలిపారు.50వేల ఉద్యోగాలు పది నెలలలో ఇచ్చిన ఘనత మనదే అని ఆయన అన్నారు. బిజెపి మతతత్వ ప్రచారంతో లబ్ది పొందతుందని ఆయన విమర్శించారు. ప్రధానమంత్రి మోడీ అబద్దాలను బిజెపి మతత్వంను ప్రజలకు వివరించి వారికి వాస్తవాలు తెలిపేలా చైతన్యం కల్పించాలని ఆయన అన్నారు. రాహుల్‌గాంధీ దేశానికి ప్రధాని అవ్వాల్సిన అవసరం ఉంది. దేశాన్ని ఒక్కతాటిపై తెచ్చిన అభివృద్ధి చేసే లక్ష్యంతో రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర చేశారని ఆయన గుర్తుచేశారు. రాహుల్‌గాంధీ స్వాతి ముత్యం కులగణన ఎంత అవసరమో ఆయన చెప్పడమే కాదు తెలంగాణలో అమలు చేశారని అన్నారు.

ఎఐసిసి జాతీయనాయకుడు కొప్పల రాజు మాట్లాడుతూ రాహుల్‌ను దేశానికి ప్రధానమంత్రిని చేసేందుకు మనం కృషి చేయాలని నాగార్జునసాగర్‌లో అందుకోసం వారం రోజులు ఆదివాని క్యాంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆదివాసి సమ్యలపై లోతుగా చర్చకూడా చేయబడుతుందని ఆయన వివరించారు. ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ రోజుకు ఏడు నుంచి ఎనిమిది అంశాలపై అక్కడ సుదీర్ఘమైన చర్చ జరిపి అక్కడ వెల్లడైన అభిప్రాయాలను దేశంలోని ఆదివాసీ జీవనశైలిలో మార్పులతోపాటు జీవనోపాధులు కల్పించేవిధంగా విధాన రూపకల్పన చేయాలని అన్నారు.

# కెటిఆర్.. నీ భాషను మార్చుకో

## ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకమరామారావు వాడూ వీడు అంటూ సంభోదిస్తూ మాట్లాడటం తగదని ఆయన ముందుగా తన భాషను మార్చుకోవాలని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ హితవు చెప్పారు. సిఎల్‌పిలో ఆయన శనివారం మాట్లాడుతూ ప్రజాస్వామిక పంథాలో విమర్శిస్తే మేము స్వాగ తిస్తామని బూతులు తిడితే మేం కూడా వాడువీడు అంటూ మాట్లాడు తామని ఆయన హెచ్చరించారు. ఆయన భాష వల్ల సిరిసిల్ల పరువు పోతున్నదని, ప్రజలు కూడా ఆయనను అదుపు చేయాలని ఆదిశ్రీనివాస్ సూచించారు. మీ కార్యకర్తలను కాపాడుకోవడానికి ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే వూర్కోమని ఆయన అన్నారు.

బిఆర్ఎస్ హయాంలో పేదల భూములు లాక్కొని పెద్దలకు పంచిపెట్టారని ఆయన ఆరోపించారు. మీ వల్ల జరిగిన పొరపాటును సరిదిద్దుతున్నామని దళిత గిరిజనులకు చెందాల్సి భూములు ఉన్నత వర్గాలకు చెందితే దానిని సరిదిద్దడం తప్పా అని ఆయన నిలదీశారు. మొన్న కలెక్టర్‌పై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై ఐఎఎస్ సంఘం స్పందిస్తే ఇప్పటికీ వారికి కెటిఆర్ సంజాయిషీ ఇచ్చుకోలేదని అన్నారు.రేవంత్‌రెడ్డి తాత వరకు ఎందుకయ్యా మొన్నటి ఎన్నికలలో టిపిసిసి అధ్యక్షుడిగా ఉండి మీ అయ్యను ఓడించి ఫామ్‌హౌజ్‌కు పరిమితం చేయలేదా అని ఆయన అన్నారు. అసెంబ్లీకి రావాలని మీ అయ్యను రేవంత్ అంటున్నారు.. రమ్మను అని సవాల్ చేశారు.

# మాటల ప్రభుత్వానికి చేతల సర్కారుకు తేడా ఇదే

## మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో యువత నిరద్యోగం ఏడాదిలో 22.3 నుంచి 18.1శాతంకు పడిపోయిందిన నాటి మాటల ప్రభుత్వంకు నేటి చేతల ప్రభుత్వానికి తేడా స్పష్టంగా తెలు స్తున్నదని ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కేంద్ర కార్మిక బలగం త్రైమాసిక నివేదిక ఇటీవల వెల్లడించిన నివేదకిలో గత ఏడాది జూలై -సెప్టెంబరులో 22.9శాతం ఉండగా జూలై 2024లో నిరుద్యోగం శాతం 18.1కు నమోదైందని తెలిపారు. ఆరునెలలో ప్రైవేటు ప్రభుత్వ రంగాల్లో ఉపాధది అవకాశాలు పెంచడమే దీనికి కారణమని రామ్మోహన్ స్వోత్కర్షలు చెప్పుకున్నారు.

# రైతులకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**మహేశ్వరం, నవంబరు 30, ప్రభాతవార్త :** పేదల సంక్షేమం, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఐటీ శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శనివారం మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సి.సబితాఇంద్రారెడ్డి, పట్టణ మౌళిక సదుపాయాలు, ఆర్థిక సంస్థ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ కార్యదర్శి బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, పీసీసీ కార్యదర్శి వై. అమరేందర్‌రెడ్డి, మహేశ్వరం ఇంఛార్జి కేఎల్ఆర్, సీనియర్ నాయకులు దీపా భాస్కర్‌రెడ్డి, 14వ డిడిజన్ కార్పొరేటర్ భారతమ్మ కొమురయ్య యాదవ్‌లతో కలిసి మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్‌పల్లి,తుక్కుగూడ మున్సిపాలిటీలతో పాటు కందుకూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆర్.సి.ఐ రోడ్డు ప్రక్కన 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో 1.43లక్షల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, బడంగ్‌పేట్‌లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, తుక్కుగూడలో 1.43లక్షల వ్యయంతో మరొక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి, రూ.కోటి50లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కందుకూరు మండలంలోని నెదునగల్ జడ్డి రోడ్డు నుండి మద్దెలకుంట తండా వరకు రూ.8కోట్లు వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

# గురుకులాలపై ఆర్ఎస్ ప్రవీణ్ ముఠాల కుట్రలు

## ముఖ్యమంత్రి రేవంత్‌పై కెటిఆర్ అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం
## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** కెటిఆర్ కెసిఆర్ ఆదేశాలతో తన మనుషులతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్రలకు తెరలేపారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆరోపించారు. శనివారం అసెంబ్లీలో మేడిపల్లి సత్యం మాటాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నాం అని అన్నారు. ఇలాగే వ్యవహరిస్తే ప్రజలు తరిమి కొట్టడం ఖాయమని సత్యం హెచ్చరించారు.మీ తీరు సరిగ్గా లేకనే ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపించారు ఆయన ఎద్దేవా చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవకుండా తెలంగాణ ప్రజలు మెడలు పట్టి మీ పార్టీని తెలంగాణ సమాజం నుంచి గెంటేశారని ఐనా వీరికి అహంకారం పోలేదని ఆయన అన్నారు.

వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలు వస్తాయి అని ఆయన జోస్యంచెప్పారు. ఆరుగ్యారెంటీల పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చుతున్నాం అని సత్యం తెలిపారు.ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరు ను చూసి ఓర్వలేక కుట్రలు చేటున్నారు.ఆఖరికి పిల్లలు చదువుకునే గురుకులాల మీద కుట్రలు చేస్తున్నారు.గురుకులాలపై ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ముఠాలు కుట్రలు చేస్తుంది. విద్యా వ్యవస్థను మేము బలోపేతం చేస్తున్నాం. డైట్ ఛార్జిలు గత ప్రభుత్వం ఒక్కసారైన పెంచారా? ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ దొరపాలనలో నోరు మెదపని ప్రవీణ్‌కుమార్ ప్రజాప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్వేరో వంటి ప్రయివేట్ సైన్యంను తయారుచేశారని ఆయనపై విమర్శలు చేశారు. గతంలో గువ్వల బాలరాజు, బాల్క సుమన్ చేసిన కామెంట్స్ నిజమేనేమో అనిపిస్తుంది. ప్రవీణ్‌కుమార్ విద్యార్థి లోకానికి క్షమాపణ చెప్పాలి. రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలి, లేకపోతే మీకు పుట్టగతులు ఉండవని ఆయన అన్నారు.



# ప్రజాపాలన విజయోత్సవం కోఆర్డినేటర్ల జాబితా విడుదల

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తున్న సందర్భంగా అటు ప్రభుత్వం, ఇటు కాంగ్రెస్‌పార్టీ విజయోత్సవాలకు సిద్ధమైంది. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కమార్‌గౌడ్ ఆదేశాలమేరకు నియోజకవర్గ ఎమ్మెల్యేలను డిసిసిలలతో చర్చించి కోఆర్డినేటర్లను నియమించారు. ఎక్కడైతే ఎమ్మెల్యేలు లేరో అక్క నియోజకవర్గ ఇంచార్జీలను సంప్రదించి కోఆర్డినేటర్లను నియమించారు. నియోజక వర్గాలస్థాయిలో కోఆర్డినేటర్లను నియమించి ఇటు పార్టీని ప్రభుత్వ యంత్రాంగంను సమన్వయం చేసుకుంటూ కార్యకర్తల ఆత్మస్థైరం పెంపొందించే విధంగా చర్యలు చేపట్టింది.

# పత్తి గోదాములో చెలరేగిన మంటలు

**మేడ్చల్, నవంబరు 30, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు ఓ గోదాములో జరిగిన అగ్ని ప్రమాదంలో కోట్లాది రూపాయల విలువైన పత్తి కాలి బూడిదైన సంఘటన మేడ్చల్ మండలంలోని చోటు చేసుకుంది. స్థానికులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామ శివారులోని కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి గోదాములో శనివారం ప్రమాదవశాత్తూ జరిగింది.

# చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో విద్యార్థులు ఆందోళన

**హైదరాబాద్ (గోషామహల్), నవంబరు 30, ప్రభాతవార్త:** కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయాన్ని యూజిసిలో చేర్చా లని విద్యార్థులు డిమాండ్ చేస్తూ శనివారం కళాశాల ప్రధాన ద్వారం వద్ద పెద్ద ఎత్తున్న ఆందోళన చేపట్టారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటి అనుబం ధంగా ఉన్న కోఠి మహిళా కళాశాల తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ మహిళా యూని వర్సిటీగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యా లయంగా పేరు మార్చారన్నారు. కాని తమ ఐడి కార్డులో తెలం గాణ మహిళా యూనివర్సిటీగా కార్డు ఇస్తున్నారని, తమ సర్టిఫికెట్లలో కూడా గందర గోళంగా ఉందని తెలిపారు.ఇలా చేయడం వల్ల తాము ఎంతో మనోవేధన గురవుతున్నామన్నారు. తమ డీగ్రి పూర్తి అవుతున్న నేపథ్యం లో ఇంత వరకు యూజిసిలో చేర్చక పోవడం వల్ల తమ ఏ ప్రతిపాదికన సర్టిఫికెట్ ఇస్తారని మండిపడ్డారు. తమ భవిష్యత్తు అయో మయంగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని రానున్న అసెంబ్లీ శీతకాల సమావేశాల్లో యూజిసిలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఆందోళన విషయం తెలుసుకున్న విసి సూర్య ధనుంజ్ అక్కడికి చేరు కుని విద్యార్థులను సము దాయించారు.

ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

1-12pg10exTR.qxd:1-12pg10exTR.qxd 01/01/01 9:17 AM Page 1



# మహిళా ఐపిఎల్ మెగా వేలం



ఇస్సీ వాంగ్



పూనమ్ యాదవ్



లియా తహూ



క్యాథరిన్ బ్రైస్

## ఆటగాళ్ల వేటలో ఐదు ఫ్రాంచైజీలు

### భారీగా రూ.4.45 కోట్ల బడ్జెట్‌లో గుజరాత్ జెయింట్స్

**న్యూఢిల్లీ:** మహిళల ఇండియన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025 సీజన్ ఫిబ్రవరి మరియు మార్చిలో జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన మెగా వేలంకోసం సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మెగా వేలం డిసెంబరు నెలలో జరగనుంది. దీనికి సంబంధించి మొత్తం ఐదు ఫ్రాంచైజీలకు చెందిన జట్లు కొత్త సీజన్ కోసం రిటైన్ చేయబడిన, విడుదల చేసిన ఆటగాళ్ల జాబితాను ప్రకటించాయి. స్నేహరానా, క్యాథరిన్ బ్రైస్, పూనా యాదవ్, ఇస్సీవాంగ్ మరియు లియా తహూ వంటి పెద్ద పేర్లు అంటిపెట్టుకోడానికి అవకాశం ఉంది. మొత్తం 5 జట్లు తమ విడుదలైన ఆటగాళ్ల జాబితాను వెల్లడించాయి. ఇక 2025 వేలంలో గుజరాత్ జెయింట్స్ భారీ బడ్జెట్‌ను కలిగి ఉంది. మహిళల ప్రీమియర్ లీగ్ యొక్క మూడవ వేలం కోసం వేదిక సిద్ధమవుతోంది. అన్ని జట్లు 2025 సీజన్‌కు ముందు తమతమ రిటైన్ మరియు రిలేస్డ్ ప్లేయర్‌ల జాబితాను ఖరారు చేశాయి. చాలా జట్లు తమ కోర్ని నిలుపుకోవాలని ఎంచుకున్నప్పటికీ, గుజరాత్ జెయింట్స్ (బిగి) బ్యాక్‌టుబ్యాక్ సీజన్‌లలో చివరి స్థానంలో నిలిచిన తర్వాత కొన్ని పెద్దకాల్‌లను తీసుకుంది. గుజరాత్‌కు చెందిన ఫ్రాంచైజీ ప్రీమియర్ ఇండియన్ ఆల్‌రౌండర్ స్నేహ రానాను విడుదల చేసింది, ఆమె బెత్ మూనీ గైర్హాజరీలో 2023 సీజన్‌లో ఎక్కువ భాగం వారికి కెప్టెన్‌గా కొనసాగింది. అదే సమయంలో వారు మహిళల గి20 ప్రపంచ కప్ 2024 విజేత లీ తహుహుతో పాటు, స్కాట్లాండ్ స్టార్ క్యాథరిన్ బ్రైస్‌ను కూడా వదులుకున్నారు. ఇక ముంబై ఇండియన్స్ 2023లో తమ టైటిల్ విన్నింగ్ క్యాంపెయిన్‌లో కీలక భాగమైన ఇస్సీ వాంగ్‌ను తిరిగి విడుదల చేసింది, మరియు టోర్నమెంట్ చరిత్రలో హ్యాట్రిక్ సాధించిన మొదటి ప్లేయర్‌గా ఉంది. అలాగే భారత వెటరన్ స్పిన్నర్ పూనమ్ యాదవ్‌ను కూడా ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి) విడుదల చేసింది.

ఇక వేలానికి సంబంధించి ఫ్రాంచైజీల పర్స్ స్లాట్లు కూడా ధృవీకరించడం జరిగింది. ఇందులో భాగంగా గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ పర్సులో రూ.4.40 కోట్లు, 4 స్లాట్లు, వారియర్జ్ పర్సులో రూ.3.90 కోట్లు 3 స్లాట్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పర్సులో రూ.3.25 కోట్లు, 4 స్లాట్లు, ముంబై ఇండియన్స్ పర్సులో రూ.2.65 కోట్లు, 4 స్లాట్లు, ఢిల్లీ రాజధాని ఫ్రాంచైజీ పర్సులో రూ.2.50 కోట్లు, 4 స్లాట్లు ఉన్నాయి. ఇక మహిళల ప్రీమియర్ లీగ్ వేలం 2024 మరియు 2025లో విదేశాలకు వెళ్లినప్పటికీ, చివరి రెండు వేలంలు దేశంలోనే జరిగాయి.



## ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్‌లో ఫైనల్స్‌కు సింధు

**న్యూఢిల్లీ:** గత రెండేండ్లుగా బీడబ్ల్యూఎఫ్ టైటిల్ వేటలో ఉన్న పివి సింధు ఆ కొరతను తీర్చుకునే దిశగా కీలక ముందడుగు వేసింది. లక్నోలో జరుగుతున్న సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీలో ఆమె ఫైనల్స్‌లోకి అడుగుపెట్టింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీ ఫైనల్లో సింధు 21-12, 21-9తో భారత్‌కే చెందిన 17ఏళ్ల ఉన్నతి హుడాపై విజయం సాధించింది. సింధు దూకుడుగా ఆడటంతో ఈ మ్యాచ్ కేవలం 36 నిముషాల్లోనే ముగిసింది. అలాగే భారత్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ తనీషా క్రాస్టో, ధ్రువ్ కపిల కూడా ఫైనల్‌కు చేరుకున్నారు. ఐదో సీడ్ అయిన భారత్ ద్వయం 21-16, 21-15తో నాలుగో సీడ్ అయిన చైనాకు చెందిన హాంగ్ జౌ, జియా యి యాంగ్‌పై వరుస గేమ్‌లో విజయం సాధించింది. ఈ మ్యాచ్ 42 నిముషాలు పాటు సాగింది. అంతకు ముందు జరిగిన ప్రిక్వార్టర్స్‌లో 18వ ర్యాంకర్ సింధు కష్టమ్మీద నెగ్గింది. ఈ క్వార్టర్స్‌లో 21-15, 21-17తో డై వాంగ్ (చైనా)పై గెలిచింది. 8 నిమిషాల్లో ముగిసిన ఈ పోరులో సింధు. అంతగా అనుభవం లేని చైనా అమ్మాయిపై అలవోక విజయం సాధించింది. సెమీస్‌లో ఆమె భారత్‌కే చెందిన ఉన్నతి హుడాతో అమీతుమీ తేల్చుకోనుంది. మరో క్వార్టర్స్‌లో ఉన్నతి 21-16, 21-9తో ఇషికా జైస్వాల్ (యూఎస్‌ఏ)ను ఓడించి సింధుతో పోరుకు సిద్ధమైంది. ఇక పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో లక్ష్య సేన్ 21-8, 21-19తో మీరబ లువాంగ్(భారత్)ను ఓడించి సెమీస్‌లోకి ప్రవేశించాడు. మిక్స్‌డ్‌డబుల్స్‌లో ధ్రువ్ కపిల తనీషా క్రాస్టో జోడీ, మహిళల డబుల్స్‌లో రెండో సీడ్ త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్ ద్వయంసైతం సెమీస్‌కు అర్హత సాధించాయి.



## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో గుకేశ్ గేమ్ డ్రా

**న్యూఢిల్లీ:** భారత్ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌కు ప్రతీ రౌండ్ లోనూ గట్టి పోటీనే ఇస్తున్నాడు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ సమరంలో నాలుగో రౌండ్ గేమ్ డ్రా గా ముగిసింది. 32ఏళ్ల లిరెన్‌పై ఎత్తులకు ధీటైన సమాధానం ఇవ్వడంతో చివరకు 42 ఎత్తుల తర్వాత ఫలితం వచ్చే అవకాశం లేకపోవడంతో ఇద్దరూ డ్రాకు అంగీకరించారు. తొలి గేమ్‌లో ఓడిన గుకేశ్ రెండో గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. తిరిగి మూడో రౌండ్లో సత్తా చాటుకున్న 18 ఏళ్ల ఈ భారత్ క్రీడాకారుడు చైనా గ్రాండ్ మాస్టర్‌ను ఓడించాడు. తాజాగా నాలుగోరౌండ్ గేమ్ డ్రాగా ముగియడంతో ఇద్దరూ 2-2పాయింట్లతో సమ ఉజ్జీలుగా నిలిచారు. ఇంకా 10 గేములు మిగిలి ఉన్న ఈ ఛాంపియన్‌షిప్‌లో ముందుగా ఎవరైతే 7.5 పాయింట్లు సాధిస్తారో వారే విజేతగా నిలుస్తారు.

## దక్షిణాఫ్రికా భారీ స్కోరు

### పరాజయానికి చేరువైన శ్రీలంక




**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మొదటి టెస్టులో శ్రీలంక పరాజయానికి చేరువైంది.. 516 పరుగులు భారీ విజయ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన శ్రీలంక మ్యాచ్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్లకు 103 పరుగులే చేసింది. కరుణ రత్నే 4 పరుగులు, నిసాంక 23 పరుగులు, మాథ్యూస్ 25 పరుగులు, కమిందు 10 పరుగులు, ప్రభాత్ 1 పరుగు చేసి పెవిలియన్ చేరారు.
దినేశ్ చండీమల్ 29 పరుగులుతో బ్యాటింగ్‌లోను, ధనంజయ్ డిసిల్వ బ్యాటింగ్‌తో క్రీజులో ఉన్నారు. శ్రీలంక గెలుపు కోసం మరో 413 పరుగులు చేయాల్సి ఉంది. రబడ 2 వికెట్లు, మార్కో యాన్సెన్ 2 వికెట్లు పడగొట్టారు.. అంతకు ముందుక ఓవర్ నైట్ స్కోరు 3 వికెట్ల నష్టానికి 132 పరుగులతో ఆట కొనసాగించిన దక్షిణాఫ్రికా తమ రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు నష్టానికి 36 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ట్రిస్టన్ స్టబ్స్ 221 బంతుల్లో 122 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్స్‌లు, కెప్టెన్ తంబా బవుమా 228 బంతుల్లో 113 పరుగులు,99 ఫోర్లు కొట్టి సెంచరీలు నమోదు చేయడం విశేషం. స్టబ్స్ కెరీర్‌లో ఇది రెండో శతకం కాగా, బవుమాకు మూడోది. వీరిద్దరూ 4వ వికెట్‌కు 249 పరుగులు జోడించారు.

## ముస్తాక్ అలీ ట్రోఫీలో.. హైదరాబాద్ రెండో విజయం



**న్యూఢిల్లీ:** ఆ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (స్మాట్)లో హైదరాబాద్ మళ్లీ గెలుపు బాట పట్టింది. రాజ్‌కోట్‌లో బీహార్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన బీహార్ 20 ఓవర్లలో 118/9 పరుగులకే పరిమితమైంది హైదరాబాద్ బౌలర్ టేకుల పల్లి రవితేజ (4/24) రాణించాడు. అనంతరం లక్ష్యాన్ని హైదరాబాద్ 12.3 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదనను పూర్తి చేసింది. రోహిత్ (56 నాటౌట్), కెప్టెన్ తిలక్ వర్మ (51 నాటౌట్) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడారు. స్మాట్‌లో ఆడిన 4 మ్యాచ్‌లలో హైదరాబాద్‌కు ఇది రెండో విజయం.

## భారత్‌లో ఇటాలియన్ పెట్టుబడుల వెల్లువ

**న్యూఢిల్లీ, నవంబరు 30:** ఈ యూరోపియన్ దేశం (ఇటలీ) ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న పెట్టుబడిగా ఇటాలియన్ కంపెనీలు భారతదేశంలో యుఎస్ 6.5 బిలియన్ల పెట్టుబడులు పెట్టాయని ది యూరోపియన్ హౌస్ అంబ్రోసెట్టి గ్రూప్ సీనియర్ భాగస్వామి లోరెంజో తవాజ్జీ తెలిపారు. ప్రధాన ఆర్థిక వ్యవస్థకు ఇచ్చిన ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. అలాగే ఇక్కడ అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన ఉద్ఘాటించారు. ముంబైలో విలేజియో ఇటాలియా ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం తవాజీ మాట్లాడారు. టెక్నాలజీ విషయంలో ఇటలీ, భారత్ మధ్య బంధం మరింతగా పెరుగుతుందన్నారు. రెండు దేశాల వంటకాలు సుగంధ ద్రవ్యాల వాడకంపై దృష్టి సారిస్తాయని ఆయన అన్నారు.



ఎడ్యుకేషన్ సర్వీ సెస్ ఫోకస్డ్ కంపెనీ దశాబ్ద కాలంగా భారతదేశంలోని భారతీయ విద్యార్థులకు శిక్షణ ఇస్తోందని, ఇటాలియన్ కంపెనీలు ఉద్యోగాలు కల్పిస్తున్నాయని చెప్పారు. ద్వైపాక్షిక సంబంధాలకు విద్యా సంబంధాలు చాలా ముఖ్య మని ముంబయికి చెంది న మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ఎస్‌డిఎ బొకోని ఆసియా సెంటర్‌కు చెందిన అలెశాంద్రో గిలియాని అన్నారు. టెక్నికల్ స్కిల్స్‌లో భారతదేశం అగ్రగామిగా ఉందని, అయితే సాఫ్ట్ స్కిల్స్‌లో మరింత నైపుణ్యం సాధించాల్సి న అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ చర్చలో ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎడిటర్‌ఇన్‌చీఫ్ విజయ్ జోషి మాట్లాడుతూ, భారత దేశం, ఇటలీ మధ్య చాలా ప్రాము ఖ్యతలు ఉన్నాయని, రెండు దేశాల ప్రజలు ఒకరిగురించి ఒకరు తెలుసు కోవాలని అన్నారు. తాను ఇటలీకి పెద్ద అభిమానినని, మరే ఇతర యూరోపియన్ నగరాల కంటే రోమ్‌ను ఎక్కువసార్లు సందర్శించానని జోషి చెప్పారు. భారతపౌరులు ఇటలీగురించి మరింత తెలుసుకోవాలని, ఇటాలియన్ ప్రజలు భారతదేశం గురించి మరింత తెలుసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. భారతదేశంలో ప్రాముఖ్యత ఇస్తున్నట్లే ఇటలీలోని ప్రజలు కుటుంబ సంబంధాలకు చాలా ప్రాముఖ్యతనిస్తారని అన్నారు.

## నేటి నుంచి కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, నవంబరు 30:** సాధారణం గా కొత్త నెల ప్రారంభం అవు తుందంటే కొన్ని నిర్ణయాలు అమ లులోకి వస్తుంటాయి. కొన్ని అంశా లకు సంబంధించిన నిర్ణయాలను కొత్త నెల ప్రారంభం రోజునే తీసు కుంటారు. అలా ఈ డిసెంబర్, 2024లోనూ పలు ఆర్థిక అంశా లకు సంబంధించిన కీలకమార్పులు చోటు చేసుకోనున్నాయి. ఎల్‌పీజీ గ్యాస్ ధరల నుంచి క్రెడిట్ కార్డుల వరకు పలు అంశాలు ఇందులో ఉన్నాయి.




సాధారణంగా ప్రతి నెల 1వతేదీన ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను ప్రభుత్వం సమీక్షి స్తుంది. కొన్నిసార్లు ధరలను పెంచడం, తగ్గించడంతో పాటు స్థిరంగా కొన సాగిస్తుంది. గత కొద్ది నెలలుగా గృహ వినియోగ గ్యాస్ ధరలు స్థిరంగా కొనసాగు తుండ గా గత రెండు నెలల నుంచి 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరలను పెంచుతూ వస్తుంది. ఈ డిసెంబర్ నెలలోనూ గ్యాస్ ధరలు పెరిగే అవకాశాలు ఉన్నట్లు మార్కెట్ వర్గా లు భావిస్తున్నాయి. అదే జరిగితే వినియోగ దారులపై అదనపు భారం పడనుంది. డిజిటల్ గేమింగ్ ప్లాట్ ఫారం లేదా వ్యాపారం కోసం ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు ఉపయోగిస్తున్నట్లయితే మీకో అలర్ట్. ఎస్‌బీఐ కార్డ్ వెబ్‌సైట్ ప్రకారం డిసెంబర్ 1, 2024 నుంచి కొత్త రూల్స్ తెస్తోంది. ఇకపై ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులు డిజిటల్ గేమింగ్ ప్లాట్ ఫామ్స్ లేదా వ్యాపార లావాదేవీలపై ఎలాంటి రివార్డ్ పాయింట్లు రావు.

దేశీయ టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ డిసెంబర్ 1 నుంచి కొత్తరూల్స్ తీసుకొస్తోంది. ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ వంటివి నిరోధించేందుకు ఓటీపీతో సహా వాణిజ్య సందేశాలను గుర్తించేందుకు కొత్త ట్రేసబిలిటీ నిబంధనలు తీసుకొస్తోంది. ఇకపై ఏపీకే ఫైల్స్, మోసపూరిత మెసేజ్‌లు రాకుండా టెలికాం సంస్థలు వాటిని నిరోధిస్తాయి. అయితే, ఈ కొత్త రూల్స్ ద్వారా బ్యాంకింగ్ వంటి ముఖ్యమైన ట్రాన్సాక్షన్ల ఓటీపీలు ఆలస్యమవుతాయనే ఆందోళన నెలకొంది. కానీ, అలాంటిదేమీ ఉండదని ట్రాయ్ స్పష్టం చేసింది. ఆధార్ కార్డులో వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకునేందుకు గడువు డిసెంబర్ 14తో ముగుస్తుంది. ఆలోపు ఆధార్ కార్డులో పేరు, అడ్రస్, చిరునామా వంటి వివరలను ఫ్రీగా చేసుకోవచ్చు. ఆ తర్వాత అయితే ఒక్కో ట్రాన్సాక్షన్‌కి 50 రూపాయలు ఆపైన చెల్లించాల్సి వస్తుంది.

## అధిక ధరలు వసూలు చేస్తే జరిమానాయే!

**ముంబై, నవంబరు 30:** కొందరు దుకాణదారులు సామగ్రిని అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తారు. అలాంటి సమయంలో వారు చెప్పిన ధరకే వాటిని కొనుగోలు చేయాలా, డబ్బులు నష్టపోకుండా ఉండేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ప్రతి వస్తువుకు గరిష్ట రిటైల్ ధర (ఎంఆర్ పీ) నిర్ణయిస్తారు. ఈ ధరను ఆ వస్తువు లేబుల్ పై అందరికీ కనిపించేలా ముద్రిస్తారు. ఆ ధరకు మించి కొనుగోలుదారులు చెల్లించాల్సి న అవసరం లేదు. అయితే కొందరు దుకాణాదారులు ఎంఆర్ పీ కంటే ఎక్కువ ధరను వసూలు చేస్తారు. అదేమిటని ప్రశ్నిస్తే నిరక్ష్యంగా సమాధానం చెబుతారు. అలాగే చిల్లర ఇవ్వడానికి బదులు చాకెట్లు, మిఠాయిలను చేతిలో పెడతారు. చాలామంది వినియోగదారులు ఇలాంటి మోసాల బారిన పడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో ఎక్కువ ధరకు సరుకులను కొనుగోలు చేస్తున్నారు. వినియోగదారుల రక్షణకు ప్రభుత్వం అనేక చట్టాలు చేసింది. వాటిని సమర్ధ వంతంగా అమలు చేసేందుకు అధికారులను కూడా నియమిం చింది. వీటిపై ప్రజలు అవగాహన పెంచుకుంటే మోసాల నుంచి బయటపడవచ్చు. ఆర్థికంగా నష్టపోకుండా ఉండే అవకాశం కలు గుతుంది. దుకాణ యజమాని ఒక వస్తువును ఎంఆర్ పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే చట్టానికి ఫిర్యాదు చేయవచ్చు. వడోదరకు చెందిన న్యాయవాది విరాజ్ ఠక్కర్ ఇటీవల ఈ విషయంపై మాట్లాడారు. దుకాణదారులు ఎంఆర్ పీ కంటే ఎక్కువ వసూలు చేయడం చట్టవిరుద్ధమని స్పష్టంచేశారు. దుకాణదారులు ఇలా ఎక్కువ ధరకు వస్తువులను విక్రయించినా, వస్తువు బరువు తక్కువగా ఉన్నా వెంటనే ఫిర్యాదు చేయవచ్చు. అయితే రెస్టారెంట్లు, కేఫ్ లలో మాత్రం బిల్లుకు అదనంగా సర్వీస్‌చార్జీని వసూలు చేస్తారు. కొన్ని నిబంధనల ప్రకారంవారికి అనుమతి ఉంటుంది. అవి తప్ప బయట మార్కెట్ లో అదనపు చార్జీలు వసూలు చేయడం చట్టవిరుద్ధం. వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం.. వ్యాపారులు వస్తువుల ఎంఆర్పీ కంటే అధిక వసూలు చేయడం నేరం. అది చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది.




## వర్చువల్ బంగారంతో ఎన్నో లాభాలు

**ముంబై, నవంబరు 30:** సాధారణంగా బంగారాన్ని ఆభరణాలు, నాణేల రూపంలో అందరూ కొనుగోలు చేస్తారు. వీటిని పలు సందర్భాల్లో భౌతికంగా వినియోగించుకోవడానికి వీలుంటుంది. అయితే బంగారంపై పెట్టుబడి పెట్టాలనుకునే వారికి వర్చువల్ గోల్ బాగుంటుంది. ఈ విధానంలో మీ చేతిలో బంగారం ఉండదు. గోల్డ్ ఈటీఎఫ్‌లు, సావరిన్ గోల్డ్ బ్యాండ్లు (ఎస్ జీబీలు), డిజిటల్ గోల్డ్ తదితర రూపాలలో దాచుకోవచ్చు. మీ పెట్టుబడి వాటిలో నిల్వ చేయబడుతుంది. మార్కెట్‌లో బంగారం ధరలకు అనుగుణంగానే వీటి ధరలు పెరుగుతూ ఉంటాయి. సాధారణంగా బంగారు ఆభరణాలు కొనాలంటే తక్కువలో తక్కువ సుమారు రూ.20 వేలు ఖర్చుపెట్టాలి. కానీ వర్చువల్ గోల్డ్‌ను రూ.వందతో కూడా కొనుగోలు చేయవచ్చు. ఆ రోజు బంగారానికి ఉన్న ధర ప్రకారం, మీ పేరు మీద జమ చేస్తారు. మీ వద్ద ఉన్న డబ్బులను దానిలో పెట్టుబడి పెట్టుకుంటూ పోతే క్రమంగా పెద్ద మొత్తంలో బంగారం పెరుగుతుంది. వర్చువల్ విధానంలో బంగారం కొనడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. తక్కువ మొత్తంలో పెట్టుబడిని పెట్టవచ్చు. భౌతికంగా బంగారం కొంటే తరుగు, మజూరి తదితరఛార్జీలు ఉంటాయి. వర్చువల్ విదానంలో ఈ అదనపు ఖర్చులు ఉండవు. ఇంటిలోనే కూర్చుని మీ వద్ద ఉన్న బంగారాన్ని అమ్ముకోవచ్చు లేదా కొనుగోలుచేయవచ్చు. బంగారు ఆభరణాల దుకాణాల చుట్టూ తిరగాల్సి న అవసరం లేదు. వర్చువల్ విధానంలో మీ పేరు మీద బంగారం ఉంటుంది గానీ మీ ఇంటిలోఉండదు. కాబట్టి దొంగల భయం అస్సలు ఉండదు. ఎంత బంగారం కొనుగోలు చేసినా నిశ్చింతంగా నిద్ర పోవచ్చు. దాని భద్రత, దాచుకోవడంపై భయపడాల్సి న అవసరం లేదు. బంగారు ఆభరణాలను కొనుగోలు చేసినప్పుడు దాని డిజైన్ ఆధారంగా మేకింగ్ చార్జీలు వసూలు చేస్తారు.



# వాణిజ్యం

## వచ్చే యేడాదిపైనే ఆడి ఇండియా ఆశలు


**న్యూఢిల్లీ, నవంబరు 30:** వచ్చే యేడాది అమ్మకాలు తిరిగి పుంజుకుంటాయని ఆశిస్తున్నట్లు లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి ఇండియా. సరఫరా అంతరాయాలతో ప్రస్తుత సంవత్సరంలో కంపెనీ పనితీరుకు ఆటంకం కలిగింది. 2024 మొదటి రెండు త్రైమాసికాల్లో సరఫరా సవాళ్ల నుండి కోలుకుని వచ్చే సంవత్సరంలో అమ్మకాలు 810 శాతం పెరుగుతాయని ఆడి అందనున్నాయి. భారత్ 2024లో లగ్జరీ కార్ల పరిశ్రమ వృద్ధి 810 శాతం శ్రేణిలో ఉంటుందని అంచనా వేస్తున్నాం. కంపెనీ కూడా ఇదే విధమైన వృద్ధిని ఆశిస్తోంది అని ఆడి ఇండియా హెడ్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ కలిగి ఉంది. గత మూడేళ్లలో భారీ వృద్ధిని కనబరిచిన తర్వాత పరిశ్రమ విక్రయాల వృద్ధి క్షీ ణించిందని చెప్పారు. ఈ సంవత్సరం జనవరి-సెప్టెంబర్‌లో పరిశ్రమవృద్ధి దాదాపు 5శాతంగా ఉంది. గత మూడేళ్లలో 30శాతం వార్షిక వృద్ధిని సాధించింది. లగ్జరీకార్ల పరిశ్రమ ఈ సంవత్సరం ఎన్నడూలేనంత అత్యధిక వార్షిక విక్రయాలు 50,000 యూనిట్ల మార్కును దాటుతుందని విశ్వసిస్తున్నామని బల్బీర్ సింగ్ ధిల్లాన్ అన్నారు. మొదటి రెండు త్రైమాసికాల్లో కార్ల సరఫరా తగినంతగా లేనందున 2024ఆడి ఇండియాకు కఠిన సంవత్సరంగా మారిందని పేర్కొన్నారు. కాబట్టి ఈ ఏడాది ఎదగలేమని, వచ్చే సంవత్సరం బలంగా తిరిగి పుంజుకుంటా మని వివరించారు. కాగా, ఈయూవీక్యూ7 కొత్తవెర్షన్‌ను సంస్థ పరిచయం చేసింది. కంపెనీ ఇప్పటివరకు భారత్ 10,000 యూనిట్లకు పైగా క్యూ7 మోడల్ కార్లను విక్రయించింది.



## ఇండియన్ బ్యాంకు స్పెషల్ డిపాజిట్ గడువు పెంపు

**న్యూఢిల్లీ, నవంబరు 30:** ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన ఇండియన్‌బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఈ బ్యాంకుల్లో ఉన్న స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఇన్వెస్ట్ చేసేందుకు ప్రస్తుతం డెడ్‌లైన్ నవంబర్ 30 వరకే ఉండేది. వీటిల్లో పెట్టుబడులపై ఇతర సాధారణ డిపాజిట్ల కంటే అధికంగా రిటర్న్స్ వస్తాయి. అంటే సాధారణ డిపాజిట్ల కంటే స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌లో వడ్డీ రేట్లు కాస్త ఎక్కువే ఉంటాయి. ఇంకా ఇక్కడ కూడా సాధారణ ప్రజల కంటే సీనియర్ సిటిజన్లకు అధిక ఉంటుందన్న మాట. ఇండ్ సూపర్ 400 డేస్ ఈ బ్యాంకుల్లో అత్యధిక వడ్డీ అందించే స్పెషల్ డిపాజిట్ స్కీమ్ ఇదే. ఇక్కడ కనీసం రూ.10 వేల నుంచి గరిష్టంగా రూ.3 కోట్ల వరకు డిపాజిట్లు చేయొచ్చు. ఈ డిపాజిట్ కాల వ్యవధి 400 రోజులుగా ఉంది. సాధారణ ప్రజలకు ఇక్కడ 7.30 శాతం వడ్డీ వస్తుంది. సీనియర్ సిటిజెన్లకు 7.80 శాతం, సూపర్ సీనియర్ సిటిజెన్లకు 8.05 శాతంగా వడ్డీ రేట్లు ఉన్నాయి.

వడ్డీ వస్తుంది. ఈ క్రమంలోనే బ్యాంక్ ఒక కీలక ప్రకటన చేసింది. వీటిల్లో డిపాజిట్లు చేసేందుకు గడువు పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఇండియన్ బ్యాంకులో ఇండ్ సుప్రీం ప్రొడక్ట్ 300 రోజుల వ్యవధితో, ఇండ్ సూపర్ ప్రొడక్ట్ 400 రోజులతో ప్రత్యేక డిపా జిట్లు ఉన్నాయి. వీటిల్లో ఇప్పుడు పెట్టుబడి పెట్టేందుకు గడువును దాదాపు మరో 4నెలలు పొడిగించి 2025, మార్చి 31 వరకు చేసింది. అంటే.. అప్పటి వరకు ఈప్రత్యేక పథకాల్లో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14